నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 2 డిసెంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 42

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం శుద్ధ ద్వాదశి మ.12.15, అశ్విని సా.6.25, వర్జ్యం మ.2.38 నుంచి 4.09 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.29 నుంచి 9.13 వరకు తిరిగి రా.10.30 నుంచి 11.22 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

- రెండో త్రైమాసిక జీడీపీ వృద్ధి గణాంకాలతో దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్లు
- సరికొత్త ఆల్ టైమ్ హై స్థాయికి చేరిన సెన్సెక్స్, నిఫ్టీ
- 86,000 మార్కుకు చేరువలో ట్రేడవుతున్న సెన్సెక్స్

## తొలిరోజే వాయిదాల పర్వం


6 లో

- సర్‌పై చర్చకు ప్రతిపక్షాల డిమాండ్
- పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. 15 రోజుల పాటు సాగనున్న ఈ సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి. దేశ చరిత్రలోనే ఈ అతితక్కువ సమయం కొనసాగిన శీతాకాల సమావేశాలుగా ఇవి నిలవనున్నాయి.

## ఓటమిని ఒప్పుకొనే మనసు
# విపక్షానికి లేదు

- చట్ట సభల్లో డ్రామాలొద్దు
- పార్లమెంట్ సమావేశాలకు ముందు మాట్లాడిన ప్రధాని మోడీ
- రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి నిర్మాణాత్మక చర్చ జరపాలని వెల్లడి

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. భేదాభిప్రాయాలన్నీ పక్కన పెట్టి పార్లమెంటు శీతాకాల సమావేశాలను విజయవంతం చేయాలని విపక్ష పార్టీలకు ఆయన పిలుపునిచ్చారు. దేశానికి ఉపయోగపడే బలమైన విధానాలు, చట్టాలు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు సహకరించాలని కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు దేశ ప్రజలను ఉద్దేశించి ఈమేరకు ప్రధాని మోదీ ప్రసంగించారు.పార్లమెంటు వర్షాకాల సమావేశాల తరహాలో ఈ సెషన్ వృధా కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతిపక్షాలకు ప్రధాని సూచించారు.


6 లో

## బైడెన్, హారిస్ అమెరికాను మోసం చేశారు


6 లో

- ఆ దేశాల నుంచి సుదీర్ఘకాలం వలసలు నిలిపివేస్తున్నా
- బైడెన్ పాలనను తీవ్రంగా విమర్శించిన డొనాల్డ్ ట్రంప్

వైట్హౌస్ సమీపంలో జరిగిన కాల్పుల ఘటనతో వలసలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్ని దేశాల నుంచి సుదీర్ఘకాలం వలసలు ఆపేస్తున్నట్లు వెల్లడించారు. అమెరికాకు ఇప్పటికే చాలా సమస్యలు ఉన్నాయని, ఇక మరిన్ని వలసలు అవసరం లేదని పేర్కొన్నారు.

## పుష్కరాలకు ముందే
# పోలవరం పూర్తి

- విజన్‌తోనే అభివృద్ధి - కోకాపేట భూముల ధరలే దీనికి ఉదాహరణ
- కూటమికి ప్రజాసంక్షేమమే పరమావధి
- 18 నెలల్లో పెన్షన్ల కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు
- చింతలపూడి లిఫ్ట్ పూర్తి చేసి రైతులకు నీరిస్తాం
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి చాలా ప్రమాదకరం
- ఉంగుటూరులో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల్లో పెన్షన్ల పంపిణీ కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు చేశామని, దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో సంక్షేమం కోసం వ్యయం చేస్తున్న రాష్ట్రం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీతో పేదల జీవితాల్లో వెలుగులు నింపామని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే అవకాశం ప్రజలు తమకు ఇచ్చారని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

వివరాలు-2లో



## అధికార, విపక్షాలకు సమాన
# అవకాశం కల్పించాలి

ప్రతిపక్షాల తరపున రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఖర్గే


6 లో

## ప్రైవేటు ఆలయాలపై
# ప్రత్యేక దృష్టి పెట్టండి

- పండుగల సీజన్ వస్తోంది...రద్దీ ఉంటుంది
- ఆలయ నిర్వాహకులు చేసే ఏర్పాట్లపై పర్యవేక్షణ పెట్టండి
- ఆలయానికి వచ్చే భక్తుల రద్దీపై ముందుగా తెలిపి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలి
- అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశం


2 లో

## ఏపీ సినిమాటోగ్రఫీలో నూతన
# శకం ప్రారంభం

- గ్లోబల్ బ్రాండ్‌గా నిలుస్తోన్న తెలుగు సినిమాలు
- దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా ఏపీని నిలుపుతాం
- ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీని ఆవిష్కరిస్తాం
- ముంబయిలో జరుగుతున్న 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025'లో ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి


3 లో

సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఒక కొత్త అధ్యాయాన్ని రచిస్తున్నామని ఈ క్రమంలో ఏపీ సినిమాటోగ్రఫీకి కొత్త శకం ఆరంభమైందని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు.

## విజయవంతంగా మొదటి రోజు ఎంపీపీల
# శిక్షణ తరగతులు


2 లో

- కార్యకర్తలే పార్టీకి బలం
- కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్నారు
- టీడీపీ సీనియర్ నాయకులు కేసులు ఎదుర్కొన్నారు

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బ్యాక్ బోన్ అని... పార్టీ కష్టకాలంలోనూ కేసులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడి పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శిక్షణ తరగతుల్లో మంత్రులు పేర్కొన్నారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ మండలాక్షులు 110 మందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు టీడీపీ మానవ వనరుల అభివృద్ధి ఛైర్మన్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ఆధ్వర్యంలో జరిగింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు
# రాష్ట్రస్థాయి నేతలుగా ఎదగాలి

- పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి
- వైసీపీ ఐదేళ్ల రాక్షస పాలన ఎలా ఉందో చూశాం
- మనం సైకోతో పోరాడుతున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి
- ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేయాలి
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి
- మండల పార్టీ అధ్యక్షులతో 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం

గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్రస్థాయి నేతలుగా ఎదగాలనేది పార్టీ సిద్ధాంతం, విధానం. ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేయాలి. స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలి. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా మండల పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులకు శిక్షణా తరగతుల్లో భాగంగా "కాఫీ కబుర్లు" పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.


2 లో

## కేరళ సీఎం పినరయి విజయన్‌కు షాక్


6 లో

### ఫెమా ఉల్లంఘనల కేసులో కేరళ ముఖ్యమంత్రికి ఈడీ నోటీసులు జారీ

కేరళ సీఎం పినరయి విజయన్కు ఎదురుదెబ్బ తగిలింది. కేఐఐఎఫ్బీ మసాలా బాండ్ కేసులో పినరయి విజయన్, మాజీ ఆర్థిక మంత్రి థామస్ ఇస్సాక్, సీఎం ప్రధాన కార్యదర్శి కేఎం అబ్రహాంల కు ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. రూ.466 కోట్ల ఫెమా ఉల్లంఘనల నేపథ్యంలో ఈడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారులు తెలిపారు.వ్యక్తిగత హాజరు అవసరం లేని ఈ నోటీసును విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనల ప్రకారం ఈడీ 10-12 రోజుల క్రితం జారీ చేసింది.

## కూటమికి ప్రజల
# మద్దతు అనూహ్యం

- ఉంగుటూరులో 'పేదల సేవలో' ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- సూపర్ సిక్స్‌ను కొంతమంది ఎగతాళి చేస్తే తాము సూపర్ హిట్ చేశామని వ్యాఖ్య
- తెలంగాణ సహా పొరుగు రాష్ట్రాల్లో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి

ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాలనే ఆకాంక్షతో తాను కోరితే ప్రజలు కూటమి అభ్యర్థులను 164 సీట్లలో గెలిపించి తమకు అపూర్వ మద్దతును అందించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఇన్ని సీట్లు ఇవ్వడం ద్వారా ప్రజలు తమ బాధ్యతను మరింత పెంచారని ఆయన పేర్కొన్నారు.


2 లో



అవా లిన్‌వుడ్ -
"ధైర్యం అరుదుగా తనను తాను ప్రకటిస్తుందిబీ అది సాధారణంగా మీ సందేహం యొక్క మూల నుండి గుసగుసలాడుతుంది."



మార్కస్ హేల్ -
"ఒక మంచి లక్ష్యం గల ప్రశ్న సంపూర్ణంగా అందించిన సమాధానం కంటే ఎక్కువగా మారగలదు."



సెలీన్ వార్డ్ -
"కాలం శత్రువు కాదుబీ అది నిజంగా ముఖ్యమైన దానికి సంపాదకుడు."

# కూటమికి ప్రజల మద్దతు అనూహ్యం

● ఉంగుటూరులో 'పేదల సేవలో' ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ● సూపర్ సిక్స్‌ను కొంతమంది ఎగతాళి చేస్తే తాము సూపర్ హిట్ చేశామని వ్యాఖ్య ● తెలంగాణ సహా పొరుగు రాష్ట్రాల్లో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాలనే ఆకాంక్షతో తాను కోరితే ప్రజలు కూటమి అభ్యర్థులను 164 సీట్లలో గెలిపించి తమకు అపూర్వ మద్దతును అందించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఇన్ని సీట్లు ఇవ్వడం ద్వారా ప్రజలు తమ బాధ్యతను మరింత పెంచారని ఆయన పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో జరిగిన 'పేదల సేవలో' ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు సూపర్ సిక్స్‌ను ఎగతాళి చేశారని, అయితే ప్రజల మద్దతుతో దానిని సూపర్ హిట్ చేసి చూపించామని అన్నారు. గత 18 నెలల్లో పెన్షన్ల కోసమే రూ. 50,763 కోట్లు ఖర్చు చేశామని ఆయన వెల్లడించారు. సంక్షేమం కోసం దేశంలో ఎవరూ ఈ స్థాయిలో నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలు కూడా ఈ స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని ఆయన తెలిపారు. ప్రతి ఏడాది రూ. 33 వేల కోట్ల చొప్పున ఐదేళ్ల కూటమి ప్రభుత్వం హయాంలో రూ.1.65 లక్షల కోట్ల మేర వ్యయం చేస్తున్నామని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రతీ నెల 63 లక్షల మందికి పైగా పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 59 శాతం మంది మహిళలే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పెన్షన్లను ఎన్టీఆర్ ప్రారంభించగా, తమ ప్రభుత్వం వాటిని మరింత పెంచిందని ఆయన అన్నారు. గత పాలకులు పెన్షన్‌ను కేవలం రూ.250 మాత్రమే పెంచారని, కానీ కూటమి ప్రభుత్వం ఒకేసారి రూ. 4 వేల పెన్షన్‌ను ప్రకటించి అమలు చేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఆడబిడ్డలు కష్టపడవద్దనే ఉద్దేశంతో ఏడాదికి 3 నెలలు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు ధాన్యం విక్రయించిన ఐదారు గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటివరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారని, దీనికి రూ.855 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వెల్లడించారు. 16,347 మందికి డీఎస్సీ ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.14 వేలు జమ చేశామని ఆయన అన్నారు. పంచసూత్రాల ఆధారంగా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనేదే ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా కార్యాచరణను చేపట్టామని, ప్రతి రైతును కలిసి అవగాహన కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

**బాధితురాలికి భరోసా**

ఏలూరు జిల్లా, ఉంగుటూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపీనాథపట్నం గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న గుడ్ల నాగలక్ష్మికి పెన్షన్ అందించారు. తమ ఇంటికి ముఖ్యమంత్రి వస్తున్నారన్న సమాచారంతో నాగలక్ష్మీ కొడుకు, కూతురు నాగపవన్, వాసవి చంద్రబాబుకు ఎదురెళ్లి స్వాగతం పలికారు. నాగపవన్, వాసవి చదువు వివరాలను గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతోన్న నాగలక్ష్మీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌కు సూచించారు. నాగలక్ష్మీ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# బాబుకు బిగ్ రిలీఫ్

## ఎక్సైజ్ కేసును ఏసీబీ మూసివేత ముగిసిన చట్టపరమైన చర్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై గత జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో నమోదు చేసిన ఎక్సైజ్ కేసును ఏసీబీ ప్రత్యేక కోర్టు ఇవాళ అధికారికంగా మూసివేసింది. ఫిర్యాదుదారుల నిరభ్యంతర పత్రం (%చీశీ ాఎఙవఞఅశీఅ%) కోర్టుకు చేరడంతో పాటు, సీఐడీ అధికారులు సమర్పించిన దర్యాప్తు నివేదిక ఆధారంగా కేసులో ఎలాంటి అక్రమ ఆర్థిక లావాదేవీలు, ప్రభుత్వానికి నష్టం లేదా విధానాల్లో ఉల్లంఘనలు లేవని స్పష్టమైనందున, కేసు కొనసాగించాల్సిన అవసరం లేదని కోర్టు నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో లైసెన్సింగ్ విధానాలు, ఎక్సైజ్ నిర్ణయాల్లో అన్యాయం జరిగిందనే ఫిర్యాదుపై ఆధారపడిన ఈ కేసును సీఐడీ పూర్తిగా పరిశీలించింది. విచారణలో భాగంగా ఫిర్యాదు చేసిన వ్యక్తులే ఎటువంటి ఆరోపణలు నిలబడవని కోర్టుకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. వారి నిరభ్యంతర పత్రం ఆధారంగా, అలాగే సీఐడీ దర్యాప్తు నివేదికను పరిశీలించిన అనంతరం, ఏసీబీ కోర్టు విచారణను పూర్తిగా ముగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ తీర్పుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి బిగ్ రిలీఫ్ లభించింది. గత ప్రభుత్వం కాలంలో నమోదైన రాజకీయ ఆరోపణల ఆధారిత కేసుల్లో ఇది కీలకమైన పరిణామంగా భావిస్తున్నారు. ఇటీవలే ఫైబర్‌నెట్ కేసు కూడా ఇదే కోర్టు మూసివేయడం గమనార్హం. ప్రస్తుతం ఈ తీర్పుతో, ఎక్సైజ్ కేసుకు సంబంధించి అన్ని చట్టపరమైన ప్రక్రియలు పూర్తిగా ముగిసినట్లుగా కోర్టు స్పష్టం చేసింది.

# విజయవంతంగా మొదటి రోజు ఎంపీపీల శిక్షణ తరగతులు

● కార్యకర్తలే పార్టీకి బలం ● కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్నారు
● టీడీపీ సీనియర్ నాయకులు కేసులు ఎదుర్కొన్నారు : సీఎం చంద్రబాబు నాయుడు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బ్యాక్ బోన్ అని... పార్టీ కష్టకాలంలోనూ కేసులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడి పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శిక్షణ తరగతుల్లో మంత్రులు పేర్కొన్నారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ మండలాక్షులు 110 మందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు టీడీపీ మానవ వనరుల అభివృద్ధి ఛైర్మన్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ఆధ్వర్యంలో జరిగింది. ఉదయం 6 గంటలకు యోగాతో ఎంపీపీల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రారంభించి ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఎంపీపీలను నాలుగు గ్రూపులుగా విభజించి పార్టీ నిర్మాణం, పార్టీ సిద్ధాంతం, జర్నీ వంటి విషయాలను వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ప్రభుత్వ సలహాదారు, ఎంఏ షరీఫ్, మాజీ మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, గౌతు శిరీష, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

**బాధ్యతతో పనిచేస్తే గుర్తింపు అదే వస్తుంది : వంగలపూడి అనిత**

అధికారం, ప్రతిపక్షంతో పని లేకుండా పార్టీ మనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తే మనకు గుర్తింపు అదే వస్తుందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పార్టీ క్రమశిక్ష, బాధ్యతలు ఎలా నిర్వర్తించాలి, మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, కార్యకర్తలను ఉత్సాహపూర్వకంగా నడిపించడం వంటి అంశాలను శిక్షణ తరగతుల్లో వివరించారు. ఏ రాజకీయ పార్టీకైనా కార్యకర్తలే బలమని... కానీ ఏ రాజకీయ పార్టీ ఇవ్వలేని గౌరవం మర్యాదలు తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు.

**ఎన్ని సమస్యలు వచ్చినా పార్టీ నిలబడింది: నిమ్మల రామానాయుడు**

1983 లో టీడీపీ దేశ రాజకీయాల్లోనే ఒక ప్రభంజనం సృష్టించింది. అధికారంలో ఉంటే ప్రజా సంక్షేమం కోసం పాటుపడటం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాటం చేయడం టీడీపీ చరిత్ర. గెలుపు, ఓటములతో పనిలేకుండా నమ్మిన సిద్ధాంతం కోసం బలంగా నిలబడ్డే కార్యకర్తలు టీడీపీకి ఉన్నారు. సామాన్యులను కూడా నాయకులను చేసిన చరిత్ర చంద్రబాబుది.

**దేశానికి ప్రధానమంత్రులను ఎంపిక చేసిన పార్టీ టీడీపీ : కొమ్మారెడ్డి పట్టాభిరామ్** : అన్న నందమూరి తారక రామారావు పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి దేశ రాజకీయాల్లోనే ఒక ప్రభంజనం సృష్టించింది. 1984లో లోక్ సభలో ప్రతిపక్ష హోదా పాత్రను టీడీపీ సమర్థవంతంగా పోషించింది. ఒక ప్రాంతీయ పార్టీ పార్లమెంట్ లో ప్రతిపక్ష హోదాలో పొందడం దేశ చరిత్రలోనే రికార్డ్. సీఎం చంద్రబాబు యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ గా ఉండి హెచ్.డి. దేవెగౌడ, ఐ.కె. గుజ్రాల్ వంటి వారిని ప్రధాన మంత్రులుగా ఎంపిక చేయడంలో కీలక పాత్ర వహించారు. జాతీయ రాజకీయాల్లో కింగ్‌మేకర్‌గా నాడు నేడు చంద్రబాబు అవతరించారు. అలాంటి పార్టీకి మండల స్థాయిలో మీరు పనిచేస్తున్నారు.

**దేశంలోనే టీడీపీకి ప్రత్యేకమైన గుర్తింపు : దేవినేని ఉమమహేశ్వరరావు** : తెలుగుదేశం పార్టీకి ఉన్న చరిత్ర, సంస్థాగత నిర్మాణం మరే ఇతర పార్టీలకు లేదు. అలాగే దేశంలో మరే ఇతర ప్రాంతీయ, జాతీయ పార్టీల్లో కూడా పార్టీ క్యాడర్ కు తెలుగుదేశం పార్టీ ఇచ్చినంత గౌరవం, మర్యాద ఇతర పార్టీలు ఇవ్వలేదు. తాత ఎన్టీఆర్, తండ్రి చంద్రబాబుల రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకొని మంత్రి నారా లోకేష్ పార్టీ కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. గతంలో 65 లక్షల ఉన్న పార్టీ సభ్యత్వం నేడు కోటి దాటిందంటే అది లోకేష్ పార్టీ కోసం చేస్తున్న కృషి పట్టుదలకు నిదర్శనం. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూనే ప్రభుత్వ కార్యక్రమాలను చక్కదిద్దుతున్నారు.

**కేసీఆర్, జగన్ ఫామ్ హౌస్ లకే పరిమితమయ్యారు : కాలవ శ్రీనివాసులు**

ప్రభుత్వంలో ఉంటే అధికారాన్ని అనుభవించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, పార్టీ క్యాడర్ ను కలవకుండా మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ లు ఫామ్ హౌసులకే పరిమితం అయ్యారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యలపై పోరాడారు, పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నారు. నాయకుడంటే కష్టాల్లోనూ తోడుగా నిలబడేవాడు అలాంటి నాయకుడే మన చంద్రబాబు. అతి సాధారణ కార్యకర్తలు నేడు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పొలిట్ బ్యూరో మెంబర్లుగా ఉన్నామంటే అది చంద్రబాబు నాయకత్వం గొప్పతనం. పార్టీ కోసం పనిచేసిన సామాన్యులకు అగ్రతాంబులం ఇవ్వడం చంద్రబాబుకే సాధ్యం. రిపోర్టర్ స్థాయిలో ఉన్న నన్ను గుర్తించి సీఎం చంద్రబాబు ఎంపీ టికెట్ ఇచ్చారు.

# ప్రైవేటు ఆలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

● పండుగల సీజన్ వస్తోంది...రద్దీ ఉంటుంది ● ఆలయ నిర్వాహకులు చేసే ఏర్పాట్లపై పర్యవేక్షణ పెట్టండి
● ఆలయానికి వచ్చే భక్తుల రద్దీపై ముందుగా తెలిపి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలి
● అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని ప్రైవేటు ఆలయాలు, అందులో భక్తుల రద్దీ పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో ఆ సంస్థ కార్యకలాపాలు, పీపుల్స్ పర్సెప్షన్‌పై ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోబోయే రోజుల్లో వరుసగా పండగలు, ప్రత్యేక పర్వదినాలు వస్తున్నాయి, కాబట్టి అన్ని ఆలయాల్లోనూ భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని చెప్పారు. జిల్లాలో అధికారులు తమ తమ పరిధిలో ఉన్న ప్రైవేటు ఆలయాల పర్యవేక్షణపైన కూడా దృష్టి సారించాలన్నారు. ప్రైవేటు ఆలయాల నిర్వాహకుల నుంచి పండుగలు, పర్వదినాల సమయంలో ఆయా ఆలయాలకు ఎంత మంది భక్తులు రావచ్చు, రద్దీ నియంత్రణకు ఆలయ నిర్వాహకులు చేపడుతున్న చర్యల గురించి ముందుగా అధికారులకు తెలియజేయాలని ఆదేశిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భక్తుల రద్దీ నియంత్రణకు ముందుస్తుగా పోలీసుల అనుమతి తీసుకుని, అక్కడ తగిన బందోబస్తు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. తద్వారా ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి ఆస్కారం లేకుండా నిరోధించాలని అధికారులకు సూచించారు. వైకుంఠ ఏకాదశి, ధనుర్మాసం తదితర పర్వదినాలు, పండుగల వేళల్లో ఆలయాలకు వచ్చే భక్తులు రద్దీ నియంత్రణకు, ఆలయ నిర్వాహకులు, ధర్మకర్తలు చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి ఒక నిబంధనావళిని రూపొందించి అన్ని ప్రైవేటు ఆలయాలకు జారీ చేయాలన్నారు.

ప్రైవేటు ఆలయాలు తమ పరిధి కాదనే నిర్లక్ష్యం అధికారుల్లో ఉండకూడదన్నారు. ప్రైవేటు ఆలయాల నిర్వహణ బాధ్యత ప్రైవేటు ఆలయ నిర్వాహకులు, ఆలయ ధర్మకర్తలదే అయినప్పటికీ, రద్దీ సమయాల్లో ఆయా ఆలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయాల్లో పరిశుభ్రతకు పెద్ద పీఠ వేయాలని విజయానంద్ ఆదేశించారు. భక్తుల రద్దీ సమయాల్లో ఆలయాల్లో పారిశుధ్యలోపం రాకుండా, తొక్కిసలాటలకు ఆస్కారం లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**రబీకి ఎరువుల కొరత ఉండదు**

రబీ సీజన్‌కు ఎరువుల కొరత ఉండకుండా అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని విజయానంద్ వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. దీనిపై వ్యవసాయశాఖాధికారులు స్పందిస్తూ ఇప్పటికే ఎక్కడా కూడా ఎరువులు కొరత లేకుండా చేశామని, రైతులకు ఎరువులు సమృద్ధిగా లభిస్తున్నాయని తెలిపారు. వచ్చే రబీ సీజనలో రైతులకు సమృద్ధిగా ఎరువులు లభ్యమయ్యేలా చర్యలు తీసుకున్నామని, రబీ సీజన్‌లో ఎరువుల కొరత అనే సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజలంతా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ను మరింతగా ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని, సీఈఓ ప్రఖర్ జైన్, ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఏపీ ఫైబర్‌నెట్ ఎండీ గీతాంజలి శర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి, ఆర్టీజీఎస్ జాయింట్ డైరెక్టర్ మాలికా గార్గ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి

● విజన్‌తోనే అభివృద్ధి - కోకాపేట భూముల ధరలే దీనికి ఉదాహరణ ● కూటమికి ప్రజాసంక్షేమమే పరమావధి ● 18 నెలల్లో పెన్షన్ల కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు ● చింతలపూడి లిఫ్ట్ పూర్తి చేసి రైతులకు నీరిస్తాం ● వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి చాలా ప్రమాదకరం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల్లో పెన్షన్ల పంపిణీ కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు చేశామని, దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో సంక్షేమం కోసం వ్యయం చేస్తున్న రాష్ట్రం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీతో పేదల జీవితాల్లో వెలుగులు నింపామని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే అవకాశం ప్రజలు తమకు ఇచ్చారని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గోపీనాథపట్నంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి ఇంటికి వెళ్లి పింఛను అందజేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**పింఛన్ల పంపిణీలో రికార్డు సృష్టించాం** : ఈ నెల 14వ తేదీకి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు పూర్తి అవుతుంది. ఇప్పటి వరకూ పింఛన్ల కోసం రూ. 50,763 కోట్లు ఖర్చు చేశాం. ఏటా రూ.32,143 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్షా 65 వేల కోట్లు పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాలు తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, అతిపెద్ద రాష్ట్రం యూపీలోనూ ఈ స్థాయిలో అక్కడి ప్రభుత్వాలు వ్యయం చేయటం లేదు. 63 లక్షల పైచిలుకు మందికి రూ.2,739 కోట్లు పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ వంద మందిలో 13 మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతినెలా పింఛన్లు అందుకుంటున్న వారిలో 59 శాతంమంది మహిళలే. అంటే ఇప్పటి వరకు ఇచ్చిన రూ.50 వేల కోట్లలో రూ.30 వేల కోట్లు ఒక్క మహిళలకే ఇచ్చాం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు పింఛన్ అందలేదు. కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందుల లేవు. ఈ నెలలో కొత్తగా 7,533 మందికి రూ.3 కోట్లతో వితంతు పింఛన్లు ఇస్తున్నాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క నెల పింఛను తీసుకోకపోయినా ఎగ్గొట్టేవారు. ప్రభుత్వంలో 2 నెలలుగా పెన్షన్ తీసుకోని 1,39,677 మందికి రూ.114 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,325 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం. 1984లో ఎన్టీఆర్ పింఛన్లకు శ్రీకారం చుట్టారు. దాన్ని క్రమంగా పెంచుతూ ప్రస్తుతం రూ.4000 ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా బాధ్యతగా ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచనుగా పింఛను అందిస్తుంటే...గత ప్రభుత్వంలో ఐదేళ్లు ముక్కుతూ,మూలుగుతూ రూ.250 మాత్రమే పెంచారు. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**అర్హులందరికీ సంక్షేమం వర్తింపు** : ఓ వైపు సంక్షేమం అమలు చేస్తూనే మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే వారందరికీ తల్లికి వందనం కింద రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. జనాభా సమతౌల్యం కోసం ఆలోచన చేయాలి. అప్పుడే దేశం, రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తాయి. కానీ కాలక్రమంలో జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.85 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించాం. ఇందుకోసం రూ. 2,104 కోట్లు ఖర్చు చేశాం. స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సులో నేటి వరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారు. గత ఐదేళ్లలో స్కూళ్లలో కనీసం సరిపడా టీచర్లు కూడా లేరు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

**అన్నదాత అభివృద్ధికి పంచ సూత్రాలు** : వ్యవసాయం చేసే రైతు నష్టపోకుండా ఉండేందుకు పంచ సూత్రాలు అమలు చేస్తున్నాం. వాటర్ సెక్యూరిటీ, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు ద్వారా సాగును లాభసాటి చేసేందుకు ప్రణాళిక అమలు చేస్తున్నాం. డిసెంబర్ 3వ తేదీన రైతన్నా మీకోసం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. సమాజంలో ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. వాటికి తగ్గనట్లు మనం కూడా సాగు విధానం మార్చుకోవాలి. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలి. ఆరోగ్య సమస్యల భయంతో ప్రపంచవ్యాప్తంగా అన్నం తినే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. సమీకృత వ్యవసాయ విధానాలను అవలంబించాలి. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. ఆక్వా కల్చర్ అభివృద్ధి చెందేందుకు రూ.850 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది. ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే డబ్బులు రైతుల అకౌంట్లలో వేస్తున్నాం.

# గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్రస్థాయి నేతలుగా ఎదగాలనేది టీడీపీ సిద్ధాంతం




మంగళగిరి: గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్రస్థాయి నేతలుగా ఎదగాలనేది పార్టీ సిద్ధాంతం, విధానం. ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేయాలి. స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలి. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా మండల పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులకు శిక్షణా తరగతుల్లో భాగంగా "కాఫీ కబుర్లు" పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అనేది యూనివర్సిటీ లాంటింది. 2012లో మంత్రి నిమ్మల రామానాయుడు మండల పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్రస్థాయి నేతలుగా, ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, ఉప ముఖ్యమంత్రులుగా పనిచేయాలనేది పార్టీ సిద్ధాంతం, విధానం. పార్టీ లేకపోతే మనం ఎవరం లేము. మనకు గుర్తింపు, గౌరవం దక్కుతున్నాయంటే కారణం తెలుగుదేశం పార్టీ. ఈ విషయాన్ని విస్మరించకూడదు. పార్టీ అనేది సుప్రీం. లిపార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలిలి మండల పార్టీ అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శులుగా మిమ్మల్ని నియమించింది పార్టీ. ప్రజలు మిమ్మల్ని ఎంచుకున్నారు కాబట్టి పార్టీ నియమించింది. పార్టీకి నిబద్ధతతో పనిచేయాలి. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి. పార్టీ కుటుంబం లాంటింది. చిన్న, చిన్న సమస్యలు సహజం. పార్టీలో సంస్కరణల కోసం నేను రెండేళ్లు పోరాడాను. ఒక్కసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ తూచా తప్పకుండా సదరు నిర్ణయాలను పాటించాలి. పార్టీ నేతలు అలక వీడాలి. సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత వ్యక్తుల దృష్టికి తీసుకురావాలి. లిస్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలిలి వైసీపీ ఐదేళ్ల రాక్షస పాలన ఎలా ఉందో చూశాం. గతంలో ఒక్క అనంతపురం జిల్లాలోనే 67 మంది టీడీపీ కార్యకర్తలను హత్య చేశారు. సైకో జగన్మోహన్ రెడ్డి చంద్రబాబునాయుడు గారిని అక్రమంగా అరెస్ట్ చేశారు. మనం సైకోతో పోరాడుతున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అందరం ఒకే లక్ష్యంతో కలిసికట్టుగా పనిచేయాలి. అప్పుడే విజయాలు సాధిస్తాం. క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లు, కుటుంబ సాధికార సారథులతో కలిసి కూర్చొని సమస్యలను పరిష్కరించుకోవాలి. ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేయాలి. అహంకారం వద్దని ప్రజలు చెబుతున్నారు. మనం ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలి. స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలి. లిప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలిలి వారంలో ఒకరోజు పార్టీ కేంద్ర కార్యాలయంలోనే ఉంటాను. సమయం కేటాయిస్తాను. మీ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం. ప్రతిఒక్కరు 'మై టీడీపీ' యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి. యాప్ ద్వారానే పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేయడం జరుగుతుంది. పెన్షన్ పంపిణీ, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనాలి. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పెన్షన్లు ఇవ్వడం లేదు. చేసే పని చెప్పుకోవాలి. ఓర్పు, సహనంతో ప్రజలతో మమేకం కావాలి. పనిచేసే వారిని ప్రోత్సహిస్తాం. జీవితాంతం నేర్చుకోవాలనే ఆలోచన వస్తే విజయవంతం అవుతాం. కష్టం లేనిదే ఫలితం రాదు. నేను పాదయాత్ర చేయడం వల్లే ఈ స్థాయికి వచ్చా. అందరూ కష్టపడాలి. అప్పుడే ఫలితాలు వస్తాయని మంత్రి లోకేష్ దిశానిర్దేశం చేశారు. మొదటి రోజు శిక్షణ తరగతుల కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వంద మంది వరకు మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. అంతకుముందు మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నాలుగు విభాగాలుగా విభజించారు.



"క్రమశిక్షణతో కూడిన ప్రయత్నం యొక్క నేలలో కలలు బాగా పెరుగుతాయి."
- డోరియన్ కీట్స్



"దయ అనేది ద్రవ్యోల్బణాన్ని ఎప్పుడూ తట్టుకోని కరెన్సీ."
- లియోరా మెండెల్



"సౌకర్యం ముగిసిన క్షణం నుండి పురోగతి ప్రారంభమవుతుంది."
- గాబ్రియేల్ థోర్న్

# ఏపీ సినిమాటోగ్రఫీలో నూతన శకం ప్రారంభం



● గ్లోబల్ బ్రాండ్‌గా నిలుస్తోన్న తెలుగు సినిమాలు ● దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా ఏపీని నిలుపుతాం ● ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని ఆవిష్కరిస్తాం ● భారత దేశ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే అవసరమైన ప్రోత్సాహం, భరోసా కల్పిస్తాం.. కలిసి పనిచేసి తెలుగు చలన చిత్ర పరిశ్రమలో నూతన అధ్యాయం సృష్టిద్దాం ● ఇంటిగ్రేటెడ్ ఫిల్మ్ సిటీలు, ఆధునిక ఫిల్మ్ స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రీ-రికార్డింగ్ సౌకర్యాలను నిర్మించే వెంచర్లకు ఏపీ ప్రభుత్వం తరపున సంపూర్ణమైన మద్దతు ఇస్తాం ● ప్రతిభకు పెద్దపీట వేస్తూ త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తాం ● ముంబయిలో జరుగుతున్న 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025'లో ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి ● ఫిల్మ్, టూరిజం రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై కీలకోపన్యాసం చేసి పెట్టుబడులను ఆహ్వానించిన మంత్రి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి: సినిమా షూటింగ్లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఒక కొత్త అధ్యాయాన్ని రచిస్తున్నామని ఈ క్రమంలో ఏపీ సినిమాటోగ్రఫీకి కొత్త శకం ఆరంభమైందని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హోటల్ లో డిసెంబర్ 1, 2 తేదీల్లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ – 2025' లో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని ఆవిష్కరించడానికి వేగంగా పని చేస్తున్నామని తెలిపారు. ఇది ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు తెలుగు సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక విజనరీ డాక్యుమెంట్ అని అభివర్ణించారు.భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే అవసరమైన ప్రోత్సాహం, భరోసా కల్పిస్తామని, కలిసి పనిచేద్దామని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, హిందీ తర్వాత భారతదేశంలో తెలుగు సినీ పరిశ్రమ రెండవ అతిపెద్దదిగా నిలిచిందన్నారు. ఇది జాతీయ చలనచిత్ర పరిశ్రమకు దాదాపు 20% వాటాను అందిస్తోందని స్పష్టం చేశారు. 'బాహుబలి, ఆర్ఆర్ఆర్, కల్కి 2898 ఏడీ, పుష్ప సిరీస్ లు, సలార్, ఓజీ' వంటి ప్రపంచ స్థాయి సినిమాలు కథాకథనం, విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ నాణ్యతలో అద్భుతంగా ఉండి బాక్సాఫీస్ కలెక్షన్లలో కొత్త బెంచ్మార్క్‌ను సెట్ చేసి తెలుగు సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయని, తెలుగు సినిమాను గ్లోబల్ బ్రాండ్గా మార్చాయని తెలిపారు. చేశాయన్నారు.తమిళనాడు తర్వాత అత్యధికంగా ఏపీలో 1,103 స్క్రీన్లు ఉన్నాయని, ఈ రంగానికి తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

**త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాల పునరుద్ధరణ:మంత్రి కందుల దుర్గేష్ :** భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగ భవిష్యత్తు శక్తివంతంగా ఉందని, డిజిటల్గా, ప్రపంచవ్యాప్తంగా తమ రంగం విస్తరించి ఉందని ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఈ పరివర్తనలో ముందంజలో ఉండటానికి కృతనిశ్చయంతో ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ నేపథ్యంలో ఏపీని దేశంలోనే సినిమా షూటింగ్లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా మారుస్తామని స్పష్టం చేశారు. ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు పరిశ్రమను బలోపేతం చేసేందుకు సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని త్వరలో ఆవిష్కరిస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఫిల్మ్ సిటీలు, ఆధునిక స్టూడియోలు, డబ్బింగ్ మరియు రీ-రికార్డింగ్ సౌకర్యాలు నిర్మించే వెంచర్లకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని భరోసానిచ్చారు. షూటింగ్ల కోసం ప్రభుత్వ, బహిరంగ ప్రాంతాల్లో అనుమతులు వేగంగా, పారదర్శకంగా, అవాంతరాలు లేకుండా లభిస్తాయని వెల్లడించారు. రాష్ట్ర కళాకారులు, సాంకేతిక నిపుణులను గౌరవించేందుకు ప్రతిష్టాత్మక నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను త్వరలో పునరుద్ధరిస్తామని ప్రకటించారు.

**ఏపీలో పెట్టుబడి పెట్టడం వల్ల విస్తృత ప్రయోజనాలు: మంత్రి కందుల దుర్గేష్**

భారతీయ మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ఏపీ ప్రభుత్వం కల్పిస్తున్న ముఖ్య ప్రయోజనాలను ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ఏపీలో పర్యాటక, ఆతిథ్య రంగాలకు 'పరిశ్రమ హోదా' కల్పించడం వల్ల అన్ని రకాల రాయితీలకు త్వరితగతిన అర్హత లభిస్తుందని స్పష్టం చేశారు. 2029 నాటికి 25,000 కోట్లు ($3 బిలియన్లు) ప్రైవేట్ పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఇప్పటికే దాదాపు 24,000 కోట్ల పెట్టుబడుల పైప్లైన్ను కలిగి ఉందని, మరో 6,000 కోట్లకు పైగా పెట్టుబడులకు ప్రభుత్వ అనుమతులు లభించాయని వివరించారు. వేగంగా పెరుగుతున్న జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల డిమాండ్ ను తీర్చేందుకు ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 3500 గదులను 50 వేలకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా భూమి కొనుగోలు/లీజుపై 100 శాతం స్టాంప్ డ్యూటీ రీయింబర్స్మెంట్ మరియు అర్హత కలిగిన పర్యాటక ప్రాజెక్టులకు ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీల మినహాయింపును అందిస్తున్నామన్నారు. అంతేగాక ప్రాజెక్ట్ స్థాయిని బట్టి 15 సంవత్సరాల వరకు 100 శాతం స్టేట్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (ఎస్జీఎస్టీ) రీయింబర్స్మెంట్ను అందిస్తున్నామని, ఇది నిరంతర ఆదాయ ప్రయోజనాన్ని నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు 25% వరకు మరియు భారీ/మెగా ప్రాజెక్టులకు 10% వరకు ప్రత్యక్ష మూలధన రాయితీలు అందుబాటులో ఉన్నాయని, ఇవి ప్రారంభ పెట్టుబడి వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తాయని వివరించారు. అంతేగాక హాస్పిటాలిటీ యూనిట్లకు పారిశ్రామిక రేట్లకే విద్యుత్ అందించబడుతుందని, విద్యుత్ సుంకం నుండి ఐదేళ్ల మినహాయింపు ఉంటుందని తద్వారా నిర్వహణ వ్యయం తగ్గుతుందన్నారు.

**గేమింగ్ వంటి రంగాలకు ఏపీని గ్లోబల్ హబ్గా తీర్చిదిద్దుతాం:మంత్రి దుర్గేష్**

ఆంధ్రప్రదేశ్ను 2047 నాటికి $2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే 'స్వర్ణాంధ్ర విజన్' తమ లక్ష్యమని మంత్రి దుర్గేష్ తెలిపారు. గేమింగ్ వంటి రంగాలకు ఏపీని గ్లోబల్ హబ్గా ('ఆంధ్రా వ్యాలీ') మార్చేందుకు భారీగా పెట్టుబడి పెడుతున్నామని వెల్లడించారు. బీచ్ల నుండి నదుల వరకు , తీర్థయాత్రల నుండి హిల్ స్టేషన్ల వరకు ఆంధ్రప్రదేశ్ సహజ సౌందర్యం, సాంస్కృతిక వారసత్వాల అద్భుతమైన మిశ్రమాన్ని అందిస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు. విశాఖపట్నం, భీమునిపట్నం మరియు కాకినాడ వంటి స్వచ్ఛమైన బీచ్ల నుండి గోదావరి మరియు కృష్ణ నదుల సుందరమైన తీరాల వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటకులకు స్వర్గధామం అని పేర్కొన్నారు. తిరుపతి, శ్రీశైలం వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు కోట్లాది మంది భక్తులు తరలివస్తారని, "ఆంధ్రా కాశ్మీర్"గా పిలువబడే అరకు లోయ, లంబసింగి వంటి చల్లని హిల్ స్టేషన్లకు ప్రకృతి ప్రేమికులు భారీగా తరలివచ్చి ఆస్వాదిస్తారని తెలిపారు. ఈ క్రమంలో ఏపీలో విశాఖపట్నం, తిరుపతి, అమరావతి, శ్రీశైలం, అరకు లోయ, రాజమండ్రి, గండికోటలను ప్రధాన యాంకర్ హబ్లను అభివృద్ధి చేస్తున్నామని, ఆయా ప్రాంతాల్లో పటిష్టమైన "హబ్-అండ్-స్పోక్" మోడల్ ద్వారా అడ్వెంచర్, ఎకో, టెంపుల్, ఫిల్మ్ టూరిజం వంటి 21 థీమాటిక్ సర్క్యూట్లలో విభిన్నమైన పెట్టుబడి మార్గాలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ తరుణంలో ప్రపంచ పర్యాటక ప్రచారానికి సినిమాలు అత్యంత శక్తివంతమైన సాధనాల్లో ఒకటిగా భావించి సినిమా,సాంస్కృతిక, పర్యాటక రంగాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో పాటు తాను ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు.ప్రత్యేకించి సినిమాటోగ్రఫీని ఉపయోగించి ఏపీ అందాలను ప్రపంచానికి చూపిస్తామని తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ పర్యాటక విజన్ స్పష్టంగా ఉంది:మంత్రి కందుల దుర్గేష్**

సుస్థిరమైన పద్ధతులు అవలంభించి పర్యాటకులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో సినిమాటోగ్రఫీ, చారిత్రక వారసత్వాన్ని ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.సుందరమైన లొకేషన్లు, పరిశ్రమ ప్రతిభ, గ్లోబల్ హిట్స్ తమ వద్ద ఉన్నాయని, ఫిల్మ్ టూరిజంలో విప్లవాత్మక అవకాశాలున్నట్లు తెలుపుతూ సినిమా రంగంలో ప్రపంచ స్థాయి స్టూడియోలు, డబ్బింగ్ మరియు పోస్ట్-ప్రొడక్షన్ సౌకర్యాలు తదితర మౌలిక వసతుల కల్పనకు పెట్టుబడులు పెట్టాలని ఇన్వెస్టర్లను కోరారు. కొత్త ఫిల్మ్ పాలసీ ఈ క్లిష్టమైన మౌలిక సదుపాయాల కల్పనకు రివార్డ్ ఇచ్చేలా ప్రత్యేకంగా రూపొందించబడిందని, స్టూడియోలు, సపోర్ట్ సర్వీసుల్లో పెట్టే పెట్టుబడులకు పోటీతత్వ ప్రోత్సాహకాలను అందిస్తామని తెలిపారు.అదే విధంగా కేవలం ఉద్యోగాల కల్పనకే పరిమితం కాకుండా నిజమైన 'టాలెంట్ ఎకానమీ'ని నిర్మించడానికి, గ్లోబల్ థింకర్స్ మరియు ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాము ఉత్సాహంగా పనిచేస్తున్నామన్నారు. ఈ క్రమంలో మీడియా అండ్ ఎంటర్ టైన్ మెంట్ రంగంలో అధిక-విలువైన మేధో సంపత్తిని ఆకర్షించి తమ సృజనాత్మక అవుట్పుట్ ప్రపంచ స్థాయిలో పోటీపడేలా, దక్షిణ భారతీయ కంటెంట్ను ప్రపంచానికి పరిచయం చేసే గేట్వేగా ఉండాలని భావిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ వేదికగా వెల్లడించారు. సుస్థిరమైన, పారదర్శకమైన, వ్యాపార అనుకూలమైన పరిపాలన ఏపీ వ్యవస్థకు పునాది అని బాధ్యతాయుతమైన తమ విజన్ ను నమ్మే ప్రతి పెట్టుబడిదారుడికి ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు కల్పిస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. భారతీయ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగాన్ని %ఐ%100 బిలియన్ల స్థాయికి చేర్చడంలో కలిసి పనిచేద్దామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు.సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ లో భాగంగా మంత్రి కందుల దుర్గేష్ ఉదయం సీఐఐ అధికారి సంజయ్ కత్యాల్‌తో భేటీ అయ్యారు. అనంతరం ప్రస్తుత ఏఐ యుగంలో మీడియా %ఐ% ఎంటర్టైన్మెంట్ రంగం యొక్క భవిష్యత్తు వృద్ధికి రోడ్మ్యాప్ రూపొందించే ప్రతిష్టాత్మక చర్చలో సీఐఐ జాతీయ మండలి సభ్యులు రాజన్ నవాని తో పాటు సోనీ ఎంటర్ టైన్ మెంట్ బిజినెస్ హెడ్ నచికేత్ పంత్వైద్య, ఐబీడీఎఫ్ సెక్రటరీ జనరల్ అవినాష్ పాండే,పేమార్ ఎంటర్ టైన్ మెంట్ సీఈవో హేతల్ గడా, రేడియో మిర్చి సీఈవో యతీష్ మెహ్రిష్, జేడబ్ల్యూ మారియట్ వ్యవస్థాపకులు, సీఈవో బిరెన్ ఘోష్ లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మంత్రి దుర్గేష్, పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట లు కలిసి యాట్‌టి(ఇండియా) ఎండీ గుంజన్ సోనితో కలిసి చర్చించారు. సినిమా రంగ మౌలిక సదుపాయాల బలోపేతంపై క్యూబ్ సినిమా ఫౌండర్ సెంథిల్ కుమార్, కేంద్ర సమాచార, ఫిల్మ్, బ్రాడ్ కాస్టింగ్ జాయింట్ సెక్రటరీ డా. అజయ్ నాగభూషణ్, భారతీయ నటులు, నిర్మాత ప్రొసెంజిత్ ఛటర్జీ, స్టోరీ రైటర్, ప్రొడ్యూసర్ కె. రవి, ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అభయ్ కుమార్ సిన్హా తదితర ప్రముఖులతో టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట ఫీచర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అదే విధంగా బేనిక్ స్టూడియో, పాప ఫిల్మ్ ఎంటర్ టైన్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, పిక్చర్ పర్ ఫెక్ట్, రాలెక్స్, కల్పన స్టూడియోస్ ప్రతినిధులతో, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్ మెంట్ పార్క్స్ ఇండస్ట్రీస్ సెక్రటరీ జనరల్ జనక్ పొద్వాల్, ఇమాజికా వరల్డ్ సీఈవో ధీమాన్ భట్టి, డొమెస్టిక్ బిజినెస్ అండ్ మైస్, థామస్ కుక్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ అమన్ మహాజన్ తదితర ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయిన రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు.

### ముఖ్యమంత్రికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం



ఏలూరు,ఉమ్మడి ప.గో. జిల్లా బ్యూరో: ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం హెలికాప్టర్ ద్వారా ఉంగుటూరు మండలం గొల్లగూడెం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి మంత్రులు,ప్రజాప్రతినిధులు,అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పుష్పగుచ్ఛాలతో ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యే లు పత్సమట్ల ధర్మరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకటరాజు, డా. కామినేని శ్రీనివాస్, ఏపీ ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఐజి అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, డిసిఎంఎస్ ఛైర్మన్ మురళీకృష్ణ, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ప్రభృతులు ఉన్నారు. సీఎంకు ఎదురు పైన ఇంటికి తీసుకెళ్లిన నాగలక్ష్మి కుటుంబ సభ్యులు ఏలూరు,ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో: ఏలూరు జిల్లా, ఉంగు టూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపీనాథపట్నం గ్రామంలో కిడ్నీ బాధిత మహిళ గుడ్ల నాగలక్ష్మికి పింఛను అందించారు. తమ ఇంటికి



ముఖ్యమంత్రి వస్తున్నారన్న సమాచారంతో నాగలక్ష్మి కొడుకు, కుమార్తె నాగవసంత్, వాసవి చంద్రబాబుకు ఎదురెళ్లి స్వాగతం పలికారు. నాగ పవన్, వాసవి చదువు వివరాలను గురించి ముఖ్యమంత్రి ఆరా తీశారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతోన్న నాగలక్ష్మి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సీఎం ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. నాగలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

### ఢిల్లీ చేరుకున్న విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్, హోంమంత్రి వంగలపూడి అనిత



ఢిల్లీ: మంత్రులు లోకేష్, అనిత లకు స్వాగతం పలికిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు శ్రీభరత్, ప్రభాకర్ రెడ్డి, సానా సతీష్, కేశినేని శివనాథ్, అప్పల నాయుడు, బస్తిపాటి నాగరాజు, భరత్, లావు కృష్ణదేవరాయలు, పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, దగ్గుమల్ల ప్రసాద్ రావు, టిడిపి సీనియర్ నేతలు కంభంపాటి రామ్మోహన్ రావు, కనకమేడల రవీంద్ర కుమార్.రేపు పార్లమెంట్ లో కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలవనున్న మంత్రులు లోకేష్, అనిత.మొంథా తుఫాను ప్రభావం వలన జరిగిన నష్టం అంచనా సమగ్ర నివేదికను కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్ చౌహాన్ కు అందించనున్న మంత్రి నారా లోకేష్, అనిత.

# సంక్షేమ పింఛన్ల అమలులో దేశంలోనే ఏపీ తొలి స్థానం

● కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పెన్షన్లకు రూ.34 వేల కోట్లు ఖర్చు ● గత ప్రభుత్వంలో ఒక్క స్పౌజ్ పెన్షన్ కూడా ఇవ్వలేదు ● కూటమి ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లను రాయితీతో అందిస్తోంది : ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని సంక్షేమ ప్రభుత్వం పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇచ్చేందుకే రూ.34 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి మండలం, మైలవరం గ్రామ పంచాయితీ పరిధిలోని ఏలేశ్వరపాలెంలో సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి సంక్షేమ పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ప్రభుత్వ పథకాలు అన్ని అందుతున్నాయా... సచివాలయ సిబ్బంది సరిగా ఇస్తున్నారా అంటూ ప్రజల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం స్పౌజ్ పింఛన్లను ఒక్కటి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు లక్ష ఎనిమిది వేల స్పౌజ్ పింఛన్లను మంజూరు చేసినట్లు వివరించారు. సంక్షేమ పథకాల అమలుకు కేరాఫ్ గా సీఎం చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో సుమారు 65 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మైలవరం గ్రామ పంచాయితీ పరిధిలో ఒక రైతుకు సబ్సిడీపై ట్రాక్టర్ ను ఈ సందర్భంగా అందజేశారు. అన్నదాతకు ఉపయుక్తంగా ఉండాలని 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందజేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అయితే 100 శాతం సబ్సిడీతో కొన్ని వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు చేసి కూడా రైతులకు డబ్బులు ఇవ్వకుండా మొండి చెయ్యి చూపింది., కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ధాన్యం కొనుగోలు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆయన వెల్లడించారు.

**ప్రభుత్వ విద్యాలయాల్లో మరింత మెరుగైన విద్య....**

అద్దంకి మండలంలోని మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 162 మంది విద్యార్థులకు సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి సైకిళ్లను ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు సైకిళ్లను అందించడంలో ఆర్థిక సహాయం చేసిన %ఐ•జజజా, ^జజ% సంస్థలను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. %జజజ%, సేవా సంస్థ అద్దంకి నియోజకవర్గం వ్యాప్తంగా సైకిళ్ల పంపిణీకి ముందుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ సందర్భంగా విద్యార్థులతో మంత్రి గొట్టిపాటి ముచ్చటించారు. ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా, డీఎస్సీ ద్వారా 16,300 మంది టీచర్ పోస్టులను ఉపాధ్యాయులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశామని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరూ కష్ట పడి చదవాలన్నారు. ఉద్యోగాల కోసం పోటీతత్వం పెరిగిందని మంత్రి గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు అందరూ 500 పైగా మార్కులు తెచ్చుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల సౌకర్యం కోసం ప్రభుత్వ పాఠశాలలకు రావడం కోసమే, అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 5,300 మందికి పైగా ఉచితంగా సైకిళ్లను అందించామని మంత్రి తెలిపారు.

**మరింత నాణ్యంగా మధ్యాహ్న భోజనం...**

విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని మరింత నాణ్యంగా అందిస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి తనిఖీ చేశారు. ఆహార నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆహారం మరింత నాణ్యంగా ఉండాలని మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలును కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందన్నారు. భోజన నాణ్యతను విద్యార్థుల తల్లిదండ్రులు పరిశీలించాలని వారికి సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో కూటమి నేతలతో పాటు, సైకిళ్ల పంపిణీలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### కరువు భత్యాన్ని మూల వేతనంలో కలిపే ప్రతిపాదన కేంద్రం వద్ద లేదు..

● కేంద్ర 8వ వేతన సంఘాన్ని నియమించాము
● లోకసభలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పంకజ్ చౌదరి



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, పెన్షనర్లకు సంబంధించిన కరువు భత్యం/భృతిని మూలవేతనంలో విలీనం చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం వద్దలేదని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోకసభకు తెలిపారు.ఉత్తర ప్రదేశ్ లోని ఘాజీపూర్ లోకసభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సమాజ్ వాదీ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు ఆనంద్ భదౌరియా అడిగిన ప్రశ్న (నంబర్ 212) కు పంకజ్ చౌదరి సోమవారం వ్రాతపూర్వకంగా సమాధానమిస్తూ...కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వేతనాలకు సంబంధించి జస్టిస్ రంజన ప్రకాశ్ దేశాయ్ అధ్యక్షతన, మరో ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర 8వ వేతన సవరణ సంఘాన్ని నవంబర్ 03న ఏర్పాటు చేసినట్లు తెలిపారు. న్యూఢిల్లీ ప్రధాన కేంద్రంగా పనిచేసే 8వ వేతన సంఘం తన ప్రతిపాదిత సిఫారసులతో కూడిన నివేదికను సర్వీస్ 18 మాసాలలో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించవలసిన ఉంటుందని ఆయన లోకసభకు వ్రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

### సామాజిక పింఛన్ల రూపంలో 17 నెలల్లో పేదలకు రూ. 50,773 కోట్లు

● దేశంలో ఏ రాష్ట్రం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు
● పింఛన్ రూ.1000 పెంచడానికి జగన్‌కి ఐదేళ్ల పట్టింది
● ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం శివపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి డా. స్వామి



ప్రకాశం / టంగుటూరు : పేదల సంక్షేమమే లక్ష్యంతో ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం ఉదయం కొండపి నియోజకవర్గం, టంగుటూరు మండలంలోని మల్లవరప్పాడు పంచాయతీ పరిధిలోని శివపురం గ్రామంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి డా. శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.... ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో ప్రతి నెల ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ శివపురం గ్రామ పరిధిలో 69 మందికి 2.86 లక్షల రూపాయలు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో 2,83,200 మందికి ప్రతి నెలా 124.74 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తుండగా, రాష్ట్రంలో సుమారు 63 లక్షల మంది పేదలకు 2,722 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇంతకు ముందు 3వేల రూపాయలు ఉన్న పెన్షన్ ని 4వేల రూపాయలకు పెంచడంతో పాటు ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం 7,000 రూపాయల పెన్షన్ గత సంవత్సరం జూలై నెలలో ఇవ్వడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు.అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# డీవోపీటీకి రఘురామ కీలక లేఖ - కఠిన చర్యలకు డిమాండ్

● సస్పెన్షన్‌లో ఉన్న ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై డిప్యూటీ స్పీకర్ రఘురామ లేఖ సంచలనం
● డీవోపీటీకి లేఖ రాసి కఠిన చర్యలు కోరిన రఘురామ - సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సస్పెన్షన్‌లో ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ చేసిన తాజా వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉండి ఎమ్మెల్యే శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు కీలక అడుగు వేశారు. నేరుగా కేంద్ర ప్రభుత్వ పర్సనల్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శికి అధికారిక లేఖ రాసి, సునీల్ కుమార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**లేఖలో రఘురామ ప్రస్తావించిన ముఖ్య అంశాలు పూర్తి వివరాలు**

1.కాపులు-దళితులు కలిస్తే అధికారం తమదేనన్న వ్యాఖ్యపై అభ్యంతరం: ఇటీవల సునీల్ కుమార్ ఒక సమావేశంలో చేసిన వ్యాఖ్యల్లో కాపులు, దళితులు ఒక్కటైతే రాష్ట్రాధికారం తమదేనని, కాపులతో సీఎం పదవి, దళితులతో డిప్యూటీ సీఎంలు ఇవ్వవచ్చని సూచించడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విధానం, సామాజిక సమగ్రతకు వ్యతిరేకమని రఘురామ లేఖలో పేర్కొన్నారు.

2.సర్వీసులో ఉన్న (సస్పెన్షన్‌లో ఉన్నప్పటికీ) ఐపీఎస్ అధికారి రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని గుర్తుచేసిన రఘురామ: అఖిల భారత సర్వీసు రూల్స్ ప్రకారం సర్వీస్‌లో ఉన్న అధికారులకు రాజకీయాలపై వ్యాఖ్యలు చేయడం పూర్తిగా నిషేధం. సస్పెన్షన్‌లో ఉన్నప్పటికీ సర్వీస్ రూల్స్ వర్తిస్తాయని, అయితే సునీల్ కుమార్ మాట్లాడిన తీరు ఆ రూల్స్‌కు విరుద్ధమని రఘురామ స్పష్టం చేశారు.

3.వర్గాల మధ్య రాజకీయ ఉద్రేకం రేపేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపణ: "కాపులు-దళితులను వర్గపరంగా రెచ్చగొట్టేలా చేసిన వ్యాఖ్యలు, రాష్ట్ర శాంతిభద్రతలపై ప్రభావం చూపే అవకాశముంది" అని రఘురామ లేఖలో పేర్కొన్నారు. ఒక ఐపీఎస్ అధికారి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత ప్రమాదకరమని ఆయన అభిప్రాయపడ్డారు.

4.రాజ్యాంగాన్ని, AIS రూల్స్‌ను ఉల్లంఘించారు: పీవీ సునీల్ కుమార్ వ్యాఖ్యలు రాజ్యాంగంలోని ఆర్టికల్ లోని పలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని డీవోపీటీ దృష్టికి రఘురామ తీసుకెళ్లారు.

5."సునీల్ కుమార్‌ను సర్వీస్ నుంచి వెంటనే తొలగించాలి" – రఘురామ డిమాండ్: విచారణలు, నోటీసులు, హెచ్చరికలు సరిపోవని, ఆయన చేసిన వ్యాఖ్యల తీవ్రత దృష్ట్యా సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలని అధికారికంగా కేంద్రాన్ని కోరారు.ఇటువంటి వ్యాఖ్యలు చేసిన అధికారి ప్రజాస్వామ్య వ్యవస్థకు చేటుగురుతారని పేర్కొన్నారు.

6.సస్పెన్షన్ సమయంలో చేసిన వ్యాఖ్యలపై ప్రశ్న: సస్పెన్షన్‌లో ఉన్న అధికారికి ఉన్న హద్దులు ఏమిటి? ఆయన ఈ హద్దులను దాటి రాజకీయ చర్చల్లో పాల్గొనడమే కాక, సోషల్ మీడియాలోనూ మరుకుగా వ్యవహరిస్తున్నారని రఘురామ లేఖలో ప్రస్తావించారు.

7.సునీల్ కుమార్‌పై ఇప్పటికే ఉన్న కేసుల ప్రస్తావన: పీవీ సునీల్ కుమార్‌పై ప్రస్తుతం పలు సెక్షన్ల కింద కేసులు కొనసాగుతున్నాయి. ఇటీవల డిసెంబర్ 4న విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని రఘురామ అభిప్రాయపడ్డారు.



**రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చ :** రఘురామ లేఖతో ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.కాపు-దళిత సమీకరణలపై సునీల్ కుమార్ వ్యాఖ్యలు కొన్ని వర్గాల్లో చర్చకు దారితీయగా, ఇప్పుడు ఆయనపై కేంద్రానికి ఫిర్యాదు చేయడం కొత్త మార్గం తెరిచింది.కేంద్రం ఈ ఫిర్యాదును ఎలా స్వీకరిస్తుంది?డీవోపీటీ ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? ఈ ప్రశ్నలు ప్రస్తుత రాజకీయ పరిసరాల్లో ముఖ్య విభాగంగా మారాయి.



# భారత మేధస్సు అమెరికా సంపద!

- అగ్రరాజ్యం విజయానికి కీలకమైన చోదకశక్తిగా భారతీయులు
- ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ లవైపే భవిష్యత్ టెక్నాలజీ
- క్రియేటర్ ఎకానమీ (సృష్టికర్తల ఆర్థిక వ్యవస్థ) రంగంలో విప్లవాత్మక మార్పులు
- ప్రతిభావంతులను తిరిగి దేశానికి రప్పించాలనే ఆకాంక్ష
- సురక్షితమైన నగరాలు, నాణ్యమైన విద్య, అత్యుత్తమ వైద్య సదుపాయాలు లక్ష్యం

తేజస్వి
హైదరాబాద్

ప్రపంచ అగ్రరాజ్యం అమెరికాకు భారతీయ ప్రతిభ ఎంతగానో ఉపయోగపడుతోందనే చర్చ మరోసారి ఊపందుకుంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యలు ఈ అంశాన్ని మరింత ప్రధానంగా మార్చాయి.ఎలాన్ మస్క్ మాట్లాడుతూ, చాలా ఏళ్లుగా ప్రతిభావంతులైన భారతీయుల వల్ల అమెరికా ఎంతో ప్రయోజనం పొందిందని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడున్నా అద్భుతమైన ప్రతిభను గుర్తించి, తమ టీమ్‌లో చేర్చుకోవాలని ఆయన గట్టిగా వాదించారు. వలసలకు సంబంధించి ట్రంప్ కఠిన వైఖరిని అవలంభిస్తున్న తరుణంలో, మస్క్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**అగ్రరాజ్యంలో మన మేధావుల ఆధిపత్యం:** ప్రపంచ సాంకేతిక రంగంలో అగ్రగామిగా ఉన్న అమెరికా విజయానికి కీలకమైన చోదకశక్తిగా మన భారతీయ మేధస్సు నిలుస్తోంది. అమెరికన్ల ఆర్థిక వ్యవస్థకు, కొత్త ఆవిష్కరణలకు (ఇన్నోవేషన్స్) మన భారతీయులు వెన్నెముకగా మారారు. తమ అపారమైన నైపుణ్యం, నిబద్ధత మరియు కృషితో ఎంతో మంది భారతీ-య యువతరం ప్రపంచ దిగ్గజ సంస్థలకు మార్గనిర్దేశం చేస్తున్నారు. ఈ అద్భుతమైన విజయం భారతీయ విద్యావ్యవస్థ పటిష్టతకు మరియు మన యువతలో దాగి ఉన్న అపారమైన మేధస్సుకు నిదర్శనం.



**సత్య నాదెళ్ల:** మైక్రోసాఫ్ట్ సంస్థను నూతన శిఖరాలకు చేర్చడంలో సత్య నాదెళ్ల పాత్ర తిరుగులేనిది. మన హైదరాబాద్‌లో జన్మించిన సత్య, మైక్రోసాఫ్ట్‌కు సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, సంస్థ యొక్క వ్యాపార విధానాన్ని సమూలంగా మార్చివేశారు. అప్పటి వరకు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ అమ్మకాలపై ఎక్కువగా ఆధారపడిన మైక్రోసాఫ్ట్‌ను, క్లౌడ్ కంప్యూటింగ్ (ఇంటర్నెట్ ఆధారిత సేవలు) మరియు కృత్రిమ మేధస్సు (ఏఐ) వంటి భవిష్యత్ టెక్నాలజీల వైపు విజయవంతంగా మళ్లించారు. ఆయన ముందుచూపుతో సంస్థ యొక్క ఆదాయం అపారంగా పెరిగింది. ముఖ్యంగా, ఓపెన్‌ఏఐ ని అభివృద్ధి చేసిన సంస్థ)తో మైక్రోసాఫ్ట్ కుదుర్చుకున్న భాగస్వామ్యం వెనుక నాదెళ్ల యొక్క విలక్షణ నాయకత్వం ఉంది. ఏఐ టెక్నాలజీని ప్రపంచానికి చేరువ చేయ డంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. నైపుణ్యం కలిగిన వలసదా రులే అమెరికాలో ఆవిష్కరణలకు మూలమని,ప్రపంచవ్యాప్తంగా ప్రతిభ ావం తులను స్వాగతించాలని సత్య నాదెళ్ల తరచుగా చెబుతుంటారు.



**సుందర్ పిచాయ్:** తమిళనాడులోని మదురైలో పుట్టి, ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లిన సుందర్ పిచాయ్ ప్రయాణం ఎంతో మందికి ఒక గొప్ప స్ఫూర్తి. గూగుల్‌లో చేరిన తర్వాత, ఆయన క్రోమ్ బ్రౌజర్ మరియు ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ వంటి కీలక ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో ముఖ్యపాత్ర వహించారు. ఈ ఉత్పత్తులు గూగుల్‌ను ప్రపంచవ్యాప్తంగా మొబైల్ రంగంలో అగ్రగామిగా నిలబెట్టాయి. ప్రస్తుతం, గూగుల్ మరియు దాని మాతృ సంస్థ అయిన ఆల్ఫాబెట్ రెండింటికి సీఈఓగా పనిచేస్తూ, ప్రపంచ టెక్నాలజీ రంగానికి దిశానిర్దేశం చేస్తున్నారు. ఆవిష్కరణల పట్ల ఆయనకున్న అంకితభావం, సంక్లిష్ట సమస్యలను కూడా సులభంగా పరిష్కరించే దూరదృష్టి గూగుల్‌ను సెర్చ్ ఇంజిన్ స్థాయి నుంచి ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి భవిష్యత్ టెక్నాలజీల వైపు నడిపిస్తోంది.



**శాంతను నారాయణ్:** శాంతను నారాయణ్ ప్రస్తుతం అడోబ్ సంస్థకు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా (సీఈఓ) పనిచేస్తున్నారు. ఆయన నాయకత్వంలో అడోబ్ సంస్థ అసాధారణమైన మార్పులను చూసింది. సాంప్రదాయకంగా సాఫ్ట్‌వేర్‌లను ప్యాకేజీల రూపంలో అమ్మే విధానం నుంచి, ఇంటర్నెట్ ఆధారిత సబ్‌స్క్రిప్షన్ ఆధారిత వ్యాపార నమూనాకు (సబ్‌స్క్రిప్షన్ బిజినెస్ మోడల్) మారడంలో శాంతను నారాయణ్ కీలక పాత్ర పోషించారు. ఈ వ్యూహాత్మక మార్పు వల్ల అడోబ్ సంస్థకు స్థిరమైన, నిరంతర ఆదాయం లభించింది.

ఆయన నాయకత్వంలో అడోబ్ సంస్థ డిజిటల్ మీడియా మరియు మార్కెటింగ్ సొల్యూషన్స్‌లో ప్రపంచ అగ్రగామిగా నిలిచింది. క్రియేటివ్ క్లౌడ్ మరియు డాక్యుమెంట్ క్లౌడ్ వంటి ఉత్పత్తులను విస్తరించి, డిజిటల్ యుగంలో ఆవిష్కరణలకు మరియు సృజనాత్మకతకు ఒక వేదికగా అడోబ్‌ను తీర్చిదిద్దారు. నారాయణ్ యొక్క దూరదృష్టి మరియు మార్పుకు అనుగుణంగా మారే సామర్థ్యం అమెరికన్ టెక్నాలజీ రంగంలో ఆయనను ఒక ప్రభావశీలిగా నిలబెట్టాయి.



**అరవింద్ కృష్ణ :** రవింద్ కృష్ణ ప్రస్తుతం ఐబీఎం (ఇంటర్నేషనల్ బిజినెస్ మెషిన్స్) కంపెనీకి సీఈఓగా వ్యవహరిస్తున్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న పెనుమార్పులకు అనుగుణంగా ఐబీఎం సంస్థను ఆధునికీకరిం చడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. చారిత్రక వారసత్వం కలి గిన ఐబీఎంను మళ్లీ పోటీలోకి తీసుకురావడానికి, ఆయన వ్యాపార విధానంలో ముఖ్యమైన మార్పులు చేశారు.ఆయన నాయకత్వంలో ఐబీ ఎం సంస్థ క్లౌడ్ టెక్నాలజీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రం గాలపై దృష్టి సారించింది. ముఖ్యంగా, రెడ్ హ్యాట్ వంటి పెద్ద కంపెనీలను విజయవంతంగా కొనుగోలు చేసి, ఐబీఎంను హైబ్రిడ్ క్లౌడ్ కంప్యూటింగ్‌లో బలమైన స్థానంలో నిలబెట్టారు. భవిష్యత్తు టెక్నాలజీల లో ఐబీఎం కీలక పాత్ర పోషించడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహిం చడానికి అరవింద్ కృష్ణ తీసుకున్న నిర్ణయాత్మక చర్యలు అమెరికన్ కార్పొరేట్ రంగంలో ఆయన స్థానాన్ని పటిష్టం చేశాయి.



**నీల్ మోహన్ :** నీల్ మోహన్ ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద వీడియో ప్లాట్‌ఫామ్ అయిన యూట్యూబ్‌కు సారథిగా (సీఈఓ) వ్యవహరిస్తున్నారు. ఆన్‌లైన్ వీడియో కంటెంట్ మరియు క్రియేటర్ ఎకానమీ (సృష్టికర్తల ఆర్థిక వ్యవస్థ) రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా వేల కోట్ల మంది ఉపయోగించే ఈ ప్లాట్‌ఫామ్‌కు నాయకత్వం వహించడం అత్యంత సవాలుతో కూడుకున్న బాధ్యత.యూట్యూబ్ తన స్థానాన్ని నిలుపుకోవడానికి మరియు కొత్త పోకడలకు అనుగుణంగా మారడానికి నీల్ మోహన్ కృషి చేస్తున్నారు. ముఖ్యంగా, యూట్యూబ్ షార్ట్స్ వంటి కొత్త ఫీచర్లను ప్రవేశపెట్టడం ద్వారా, టిక్‌టాక్ వంటి సంస్థల నుంచి వస్తున్న పోటీని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఆయన వ్యూహాలను రూపొందిస్తున్నారు. ఆన్‌లైన్ వీడియో ప్రపంచాన్ని, దాని ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్న ముఖ్య నాయకులలో నీల్ మోహన్ ఒకరు.

**ఇతర ప్రముఖ భారతీయుల కృషి :** సాంకేతిక రంగంతో పాటు, ఇతర ముఖ్యమైన రంగాలలో కూడా భారతీయులు తమ నాయకత్వ లక్షణాలు మరియు అపారమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. వారిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వ్యక్తి ఇంద్రా నూయి. ఆమె పెప్సీకో వంటి అతిపెద్ద గ్లోబల్ ఫుడ్ అండ్ బెవరేజెస్ సంస్థకు మాజీ సీఈఓగా వ్యవహరించారు. ఆమె నాయకత్వంలో పెప్సీకో కేవలం లాభాలపైనే కాకుండా, ఆరోగ్యకరమైన ఆహారం మరియు పర్యావరణ పరిరక్షణ వంటి సుస్థిరత అంశాలపై కూడా దృష్టి సారించింది.

అలాగే, విశ్వాల్ వి. పటేల్ వంటి అనేక మంది భారతీయులు ఆరోగ్యం (హెల్త్‌కేర్), ఫైనాన్స్, మరియు పరిశోధన వంటి అనేక రంగాలలో ముఖ్యమైన పదవులు చేపట్టి, అమెరికా అభివృద్ధికి ఎనలేని సేవలు అందిస్తున్నారు. ఈ భారతీయ సంతతి నాయకులందరి విజయం మన విద్యావ్యవస్థ యొక్క బలాన్ని, మరియు ప్రపంచ స్థాయిలో పోటీ పడగలిగే నాయకత్వ సామర్థ్యాన్ని నిరూపిస్తోంది.

**ప్రపంచ వేదికపై భారత్ బాధ్యత** ట్రంప్ మరియు ఎలాన్ మస్క్‌ల వ్యాఖ్యలు అమెరికాకు భారతీయ ప్రతిభ ఎంత విలువైనదో మరోసారి స్పష్టం చేశాయి. సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్, శాంతను నారాయణ్ వంటి ఎందరో భారతీయ సంతతి నాయకులు ప్రపంచ దిగ్గజ సంస్థలకు నేతృత్వం వహిస్తూ, తమ నైపుణ్యం మరియు దూరదృష్టితో అమెరికన్ ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థకు బలం చేకూర్చారు. ఈ విజయం మన దేశం యొక్క విద్య, ప్రతిభకు నిదర్శనం. భారతదేశం కేవలం శ్రమశక్తిని (లేబర్ ఫోర్స్) అందించే దేశంగా కాకుండా, మేధోశక్తిని (నాలెడ్జ్ పవర్) అందించే దేశంగా ప్రపంచ వేదికపై నిరూపించుకుంది.

(మిగతాలింపటి సంచికలో)

# సంస్కరణల తరుణం ఆసన్నమైంది!

భారత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు మొదలయ్యాయి. ఈ తరుణంలో, దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక సంస్కరణలపై ఈ సమావేశాలు ముఖ్యంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రపంచం ప్రస్తుతం అనేక యుద్ధాలు మరియు వాణిజ్య యుద్ధాల (టారిఫ్ వార్స్) మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి కీలక సమయంలో భారతదేశం తన పాత ఆర్థిక విధానాలను, సంప్రదాయ పద్ధతులను పక్కన పెట్టి, ధైర్యంగా కొత్త సంస్కరణల దిశగా అడుగులు వేయాలి. ఇటువంటి నిర్ణయాత్మక సంస్కరణలు ఒకప్పుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరియు పీవీ నరసింహారావు గారి హయాంలో ఎలా జరిగాయో, అదే స్థాయిలో ప్రస్తుత ప్రభుత్వం కూడా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం ఇది.

దేశంలో ఉద్యోగ కల్పన మరియు పెట్టుబడులు పెరగాలంటే, పారిశ్రామిక రంగానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించడం అత్యంత కీలకం. ముఖ్యంగా, ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తిగా నిలిచే ప్రైవేటు రంగానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రైవేటు సంస్థల వృద్ధికి అవసరమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారానే స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) పెరుగుదలకు మరియు ప్రజలకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనకు వీలవుతుంది. ఈ సమావేశాలలో, దేశీయంగా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మరియు అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించేందుకు అనువైన విధానపరమైన మార్పులు తీసుకురావాలి.విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్డీఐ) పెరగడానికి, దేశంలో వ్యాపారం చేసే సౌలభ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) మరింత మెరుగుపడాలి. అనవసరమైన నియంత్రణలు, లైసెన్సింగ్ విధానాలు వంటి వాటిని సరళతరం చేయాలి. తద్వారా, విదేశీ పెట్టుబడిదారులు భారత్లో పెట్టుబడులు పెట్టడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. అదే విధంగా, ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా, కొత్త ఆర్థిక సాధనాలపై కూడా స్పష్టమైన విధానం అవసరం. ముఖ్యంగా, క్రిప్టోకరెన్సీ వంటి అంశాలపై థాయ్లాండ్లో వలె పన్నుల భారాన్ని తగ్గించి, లేదా మినహాయింపు ఇచ్చి, యువత మరియు సాంకేతిక రంగంలో పనిచేసే వారికి సులభతరం చేయాలి.దేశం యొక్క వృద్ధిలో ప్రవాస భారతీయుల పాత్ర చాలా ముఖ్యమైనది. ఎన్నారై హోదాకు సంబంధించిన గడువును ప్రస్తుతం ఉన్న నూట ఎనభై రోజుల నుంచి తొంభై రోజులకు తగ్గించడం వల్ల, మరింత మంది భారతీయులు తమ పెట్టుబడులను మరియు జ్ఞానాన్ని దేశంలోకి తీసుకురావడానికి ప్రోత్సాహం లభిస్తుంది. ఇది విదేశీ మారక ద్రవ్యం దేశంలోకి రావడానికి కూడా దోహదపడుతుంది.ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ ధోరణులకు అనుగుణంగా, కొత్త ఆర్థిక సాధనాలపై కూడా స్పష్టమైన, సరళమైన విధానం అవసరం. ముఖ్యంగా, క్రిప్టోకరెన్సీ వంటి ఆస్తి తరగతిపై దృష్టి సారించాలి. యువత మరియు సాంకేతిక రంగంలో పనిచేసే వారి ఆసక్తిని గుర్తించి, దీనిపై పన్నుల భారాన్ని తగ్గించి, లేదా థాయ్లాండ్లో వలె పన్ను మినహాయింపులు ఇచ్చి, ఈ రంగాన్ని సులభతరం చేయాలి. ఈ శీతాకాల సమావేశాలు కేవలం రాజకీయ ఆరోపణలు లేదా చర్చలకే పరిమితం కాకుండా, నిర్ణయాలు తీసుకునే దిశగా సాగాలి. ప్రజా ప్రతినిధులు సమయాన్ని వృథా చేయకుండా, నిర్మాణాత్మక చర్చల ద్వారా ఈ కీలక సంస్కరణలను ఆమోదించాలి. ప్రపంచ ఆర్థిక అనిశ్చితిని అవకాశంగా మలచుకోవడానికి, దేశీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, మరియు అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి ఈ సమావేశాలు సరైన దిశానిర్దేశం చేయాలి. ఈ చారిత్రక బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం ద్వారానే దేశ పురోగతికి కొత్త బాటలు పడతాయి. ప్రతి శీతాకాల సమావేశాలు దేశానికి ఆర్థిక మార్గదర్శనం చేయవలసి ఉన్నా, దురదృష్టవశాత్తూ, తరచుగా కొన్ని సాధారణ లోపాలు మరియు పొరపాట్లు జరగడం వల్ల సభ సమయం వృథా అవుతోంది, దీనివల్ల దేశ ప్రగతికి అవసరమైన కీలక అంశాలు పట్టాలు తప్పుతున్నాయి. ఈ సమావేశాలు విజయవంతం కావాలంటే, ఈ లోపాలను సరిచేసుకోవడం అత్యంత ముఖ్యం.పార్లమెంట్ సమావేశాల ప్రధాన ఉద్దేశం, ప్రజల సమస్యలపై మరియు ముఖ్యమైన బిల్లులపై నిర్మాణాత్మక చర్చ జరపడం. అయితే, ప్రతి సంవత్సరం ఎక్కువ సమయం అధికార మరియు ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు మరియు అనవసరమైన నిరసనలకు వినియోగమవుతోంది. దీనివల్ల, ఆర్థిక సంస్కరణలు, మౌలిక సదుపాయాల కేటాయింపులు, మరియు కీలక విధాన నిర్ణయాలపై సమర్థవంతమైన చర్చ జరగడం లేదు. ఇటువంటి రాజకీయ పరమైన ఆరోపణలకు సమయాన్ని వృథా చేయకుండా, దేశానికి అత్యంత ముఖ్యమైన ఆర్థిక మరియు సామాజిక అంశాలపై దృష్టి సారించాలి.పార్లమెంటరీ నివేదికల ప్రకారం, ప్రతి సమావేశంలో అత్యంత విలువైన సమయం గందరగోళం, నిరసనలు, మరియు వాయిదాల వల్ల వృథా అవుతోంది. చట్టాలు మరియు బిల్లులను చర్చించడానికి, వాటిని ఆమోదించడానికి కేటాయించిన సమయం సరిపోకపోవడం వల్ల, కీలకమైన బిల్లులు తగినంత లోతైన పరిశీలన లేకుండానే ఆమోదించబడుతున్నాయి లేదా పెండింగ్లో ఉండిపోతున్నాయి. గతంలో మన్మోహన్ సింగ్ మరియు పీవీ నరసింహారావు తీసుకువచ్చినటువంటి పెద్ద ఆర్థిక సంస్కరణలు కావాలంటే, ప్రతి బిల్లుపై సావధానతతో కూడిన చర్చ జరగాలి. లోతైన విశ్లేషణ లేకుండా బిల్లులను ఆమోదించడం వల్ల, ఆ చట్టాలలో భవిష్యత్తులో సాంకేతిక లోపాలు మరియు చట్టపరమైన చిక్కులు ఏర్పడే అవకాశం ఉంటుంది.ఒక బిల్లును లోతుగా పరిశీలించడానికి, దానిపై నిపుణుల అభిప్రాయాలు తీసుకోవడానికి పార్లమెంట్లో స్థాయి సంఘాలు (స్టాండింగ్ కమిటీలు) ఉంటాయి. కానీ, ఇటీవల కాలంలో అత్యంత ముఖ్యమైన బిల్లులను కూడా ఈ కమిటీలకు అప్పగించకుండా నేరుగా సభలోనే ఆమోదించడం జరుగుతోంది. కమిటీల పరిశీలన లేకపోవడం వల్ల ఆ బిల్లులపై విస్తృతమైన విశ్లేషణ జరగదు, దీనివల్ల చట్టం యొక్క నాణ్యత దెబ్బతింటుంది. ఆర్థిక సంస్కరణలు మరియు మూలధన వ్యయానికి సంబంధించిన ప్రతిపాదనలను నిపుణుల కమిటీలకు పంపడం ద్వారా మాత్రమే వాటి యొక్క దీర్ఘకాలిక ప్రభావాలను అంచనా వేయగలం. ఈ లోపాలను సరిదిద్దుకుని, ఈ శీతాకాల సమావేశాలను నిర్ణయాత్మకంగా మరియు నిర్మాణాత్మకంగా నిర్వహించినప్పుడే, దేశం ఆశించిన అభివృద్ధిని సాధించగలుగుతుంది. రాజకీయ భేదాలు పక్కన పెట్టి, జాతీయ ప్రయోజనాలే అత్యంత ముఖ్యమైనవిగా భావించాలి.సాధారణంగా జరిగే ఇరవై రోజులతో పోలిస్తే, ఈసారి పార్లమెంట్ సమావేశాల కాలం పదిహేను రోజులకు తగ్గించడం వల్ల దేశ చట్టసభలపై మరియు విధానాల నాణ్యతపై తీవ్ర ప్రభావం పడుతుంది. పార్లమెంట్ ప్రధాన ఉద్దేశం చర్చ. కేవలం 15 రోజుల్లో, అందులోనూ నిరసనలు, వాయిదాల రూపంలో కొంత సమయం వృథా అయిన తర్వాత, కీలక ఆర్థిక సంస్కరణలు, మౌలిక సదుపాయాల వ్యయం వంటి ముఖ్యమైన అంశాలపై సమగ్రమైన, లోతైన చర్చ జరపడానికి తగిన సమయం దొరకదు. సమయం తక్కువగా ఉండటం వల్ల, అత్యంత ముఖ్యమైన బిల్లులను కూడా లోతుగా పరిశీలించి నివేదిక ఇవ్వాల్సిన స్థాయి సంఘాలకు అప్పగించకుండానే, తొందరపాటుతో ఆమోదించే పమాదం ఉంది. దీనివల్ల, చట్టాల నాణ్యత దెబ్బతింటుంది. సమావేశాల రోజులు తగ్గడం వల్ల, ప్రభుత్వాన్ని బాధ్యతగా నిలబెట్టే ముఖ్యమైన ప్రక్రియలైన క్వశ్చన్ అవర్ మరియు జీరో అవర్ లో ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం ప్రతిపక్షాలకు తక్కువగా లభిస్తుంది. దీనిని అవకాశంగా తీసుకుని ప్రభుత్వం తన బాధ్యతలను తగ్గించుకునే అవకాశం ఉంది. అలాగే, ఈ తక్కువ కాల పరిమితిలో అన్ని ముఖ్యమైన బిల్లులను పూర్తి చేయలేకపోవడం వల్ల, కొన్ని కీలక చట్టాలు పెండింగ్లో ఉండిపోయి, దేశ ఆర్థిక మరియు పాలనా సంస్కరణల వేగం తగ్గే అవకాశం ఉంది.ఈ శీతాకాల సమావేశాలలో కొన్ని కీలకమైన బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది, వీటి ఆమోదం దేశ భవిష్యత్తుపై ముఖ్యమైన ప్రభావాన్ని చూపుతుంది. వాటిలో టెలికమ్యూనికేషన్ బిల్లు ఒకటి. ఈ బిల్లు టెలికాం రంగానికి సంబంధించిన పాత చట్టాలను ఆధునీకరించి, సరికొత్త నియంత్రణ చట్రాన్ని తీసుకురానుంది. అలాగే, ముఖ్య ఎన్నికల కమిషనర్ మరియు ఇతర కమిషనర్ల నియామక ప్రక్రియను మార్చే బిల్లు రాజకీయపరంగా చాలా ప్రాధాన్యత కలిగి ఉంది. వీటితో పాటు, పోస్టాఫీసు బిల్లు మరియు దేశంలో వ్యాపారం చేసే సౌలభ్యం పెంచడానికి ఉద్దేశించిన ఆర్థిక సరళీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ తక్కువ సమయంలో, ఈ ముఖ్యమైన బిల్లులపై నాణ్యమైన చర్చ జరగడం, మరియు లోతైన పరిశీలన తర్వాతే వాటిని ఆమోదించడం అత్యంత అవసరం. లేదంటే, తొందరపాటు నిర్ణయాలు దేశానికి దీర్ఘకాలికంగా నష్టం కలిగించవచ్చు.ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాలు దేశానికి కేవలం ఒక సాధారణ ప్రక్రియ కాదు, ఇది ఆర్థిక పురోగతికి మరియు చారిత్రక సంస్కరణలకు లభించిన ఒక గొప్ప అవకాశం. సమావేశాల కాలం తగ్గడం, రాజకీయ ఆరోపణల వల్ల సమయం వృథా కావడం వంటి లోపాలను పక్కన పెట్టి, ప్రజా ప్రతినిధులు జాతీయ ప్రయోజనాలే అత్యంత ముఖ్యమైనవిగా భావించాలి. మౌలిక సదుపాయాల కల్పన, ప్రైవేటు రంగానికి ప్రోత్సాహం, మరియు విదేశీ పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక విధాన నిర్ణయాలపై దృష్టి సారించాలి. ఈ తక్కువ సమయంలోనే నిర్మాణాత్మక చర్చల ద్వారా ముఖ్యమైన బిల్లులను ఆమోదించి, దేశ ఆర్థిక వ్యవస్థకు నూతన బలాన్ని ఇవ్వాలి. ఈ సమావేశాలు నిర్ణయాత్మకంగా మరియు నిర్మాణాత్మకంగా ముగిసినప్పుడే, దేశం ఆశించిన అభివృద్ధిని సాధించి, ప్రపంచంలో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోగలుగుతుంది.

# స్వయం శిక్షణ ప్రయోగ్ ద్వారా పాడి పరిశ్రమ పురోగతి



డా. ముచ్చుకోట సురేష్ బాబు,
9989988912

గ్రామీణ పాడి విలువ గొలుసులను బలోపేతం చేయడం, కల్తీని నివారించడం, మహిళా రైతులను అసంఘటిత పాడి రైతులను సాధికారత చేయడం వైపు ఒక విప్లవాత్మక అడుగుగా, స్వయం శిక్షణ ప్రయోగ్ దేశంలోని నీటి కొరత ఉన్న ప్రాంతాలలో 100 సోలార్ ఆధారిత పాల చిల్లింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్న ప్రతిష్టాత్మక ప్రణాళికను ప్రకటించింది. ఈ ప్రాజెక్టు చిన్న మధ్యమ తరగతి రైతులకు శీతల కేంద్రాలు ఏర్పాటు చేయడం, నిల్వ సౌకర్యాన్ని అందించడానికి, అనిశ్చితమైన విద్యుత్ సరఫరిపై ఆధారపడటం తగ్గించడానికి, అలాగే శుభ్రమైన పునరుత్పాదక శక్తి వినియోగాన్ని గ్రామీణ ప్రాంతాల్లో ప్రోత్సహించడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రతి చిల్లింగ్ యూనిట్ కోసం అధిక సామర్థ్యం కలిగిన సోలార్ వ్యవస్థలను సరఫరా, ఏర్పాటు మరియు కమిషన్ చేయగల అర్హతగల తయారీదారులు మరియు వెండర్లను స్వయం శిక్షణ ప్రయోగ్ ఆహ్వానిస్తోంది. ప్రతి కేంద్రంలో 2.6 %ఖఔజూ% సోలార్ ప్యానెల్స్, 5 %ఖవాా% ఇన్వర్టర్ (డ్యూయల్ ట్రాకర్లతో), 5 కిలోవాట్స్ ఆఫ్-గ్రిడ్ పవర్ కండీషనింగ్ యూనిట్ ఉంటాయి ఇవన్నీ కేవలం 120 చదరపు అడుగుల చిన్న ప్రదేశంలో అమర్చబడతాయి. వెండర్లకు కనీసం ఐదేళ్ల అనుభవం, దృఢమైన సాంకేతిక నైపుణ్యం, నాణ్యత హామీ మరియు స్వయం శిక్షణ ప్రయోగ్ యొక్క స్థిరత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయగల సామర్థ్యం అవసరం.

**మహిళల ఆధ్వర్యంలో సామాజిక మార్పు – స్వయం శిక్షణ ప్రయోగ్ లక్ష్యం.** : 1998లో లాతూర్ భూకంపం అనంతరం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా ప్రారంభమైన స్వయం శిక్షణ ప్రయోగ్ , సంవత్సరాలకొద్దీ దేశంలోని అత్యంత ప్రభావవంతమైన మహిళా నాయకత్వ సంస్థగా ఎదిగింది. మహారాష్ట్రలోని కరువు ప్రభావిత మరాఠ్వాడ ప్రాంతాన్ని కేంద్రీకరించుకుని, ఏడు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న %ూూా% ఇప్పటివరకు 3,274 గ్రామాల్లో 30 జిల్లాలను ఆవరించి, 3.5 లక్షలకుపైగా మహిళా నాయకులను సాధికారత చేసి, 60 లక్షల మందికి పైగా ప్రజల జీవితాలను ప్రభావితం చేసింది. వాతావరణ-అనుకూల వ్యవసాయం, శుభ్రమైన శక్తి, నీరు మరియు శానిటేషన్, ఆరోగ్యం, పోషణ మరియు మహిళా వ్యాపారాభివృద్ధి %ూూా% ప్రధాన రంగాలు.

**పాడి పరిశ్రమలో సోలార్ శక్తి** పాల ఉత్పత్తి దాదాపు 2.76 కోట్ల గ్రామీణ భారతీయుల ఆదాయానికి ప్రధాన మూలం. అయితే అనిశ్చితమైన విద్యుత్, సరైన చల్లని నిల్వ అందుబాటులో లేకపోవడం వంటి సవాళ్ల కారణంగా రైతులు నష్టపోతున్నారు. చాలామంది ఖరీదైన మరియు కాలుష్యకరమైన డీజిల్ జనరేటర్లపై ఆధారపడాల్సి వస్తోంది. స్వయం శిక్షణ ప్రయోగ్ ప్రవేశపెట్టిన ఈ సోలార్ చిల్లింగ్ హబ్‌లు ఈ సమస్యలను నేరుగా పరిష్కరిస్తాయి. ప్రతి కేంద్రం సంవత్సరానికి సుమారు ఆరు టన్నుల కార్బన్ డైయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించే సామ-ర్థ్యం కలిగి ఉండటంతో పాటు నిరంతర చిల్లింగ్ సౌకర్యం, త ఆపరేటింగ్ ఖర్చులు తక్కువ, మహిళా రైతులకు మెరుగైన మార్కెట్ ప్రాప్యతను అందిస్తుంది. అంతేకాక, ఈ కార్యక్రమం మహిళల డిజిటల్ సాక్షరత వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా వారికి పాడి రంగంలోని పోటీ మార్కెట్‌లో భాగస్వామ్యం చేసే అవకాశాలను సృష్టిస్తుంది.

**అమలు మరియు బాధ్యతలు :** ఈ ప్రాజెక్టు కోసం ఎంపికైన వెండర్ 100 సోలార్ పాల చిల్లింగ్ యూనిట్లను సరఫరా చేసి, వాటిని ఏర్పాటు చేసి, పూర్తిస్థాయి ఆపరేషన్ స్థాయికి చేరవేయాలి. స్థానిక ఆపరేటర్లు మరియు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, సంపూర్ణ సాంకేతిక మాన్యువల్స్ అందించడం మరియు అన్ని పరికరాలు జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడటం వెండర్ బాధ్యత. సమయపాలనతో డెలివరీ, బహుళ ప్రదేశాల్లో ఇన్‌స్టాలేషన్ పర్యవేక్షణ, కనీసం ఐదేళ్ల వారంటీ మరియు నిర్వహణ సేవలు అందించాలి. చెల్లింపు నాలుగు దశల్లో జరుగుతుంది ఒప్పందం సంతకం సమయంలో, పరికరాల డెలివరీ సమయంలో, ఇన్‌స్టాలేషన్ పూర్తయ్యే సమయంలో, మూడు నెలల విజయవంతమైన ఆపరేషన్ తరువాత. అభిరుచి చూపిన దరఖాస్తుల ఆధారంగా ముగ్గురు వెండర్లను షార్ట్‌లిస్ట్ చేస్తారు. వీరిని సాంకేతిక నైపుణ్యం, నాణ్యత హామీ, స్థిరత్వ పద్ధతులు మరియు ఆర్థిక ప్రతిపాదనల పోటీ సామర్థ్యాల ఆధారంగా పరిశీలిస్తారు.

**భారత పాడి రంగంలో సాంకేతిక పురోగతులు :** చల్లని నిల్వ సదు-పాయాల అభివృద్ధితో పాటు, పాల నాణ్యత పరీక్షల్లో పారదర్శకత మరియు న్యాయం కల్పించే సాంకేతిక పరిష్కారాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద పాల ఉత్పత్తిదారుగా ఉన్నప్పటికీ, పాల నాణ్యతలో అసమానతలు, మాన్యువల్ కాలిబ్రేషన్ తప్పులు మరియు కొవ్వు/ ఎస్ఎన్ఎఫ్ కొలతల్లో నిర్దిష్టత లేకపోవడం వంటి సమస్యలు రైతుల ఆదాయంపై ప్రభావం చూపుతున్నాయి. చాల క్లౌడ్ బేస్డ్ సంస్థలు అభివృద్ధి చేసిన ఐఓటి ఆధారిత స్మార్ట్ మిల్క్ అనలైజర్లు ఈ సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆన్‌లైన్ కాలిబ్రేషన్, బ్లూటూత్, క్లౌడ్ కనెక్టివిటీ, భద్రతాయుత లాగ్ మేనేజ్‌మెంట్, ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ వంటి లక్షణాలతో ఇవి పాల పరామితుల కొలతలో అత్యంత నిర్దిష్టతను నిర్ధారిస్తున్నాయి. దీంతో రైతులకు న్యాయమైన చెల్లింపులు, డేటా ఆధారిత నిర్ణయాలు, విలువ ఆధారిత పాడి ఉత్పత్తుల నాణ్యతలో పెరుగుదల సాధ్యమవుతోంది.

**సుస్థిరత మరియు సమగ్ర అభివృద్ధి వైపు ముందడుగు :** స్వచ్ఛ శక్తి పరిష్కారాలను ఆధునిక డిజిటల్ పరికరాలతో కలిపిన స్వయం శిక్షణ ప్రయోగ్ కార్యక్రమం గ్రామీణ మహిళా రైతుల పాడి వ్యవస్థను పూర్తిగా మార్చగలదు. ఈ ప్రాజెక్టు ఆదాయాన్ని పెంచడం, పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గించడం మరియు పాలు విలువ గొలుసులో పారదర్శకతను పెంపొందించడం వంటి ప్రయోజనాలను అందిస్తుంది. భారత గ్రామీణ పాడి రంగానికి నాయకత్వం వహిస్తున్న వేలాది మంది మహిళల జీవితాలను మార్చే ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడానికి వినూత్న సోలార్ తయారీ సంస్థలను స్వయం శిక్షణ ప్రయోగ్ ఆహ్వానిస్తోంది.

# భారత ఆర్థిక వ్యవస్థ: గంభీరమైన సవాళ్లతో

భారతీయ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం బహుముఖ సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. కార్పొరేట్ రంగం నుండి కరెన్సీ విలువ వరకు, ఎగుమతులు నుండి ఉపాధి అవకాశాలు వరకు ప్రతి సూచిక ఆర్థిక సవాళ్లను సూచిస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత కార్పొరేట్ కంపెనీల లాభాలు 9.9 శాతానికి పడిపోయిన విధానం ఆర్థిక వ్యవస్థ పేలవమైన పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది. గత నాలుగేళ్లలో ఇదే అత్యధిక లాభాల పతనంగా నమోదైంది, ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రాథమిక బలహీనతలను బహిర్గతం చేస్తుంది. కార్పొరేట్ రంగంలోని దిగ్గజాలు కూడా సాలుసరి అమ్మకాల వృద్ధిరేటును 6.2 శాతానికి మించి పెంచుకోలేకపోవడం గమనార్హం. ఇది కేవలం చిన్న అలాగే మధ్యతరహా సంస్థల సమస్య మాత్రమే కాదు, పెద్ద సంస్థలు కూడా వృద్ధి ప్రతిస్పందనను కోల్పోతున్నాయని సూచిస్తుంది. దేశంలోని 3,035 కంపెనీలు, బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల సగటు వృద్ధి రేటు కేవలం 4.9 శాతం మాత్రమే నమోదైంది. ఇది జనాభా వృద్ధికి దగ్గరగా ఉండటం విశేషం.ఇంకా ఆందోళనకలిగించే విషయమేమిటంటే, వేతనాలపై పెట్టే ఖర్చు కేవలం 7 శాతం మాత్రమే పెరిగింది, ఇది గత నాలుగేళ్లలో అత్యల్ప పెరుగుదల. ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు కాదు, అసంఖ్యాక మంది భారతీయుల ఉపాధి అవకాశాలు, జీవన ప్రమాణాలు మరియు ఆర్థిక భద్రతను ప్రత్యక్షంగా ప్రభావితం చేసే సూచికలు. తక్కువ వేతన వృద్ధి అంటే కొనుగోలు శక్తి తగ్గుదల, ఇది ఆర్థిక వ్యవస్థపై ద్విగుణీకృత ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.రూపాయి విలువలో సంభవిస్తున్న పతనం మరో ప్రధాన ఆందోళన. గత మూడు నెలల్లో రూపాయి విలువ అత్యంత వేగంగా పడిపోయింది, ఆసియాలోనే ఏకైక కరెన్సీగా ఈ దురదృష్టకర స్థానంలో ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేస్తున్న ప్రయత్నాలు ఫలితం ఇవ్వడం లేదు. ఐడీఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ నివేదిక ప్రకారం, ఆర్బీఐ ప్రస్తుత స్థాయిలో డాలర్ల కొనుగోలు కొనసాగిస్తే, 2025 డిసెంబర్ నాటికి ఒక డాలర్ 86.5 రూపాయల స్థాయిని తాకవచ్చు. ఇది దేశ ఆర్థిక స్థిరత్వంపై గంభీరమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది.విదేశీ నిలువల స్థితి కూడా భయపెట్టేలా ఉంది. 2024 సెప్టెంబర్లో 705 బిలియన్ డాలర్లుగా ఉన్న విదేశీ మారకం విలువ 2025 మే 23 నాటికి 693 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఆర్బీఐ చెల్లింపుల స్థితి కూడా ఆశాజనకంగా లేదు – ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికి 73 బిలియన్ డాలర్ల చెల్లింపులు చేయాల్సి ఉంది. ఇది 2025 ఫిబ్రవరిలో చేసిన 88.8 బిలియన్ డాలర్ల చెల్లింపులకు తగ్గింది. ఈ తగ్గుదల ఆర్థిక కార్యకలాపాలలో మందగింపును సూచిస్తుంది.ఇఈ పరిస్థితుల్లో, కంపెనీలు తమ రోజువారీ ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి, కానీ లాభాల రేటు పతనాన్ని నిలువరించలేకపోతున్నాయి. ఇటీవలే చాలా కంపెనీలు తమ సిబ్బందిపై వేటు వేస్తున్నాయి, ఐటీ రంగంలో నియామకాలు ఆశాజనకంగా లేవు. ఈ పరిస్థితి కేవలం ఆర్థిక సూచికల పతనం మాత్రమే కాదు, సామాన్య భారతీయుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపే సంకేతం కూడా.మందగించిన ఎగుమతులు ఈ సమస్యలకు మరొక కారణం. ప్రపంచ ఆర్థిక మందగింపు, జియోపొలిటికల్ టెన్షన్లు, మరియు అంతర్జాతీయ వాణిజ్యంలో మార్పులు భారత ఎగుమతులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. ఎగుమతులు పడిపోవడం వలన నాణ్యత ఉపాధి అవకాశాలు కోల్పోతున్నాము, ఇది దేశంలోని ఆర్థిక అసమానతలను మరింత తీవ్రతరం చేస్తుంది.ఆర్థిక వ్యవస్థ మూలుగుతోందనేది ఇప్పుడు రహస్యం కాదు. మందగించిన ఎగుమతులు, కార్పొరేట్ లాభాల పతనం, రూపాయి బలహీనత, మరియు ఉపాధి అవకాశాల క్షీణత వంటి అనేక కారణాలు ఈ ఆర్థిక మాంద్యానికి దారితీస్తున్నాయి. ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ పరిస్థితిని నివారించడానికి సమగ్రమైన వ్యూహాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది.

– డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

## నిప్పాన్ పెయింట్ హరిత నిర్మాణ నూతన పరిష్కారాల ఆవిష్కారం




ఐజీబీసీ ముంబై 2025 వేదికగా నిప్పాన్ పెయింట్ ఇండియా పర్యావరణ బాధ్యతను కేంద్రంగా చేసుకుని నిర్మాణ రంగంలో స్థిరత్వాన్ని బలపరచే సస్టైనబుల్ సర్ఫేస్ ఇంజినీరింగ్ పరిష్కారాలను ఆవిష్కరించింది. సంస్థ డెకరేటివ్ వ్యాపార అధ్యక్షుడు మర్క్ టిటస్ మరియు సీఐఐ%-%ఐజీబీసీ జాతీయ ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి సి. ల విడుదల చేసిన ఈ పోర్ట్‌ఫోలియోలో కూల్‌టెక్ వేడి పరావర్తన పూతలు, జికి ఆర్ట్ కళాత్మక%-%దృఢమైన ఉపరితల ముగింపులు, ఎన్-షీల్డ్ రక్షణ ఫిల్ములు వంటి ఆధునిక సాంకేతికతలు ఉన్నాయి. ఇవి శక్తి వినియోగాన్ని తగ్గించడం, భవనం లోపలి ఉష్ణోగ్రతలను నియంత్రించడం, నివాస సౌకర్యాన్ని పెంచడం, ఉపరితలాల ఆయుష్షును పొడిగించడం వంటి ప్రయోజనాలతో ఐజీబీసీ, లీడ్, గృహ వంటి హరిత ధ్రువీకరణ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలను మరింత సహజసిద్ధంగా, చల్లగా, తెలివైన రూపంలో తీర్చిదిద్దేందుకు ఆర్కిటెక్ట్‌లు%-%డెవలపర్‌లకు మార్గం చూపుతాయని సంస్థ పేర్కొంది.

## ఎలెక్టా ఎవో అనుకూల క్యాన్సర్ థెరపీ పరికరం ఆవిష్కరణ



హైదరాబాద్‌లో ఎలెక్టా తన అత్యాధునిక ఏఐ ఆధారిత అనుకూల సిటి-లినాక్ పరికరం ఎవోను భారత మార్కెట్‌లో ప్రవేశపెట్టి క్యాన్సర్ చికిత్సలో కొత్త ప్రమాణాలను ప్రకటించింది. యూరప్‌లో ఇప్పటికే విజయవంతమైన ఈ పరికరం ఇప్పుడు భారత వైద్యులకు హై-డెఫినిషన్ ఏఐ-మెరుగుదల ఇమేజింగ్, శరీర నిర్మాణ మార్పులకు అనుగుణంగా రేడియేషన్ సర్దుబాటు చేయగల అనుకూల చికిత్సా సామర్థ్యాలను అందిస్తుంది. కోల్‌కతాలో జరిగిన ఆరోయికాన్‌లో మొదటిసారిగా ప్రదర్శించబడిన ఎవో, వైద్యులకు ప్రతి రోగికి సరిపోయే అత్యుత్తమ రేడియేషన్ థెరపీ పద్ధతిని ఎంచుకునే స్వేచ్ఛను ఇస్తుంది. టైమియా హెడ్ ఫెరాస్ అల్ హసన్ మరియు ఇండియా సబ్‌కాంటినెంట్ హెడ్ శంకర్ శేషాద్రి వ్యాఖ్యల ప్రకారం, భారతదేశంలో పెరుగుతున్న సంక్లిష్ట క్యాన్సర్ కేసులు, అధిక చికిత్స డిమాండ్‌లను ఎవో సమర్థవంతంగా తీర్చగలదు. అధిక నాణ్యత గల ఐరిస్ ఏఐ-ఇమేజింగ్, ఎలెక్టా వన్ అనుకూల సాఫ్ట్‌వేర్‌తో ఎవో మరింత ఖచ్చితమైన లక్ష్యీకరణ, వేగవంతమైన ప్రణాళిక, అధిక-వాల్యూమ్ కేంద్రాల్లో కూడా నాణ్యత తగ్గకుండా చికిత్సలను నిర్వహించేందుకు సహాయపడుతుంది. ఈ సాంకేతికత భారత రేడియోథెరపీ రంగానికి వ్యక్తిగతీకరించిన, ప్రభావవంతమైన, భవిష్యత్-సిద్ధమైన క్యాన్సర్ సంరక్షణను అందించే కీలక మైలురాయిగా నిలుస్తోంది.

## కార్తీక్ వరంగల్ యారి జామ్ సంగీత ఉత్సాహ ఆరంభం



వరంగల్‌లో జరిగిన హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా యారి జామ్ సమర్పణతో కార్తీక్ లైవ్ టూర్ అద్భుతమైన ఆరంభాన్ని చేసుకుని నగరాన్ని సంగీతంతో కదిలించింది. ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ వేడుకకు వేలాది అభిమానులు తరలి వచ్చి కార్తీక్ పాడిన 'మహాగణపతిం', 'కన్నుల బాసలు', 'ముత్యాల ధారిణి', 'నా హృదయంలో', 'అరారే అరారే' వంటి హిట్ పాటలతో ఉత్సాహంగా జతకట్టారు. తన సంగీతంతో ప్రజలు ఏకమవుతున్న దృశ్యం అత్యంత సంతృప్తి కలిగించిందని కార్తీక్ భావోద్వేగంగా తెలిపారు. సంగీతం మరియు స్నేహానికి ప్రతీకగా ఉన్న యారి జామ్‌ను ఈ సంవత్సరం 15 నగరాలకు విస్తరించి లక్షకు పైగా ప్రేక్షకులను చేరుకోవాలన్న తమ లక్ష్యాన్ని డియాజియో ఇండియా ప్రకటించింది. కార్తీక్ వేదికపై కనిపించిన ఎమోషన్, ప్రేక్షకుల స్పందన, అన్ని తరాల అభిమానుల ఏకతా కార్తీక్ సంగీతం యొక్క శాశ్వత ఆకర్షణను నిరూపించాయి. వరంగల్ తర్వాత టూర్ డిసెంబర్ 5న వైజాగ్‌కి పయనమవుతుండగా, యారి, సంగీతం, భావోద్వేగాలను జరుపుకునే ఈ ప్రయాణానికి అభిమానులను ఆహ్వానించారుబీ అన్ని షోలకు టికెట్లు బుక్‌మైషోలో లభిస్తున్నాయి.

## గ్రాన్యూల్స్ ఐఐటిహెచ్‌లో ద్వి ఉత్తమ కేంద్రాల ఆవిష్కరణ



గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ ఐఐటి టెక్నాలజీ రీసెర్చ్ పార్క్‌లో పెప్టైడ్ డెవలప్‌మెంట్ కోసం ఆసెలిస్ ఉత్తమతా కేంద్రం మరియు పార్టికల్ ఇంజినీరింగ్ కోసం గ్రాన్యూల్స్ ఉత్తమతా కేంద్రం అనే రెండు ఆధునిక పరిశోధనా కేంద్రాలను డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి, శ్రీమతి ఉమా చిగురుపాటి మరియు ఐఐటిహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి చేతులు మీదుగా ప్రారంభించింది. ఆసెలిస్ సీడీఎంఓ విభాగం ఆధ్వర్యంలో స్థాపించిన పెప్టైడ్ కేంద్రం థెరప్యూటిక్, కాస్మెటిక్ మరియు ఫార్మాస్యూటికల్ పెప్టైడ్‌ల అభివృద్ధికి అవసరమైన ప్రాథమిక నుండి తృతీయ నిర్మాణ విశ్లేషణ వరకు అధునాతన సదుపాయాలతో పనిచేసి స్విస్ ఆధారిత సెన్న్ కెమికల్స్‌తో కలిసి గ్లోబల్ పెప్టైడ్ సామర్థ్యాలను బలోపేతం చేస్తుంది. పార్టికల్ ఇంజినీరింగ్ కేంద్రం పాలిమార్ఫ్ అధ్యయనం, మెటీరియల్ సైన్స్, అమోర్ఫస్ సాలిడ్ డిస్పర్షన్స్ వంటి నూతన డ్రగ్ డెలివరీ వ్యవస్థల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లి స్వంత సాంకేతికతలు, మెరుగైన ఫార్ములేషన్ పనితీరు, నియంత్రిత మార్కెట్ల కోసం తొలి-దాఖలు అవకాశాలను సాధించే ప్రత్యేక పరిశోధనా వేదికగా నిలుస్తుంది. ఈ రెండు కేంద్రాలు గ్రాన్యూల్స్ శాస్త్రీయ సామర్థ్యాలను, సీడీఎంఓ లక్ష్యాలను మరియు భవిష్యత్ ఫార్మా ఆవిష్కరణలపై ప్రభావాన్ని మరింత పెంచుతాయని డాక్టర్ కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

## ఫ్లట్టర్-ఏఎమ్ఎఫ్ భాగస్వామ్యం పరా-క్రీడ అభివృద్ధికి దన్ను




హైదరాబాద్‌లో ఫ్లట్టర్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా (ఎఫ్ఇఐ) ఆదిత్య మీహత ఫౌండేషన్ (ఎఎమ్ఎఫ్) తో భాగస్వామ్యం ప్రకటిస్తూ, భారత పరా-క్రీడ వ్యవస్థను బలోపేతం చేయడానికి 60 లక్షల రూపాయల మద్దతు ప్రకటించింది. ఈ పెట్టుబడి శిక్షణ-రీహాబిలిటేషన్ కేంద్రం, అడాప్టివ్ జిం అప్‌గ్రేడేషన్, పోషణ, ప్రొఫెషనల్ కోచింగ్, అలాగే క్రీడాకారుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించిన అడాప్టివ్ పరికరాలు మరియు కస్టమ్ డివైస్‌ల కోసం వినియోగించబడుతుంది. ఈ కార్యక్రమాలు ఏషియన్ యూత్ పరా గేమ్స్, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు, కప్‌లు మరియు 2028 పారాలింపిక్స్ లక్ష్యంగా సిద్ధమవుతున్న 15 మంది పరా-అథ్లెట్‌లపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. పరా-అథ్లెట్‌ల పట్టుదల, ప్రతిభను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు సమాన అవకాశాలు, నాణ్యమైన శిక్షణా వాతావరణం, అడాప్టివ్ టెక్నాలజీలు ఎంతో కీలకమని ఎఫ్ఇఐ మేనేజింగ్ డైరెక్టర్ ఆశిష్ సిన్హా తెలిపారు. ఆసియాలో పరా-స్పోర్ట్స్ రీహాబిలిటేషన్‌కు అంకితమైన మొదటి సంస్థగా 2013లో స్థాపించబడిన ఎఎమ్ఎఫ్ ఇప్పటి వరకు భారతదేశానికి 450కుపైగా అంతర్జాతీయ పతకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించగా, ఈ భాగస్వామ్యం మరిన్ని ప్రతిభావంతులైన అథ్లెట్లను ఉన్నత స్థాయి పోటీలకు తీసుకెళ్లేందుకు అవసరమైన శాస్త్రీయ మద్దతు, పరికరాలు, కోచింగ్ మరియు పోషణ సదుపాయాలను మరింత బలోపేతం చేస్తుందని ఆదిత్య మీహత తెలిపారు. "దూ మోర్" సూత్రంతో కమ్యూనిటీ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న ఫ్లట్టర్‌కు ఇది ఒక కీలక ముందడుగు కాగా, 2030 నాటికి 1 కోట్ల మంది జీవితాలపై సానుకూల ప్రభావం చూపాలనే తమ గ్లోబల్ మిషన్‌లో ఈ భాగస్వామ్యం ప్రధాన పాత్ర పోషించనుంది.

# రికార్డు గరిష్ఠాల నుంచి నష్టాల్లోకి సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఉదయం జీడీపీ గణాంకాలు ఇచ్చిన ఉత్సాహంతో జీవనకాల గరిష్ఠాల వద్ద ట్రేడైన సూచీలు.. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా రూపాయి విలువ మరింత కనిష్ఠానికి చేరడం, వాణిజ్య ఒప్పందంపై ఇంకా స్పష్టత రాకపోవడం వంటివి సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. రియల్టీ, ఫార్మా, హెల్త్‌కేర్, కన్జ్యూమర్ డ్యూరబుల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ వంటి ప్రధాన స్టాక్స్ సూచీలను కిందకు లాగాయి. సెన్సెక్స్ ఉదయం 86,065.92 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,706.67) రికార్డు గరిష్ఠాల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 86,159.02 వద్ద గరిష్ఠాన్ని తాకింది. ఉదయం కాసేపు లాభాల్లో ట్రేడయిన సూచీ.. క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. 85,489.65 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 64.77 పాయింట్ల నష్టంతో 85,641.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 27.20 పాయింట్ల నష్టంతో 26,175.75 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.56గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ట్రెంట్, ఎస్‌బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్ స్టాక్స్ నష్టాల్లో ముగియగా.. టీఎంపీవీ, మారుతీ సుజుకీ, బీఈఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్



షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,257 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఘనంగా భావనారెడ్డి శిష్యుల అంతర్జాతీయ కుచిపూడి ప్రదర్శన



ఫిలడెల్ఫియాలోని వెస్ట్ చెస్టర్ ఈస్ట్ హైస్కూల్ ఆడిటోరియంలో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ కుచిపూడి డాన్స్ వార్షిక విద్యార్థి ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో కుచిపూడి నృత్య శ్రేష్ఠత, నైపుణ్యం మరియు సంప్రదాయం ప్రదర్శించబడింది. భారత కాన్సులేట్, న్యూయార్క్ నుండి హెచ్.ఈ. పీయూష్ సింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించి, స్థానిక కళా సమాజ ప్రముఖులతో పాల్గొన్నారు. ప్రసిద్ధ కుచిపూడి నృత్యకారిణి భావనారెడ్డి స్థాపించిన ఈ కేంద్రం, భారతీయ నృత్య సంప్రదాయాన్ని అంతర్జాతీయంగా విస్తరించడం లక్ష్యంగా పని చేస్తోంది.

భావనారెడ్డి గారి శిష్యులు, టెక్సాస్, కాలిఫోర్నియా, అరిజోనా, ఇల్లినాయిస్, పెన్సిల్వేనియా రాష్ట్రాల నుండి వచ్చి, గత కొన్ని సంవత్సరాలుగా ఆన్‌లైన్ శిక్షణతో రిహార్సల్ చేశారు. ఫిలడెల్ఫియాలో ఇంటెన్సివ్ రిహార్సల్స్ తర్వాత, వారు మండూక సబ్దం, జతీస్వరం, అన్నమాచార్య కీర్తన, జతికట్టు, రాజశ్రీ సబ్దం వంటి సంప్రదాయ నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించారు. భావనారెడ్డి గారి ఉపదేశ పద్ధతులు, అనుభవజ్ఞులు మరియు కొత్త విద్యార్థులను సమానంగా ప్రోత్సహించి, నృత్య సామర్థ్యాన్ని పెంచడంలో ముఖ్య పాత్ర పోషించాయి.

ఐసికెడి 2020 లో స్థాపించబడినది, సుమారు 30 సభ్యులతో, అమెరికా, బహామాస్, కెనడా, యూరోప్, యుఎఇ, భారత్‌లో విశ్వవ్యాప్తంగా కుచిపూడి ప్రోత్సహిస్తుంది. గత ఐదు సంవత్సరాల్లో ఐదు డిజిటల్ ప్రదర్శనలు మరియు నాలుగు ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించి, కుచిపూడిని అంతర్జాతీయంగా విస్తరించింది. ఈ సంవత్సరం ప్రదర్శన రికార్డు చేయబడినది మరియు 14 డిసెంబర్ 2025న యూట్యూబ్‌లో అంతర్జాతీయ ప్రేక్షకుల కోసం ప్రసారం అవుతుంది, భారతీయ నృత్య సంప్రదాయం పై ఆసక్తిని మరింత పెంపొందిస్తుంది.

# ఎస్బీఎల్ మధ్యప్రాచ్యంలో ఎన్నారై రియల్ ఎస్టేట్ సమావేశం

హైదరాబాద్ కేంద్రం గల ఎఎస్బిఎల్, తన ఎన్నారై రియల్ ఎస్టేట్ సమావేశాన్ని మధ్యప్రాచ్యంలోని మస్కత్, దోహా, అబుధాబి, దుబాయ్ లో నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా ఎన్నారై కు హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ మార్కెట్ పై స్పష్టమైన అవగాహన ఇవ్వడం, పెట్టుబడులకు సంబంధించి సరైన మార్గదర్శనం చేయడం లక్ష్యం. ఫ్యూచర్ సిటీ హైదరాబాద్ కి పెరుగుతున్న అంతర్జాతీయ డిమాండ్, మునుపటి వేగవంతమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి మరియు నిశ్చితమైన నియంత్రణ వ్యవస్థ ఎఎస్బిఎల్ ని గ్లోబల్ ఎన్నారై ఇన్వెస్టర్ల ముందుకు తీసుకువచ్చాయి.

హైదరాబాద్ ను భారతదేశంలో అత్యుత్తమ జీవననాణ్యత నగరంగా మర్సర్ ర్యాంకింగ్స్ గుర్తించిన విషయం ఎన్నారై పెట్టుబడుల నమ్మకాన్ని పెంపొందిస్తోంది. 340 కి.మీ. రీజినల్ రింగ్ రోడ్, 392 కి.మీ ఔటర్ రింగ్ రైల్, ఎస్ఆర్డిపి లాంటి భారీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో 10 మిలియన్ చదరపు అడుగుల వ్యాపారం, 1,00,000 కొత్త ఉద్యోగాల సృష్టి వంటి అంశాలు నగర ఆర్థిక మరియు రియల్ ఎస్టేట్ వృద్ధికి తోడ్పడుతున్నాయి.

ఎఎస్బిఎల్ సీఈఓ అజితేష్ కొరుపోలు వ్యక్తిగతంగా ప్రతి నగరంలో ఎన్నారైలను నేరుగా కలిసేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశాలు ఎన్నారైకు మార్కెట్ డైనమిక్స్, ప్రైసింగ్ ట్రెండ్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్-డ్రైవెన్ వృద్ధి, అద్దె రాబడులు, హైదరాబాద్లో రాబోయే ప్రాజెక్టులు వంటి అంశాల్లో



స్పష్టమైన అవగాహన కల్పించాయి. ఎఎస్బిఎల్ దృష్టిలో పారదర్శకత, కస్టమర్-ఫస్ట్ విధానం మరియు నేరుగా లీడర్షిప్ తో సంబంధం, ఎన్నారై పెట్టుబడులపై నమ్మకాన్ని మరింత బలపరుస్తుంది.

# టయోటా కిర్లోస్కర్ నవంబర్ 2025 విక్రయాలు




టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) నవంబర్ 2025 లో మొత్తం 33,752 యూనిట్లను విక్రయించింది. ఇందులో 30,085 యూనిట్లు దేశీయంగా, 3,667 యూనిట్లు ఎగుమతులుగా చేరాయి. గత సంవత్సరం అదే కాలంతో పోల్చితే 28% వృద్ధి నమోదు అయింది. పండగ సీజన్, జీఎస్టీ సవరణలు మరియు కొత్త మోడళ్ళైన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఏరో ఎడిషన్ మరియు ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్ విక్రయాలు ఈ వృద్ధికి తోడ్పడాయి.

వారిందర్ వాధ్వా, టికెఎం వైస్ ప్రెసిడెంట్, సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ ప్రకారం, డ్రమ్ టావో ప్రదర్శనలు మరియు టయోటా ఎక్స్‌పీరియెన్షియల్ మ్యూజియం (టిఇఎమ్) ప్రారంభం వినూత్నతను మరియు కస్టమర్ ఎంగేజ్‌మెంట్ ను పెంచాయి. టిఇఎమ్ బంగళూరులో నవంబర్ 23, 2025 న ప్రారంభించబడింది, ఇది జపనీస్ సాంస్కృతికతను భారతీయ తత్త్వంతో మిళితం చేసే మల్టీ-సెన్సరీ అనుభవ కేంద్రంగా రూపుదిద్దుకుంది.

డ్రమ్ టావో యొక్క 14-నగర ఇండో-జపనీస్ కల్చరల్ టూర్ దేశవ్యాప్తంగా విశేష స్పందన పొందింది. ప్రదర్శనలు చెన్నై, షిల్లాంగ్, బంగళూరు, ఢిల్లీ, కోల్‌కతా, జైపూర్ వంటి నగరాల్లో ఇప్పటికే జరిగాయి మరియు తదుపరి షోలు కోహిమా, గువాహతి, ఇండోర్, వారణాసీ, ముంబై, పూణె, చెన్నై మరియు బంగళూరులో జరుగనున్నాయి. కస్టమర్లు అధికారిక వెబ్‌సైట్ ద్వారా పూర్వాబుకింగ్ చేసుకోవచ్చు, ఇది టయోటా బ్రాండ్‌తో ప్రగాఢమైన అనుబంధాన్ని పెంపొందిస్తుంది.

# సామ్‌సంగ్ గెలాక్సీ ట్యాబ్ ఎ11+ ప్రారంభం

సామ్‌సంగ్ ఇండియా గెలాక్సీ ట్యాబ్ ఎ11+ ను విడుదల చేసింది, ఇది పని, అభ్యాసం మరియు వినోదం కోసం స్మార్టర్ అనుభవాలను అందిస్తుంది. 11 అంగుళాల డిస్‌ప్లే, మెటల్ డిజైన్, మరియు శక్తివంతమైన ఏఐ ఫీచర్లు ఈ టాబ్‌లో కలుపబడ్డాయి. ఈ డివైస్ విద్యార్థులు, సృజనాత్మకులు, కుటుంబాలు సులభంగా కనెక్ట్ అయ్యి ఉత్పాదకంగా ఉండటానికి అనుకూలంగా రూపొందించబడింది.

గెలాక్సీ ట్యాబ్ ఎ11+ గూగుల్ జెమిని ద్వారా నిజ-సమయ దృశ్య ఏఐ, శోధించడానికి సర్కిల్, మరియుగణితాన్ని పరిష్కరించండి వంటి ఆధునిక ఫీచర్లను అందిస్తుంది. వీటివల్ల వాడుకదారులు లెర్నింగ్, డిజిటల్ లోగా ఎక్స్‌ప్లోరేషన్ మరియు రోజువారీ పనులను సులభంగా నిర్వహించగలరు. శామ్సంగ్ నోట్స్ లో మాథ్ సమస్యలను దశలవారీగా పరిష్కరించగల సామర్థ్యం కూడా ఉంది. 8775 ప్రాసెసర్, 6జిబి/8జిబి ర్యామ్, 128జిబి/256జిబి నిల్వ, 2టిబి వరకు విస్తరణ, 7,040ఎంఏహెచ్ బ్యాటరీ మరియు 25 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్ తో గెలాక్సీ ట్యాబ్ ఎ11ం శక్తివంతమైన పనితీరును అందిస్తుంది. వైఫై మరియు 5జి వెరియంట్లలో లభ్యమయ్యే ఈ డివైస్ ధరలు 19,999 రూపాయల నుండి ప్రారంభమవుతున్నాయి, ఆన్‌లైన్ మరియు రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉంటాయి.

గెలాక్సీ ట్యాబ్ ఎ11+ గ్రే మరియు సిల్వర్ రంగులలో శుద్ధి చేసిన ముగింపు ఎంపికలతో సొగసైన మెటల్ డిజైన్‌లో వస్తుంది. దీని స్లిమ్ ప్రొఫైల్ - 257.1 %ఇ 168.7 ఇ% 6.9 మిమీ కొలతలు మరియు 480




గ్రా మరియు 491 గ్రా బరువు - రోజంతా సౌకర్యవంతమైన పోర్టబిలిటీని అందిస్తుంది. 5జి మరియు వై-ఫై వేరియంట్లలో అందుబాటులో ఉన్న గెలాక్సీ ట్యాబ్ ఎ11+ ఇంట్లో, కార్యాలయంలో లేదా ప్రయాణంలో ఉన్నా కనెక్ట్ అవ్వడాన్ని సులభతరం చేస్తుంది.

# షోకేడా ఆటో ఇండియా 5 లక్షల సేల్‌లు



ముంబై, డిసెంబర్ 01, 2025 - స్కోడా ఆటో ఇండియా భారతదేశంలో తన వృద్ధి ఊపును కొనసాగిస్తోంది, భారతదేశంలోకి ప్రవేశించినప్పటి నుండి అమ్ముడైన 5 లక్షల యూనిట్ల మైలురాయిని దాటింది. దాని రజతోత్సవంలో, బ్రాండ్ ఇప్పటికే అనేక నెలవారీ, త్రైమాసిక మరియు వార్షిక మైలురాళ్లను దాటింది. మరియు 2025 చివరి నెలలో, బ్రాండ్ దేశంలో 5,491 యూనిట్లను విక్రయించింది, గత సంవత్సరం ఇదే నెలతో పోలిస్తే 90% వృద్ధిని నమోదు చేసింది. వృద్ధిపై వ్యాఖ్యానిస్తూ, స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా మాట్లాడుతూ, "మా విస్తరిస్తున్న నెట్‌వర్క్, మా విలువ ఆధారిత యాజమాన్య సమర్పణలు మరియు విస్తృత ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో మా 5 లక్షల మైలురాయి అమ్మకాలకు మరియు ప్రతి నెలా మా స్థిరమైన వార్షిక అమ్మకాల వృద్ధికి ప్రధాన చోదక శక్తులుగా ఉన్నాయి. మేము మా ఉత్పత్తులతో మరియు మా కస్టమర్‌లు మరియు మా అభిమానులకు దగ్గరగా ఉండటం ద్వారా వేగాన్ని కొనసాగిస్తాము. " సెడాన్ వారసత్వం స్కోడా ఆటో భారతదేశంలో బలమైన సెడాన్ వారసత్వంతో స్థిరపడింది. 130 సంవత్సరాల ప్రపంచ వారసత్వం మరియు భారతదేశంలో 25 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆక్టేవియా బ్రాండ్‌కు బలమైన వారసత్వంగా ఉంది. బ్రాండ్ తన 25వ వార్షికోత్సవంలో సాధించిన అనేక మైలురాళ్లలో ఆక్టేవియా తిరిగి రావడం ఒకటి, ఇది భారతదేశంలోని పురాతన నేమ్‌ప్లేట్‌లలో ఒకటిగా నిలిచింది. భారతదేశానికి కేటాయించిన ప్రతి ఆక్టేవియా యూనిట్ బుకింగ్‌లు ప్రారంభమైనప్పటి నుండి 20 నిమిషాల్లోనే అమ్ముడైంది. మరియు 1.0 టిఎస్ఐ మరియు 1.5 టిఎస్ఐ రూపాల్లో స్లావియా సెడాన్‌తో, స్కోడా ఆటో ఇండియా భారతదేశంలో తన సెడాన్ వారసత్వాన్ని కొనసాగిస్తోంది. ప్రతి ఆకాంక్షకు ఒక ఎస్‌యూవీ 7.5 లక్షల నుండి రూ. 45.9 లక్షల వరకు, స్కోడా ఆటో ఇండియా దేశంలోని ప్రతి అవసరం మరియు ఆకాంక్షను తీర్చే ఎస్‌యూవీల విస్తృత పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది. 2017లో భారతదేశానికి మరియు ప్రపంచానికి మొదటిసారిగా ప్రవేశపెట్టబడిన కోడియాక్, దాని ధర వద్ద ప్రత్యేకమైన లగ్జరీ 4%ఇ%4 సమర్పణగా దాని కొత్త తరంలో కొనసాగుతోంది. భారతదేశం కోసం తయారు చేయబడిన, ప్రపంచానికి సిద్ధంగా ఉన్న ఎంక్యూబి-ఎ0ఐఎన్ ప్లాట్‌ఫామ్‌పై ఆధారపడిన మొట్టమొదటి స్కోడా వాహనం అయిన కుషాక్, లగ్జరీ, టెక్నాలజీ మరియు స్కోడా యొక్క సిగ్నేచర్ ఆన్-రోడ్ డైనమిక్స్‌ల మిశ్రమాన్ని అందిస్తుంది మరియు గ్లోబల్ ఎన్‌సిఏపి యొక్క కొత్త, కఠినమైన పరీక్షా నిబంధనల ప్రకారం వయోజన మరియు పిల్లల ప్రయాణీకులకు పూర్తి ఐదు నక్షత్రాలను సంపాదించిన భారతదేశంలో మొట్టమొదటి వాహనంగా నిలిచింది. అలాగే, భద్రతా వారసత్వాన్ని కొనసాగిస్తూ, భారత్ ఎన్‌సిఏపి యొక్క భద్రతా పరీక్షలలో వయోజన మరియు పిల్లల భద్రత కోసం పూర్తి ఐదు నక్షత్రాలను సంపాదించిన కైలాక్ ఎస్‌యూవీ ఉంది. దాని విస్తృత ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో, కస్టమర్-కేంద్రీకృత ఆఫర్‌లు మరియు ప్యాకేజీల శ్రేణి మరియు 180 నగరాల్లో 320 కంటే ఎక్కువ కస్టమర్ టచ్‌పాయింట్‌లకు విస్తరణతో, స్కోడా ఆటో ఇండియా దాని అతిపెద్ద సంవత్సరంలో వృద్ధి వైపు తన వేగాన్ని కొనసాగించడానికి సిద్ధంగా ఉంది.

## టర్కిష్ ఎయిర్‌లైన్స్ స్మార్ట్ బాగేజ్ సర్వీస్



మరే ఇతర దేశాల కంటే ఎక్కువ దేశాలకు విమానాలు నడిపే విమానయాన సంస్థ టర్కిష్ ఎయిర్‌లైన్స్, శామ్‌సంగ్‌తో భాగస్వామ్యంలోకి ప్రవేశించింది, దీని ద్వారా దాని అతిథుల ప్రయాణ సౌకర్యాన్ని పెంచే లక్ష్యంతో డిజిటల్ పరివర్తన ప్రయత్నాలలో మరో మైలురాయిని సాధించింది. డిసెంబర్ 1 నుండి, ప్రయాణీకులు స్మార్ట్ థింగ్స్ ఫైండ్ ద్వారా ఆధారితమైన స్మార్ట్ ట్యాగ్డ్ బ్యాగేజ్ సర్వీస్‌ను ఉపయోగించి తమ బ్యాగేజీని సజావుగా ట్రాక్ చేయగలరు, ఇది గెలాక్సీ స్మార్ట్‌ట్యాగ్‌తో అమర్చబడిన తప్పిపోయిన లేదా ఆలస్యమైన బ్యాగేజీని వేగంగా మరియు మరింత సమర్థవంతంగా ట్రాక్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ సహకారం ద్వారా, టర్కిష్ ఎయిర్‌లైన్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రయాణీకుల బ్యాగేజ్ ట్రాకింగ్‌లో స్మార్ట్ థింగ్స్ టెక్నాలజీలను అమలు చేయడానికి లాంచ్ ఎయిర్‌లైన్‌గా మారింది, ప్రయాణ అనుభవాన్ని పెంచడానికి ప్రయాణీకుల-ముందు మనస్తత్వంతో డిజిటల్ పరివర్తనకు జాతీయ ఫ్లాగ్ క్యారియర్ యొక్క నిబద్ధతను చూపిస్తుంది. శామ్‌సంగ్ టెక్నాలజీని ఉపయోగించి, ప్రయాణీకులు స్మార్ట్ థింగ్స్ ఫైండ్ యాప్‌లో తమ లగేజీ యొక్క ఫోటోను కూడా అప్‌లోడ్ చేయగలరు, ఇది వారి లగేజీని మరింత సులభంగా గుర్తించడంలో సహాయపడుతుంది.

## ఏషియన్ పెయింట్స్-బీసీసీఐ రంగుల క్రికెట్ భాగస్వామ్యం ప్రారంభం




భారత క్రికెట్‌కి అధికారిక కలర్ పార్ట్‌నర్‌గా బీసీసీఐతో ఏషియన్ పెయింట్స్ మూడు సంవత్సరాల భాగస్వామ్యాన్ని ప్రకటించగా, పురుషుల, మహిళల మరియు దేశీయ శ్రేణిలోని 110కు పైగా మ్యాచ్‌లను ఈ ఒప్పందం కవర్ చేస్తుంది. భారతీయ ఇళ్లలో రంగులు, భావాలు, సృజనాత్మకతను ప్రతిబింబించిన ఈ బ్రాండ్ ఇప్పుడు దేశపు అతిపెద్ద భావోద్వేగం అయిన క్రికెట్‌లో తన రంగుల ప్రపంచాన్ని విస్తరించింది. రంగులు మరియు క్రికెట్ కలిపే ప్రేరణ, వ్యక్తీకరణ భావాలతో ఈ భాగస్వామ్యం ఒక బిలియన్ హృదయాల ఏకత్వాన్ని శక్తివంతంగా ప్రతిబింబిస్తుంది. ఏషియన్ పెయింట్స్ సీఈఓ అమిత్ సింగేల్ క్రికెట్ అనేది భారతీయులున్నంత వరకు అన్నింటిని కలిపే శక్తి అని పేర్కొంటూ, రంగులు మన జీవన విధానాన్ని, భావోద్వేగాలను రూపొందించడంలో కీలకమని తెలిపారు. 'ఏషియన్ పెయింట్స్ కలర్ క్యామ్', 'కలర్ కౌంట్‌డౌన్' వంటి కొత్త ఫ్యాన్-ఎంగేజ్‌మెంట్ కార్యక్రమాలు ప్రేక్షకుల్లో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించనున్నాయి. బీసీసీఐ ప్రతినిధి దేవజిత్ సైకియా ఈ భాగస్వామ్యం అభిమానులకు కొత్త అనుభూతులను అందిస్తుందని పేర్కొన్నారు. ఎనిమిది దశాబ్దాలుగా రంగు నాయకత్వం, డిజైన్ నైపుణ్యానికి ప్రతీక అయిన ఏషియన్ పెయింట్స్ ఈ భాగస్వామ్యంతో భారతీయుల హృదయాలకు మరింత చేరువై క్రికెట్ ప్రేరేపించే కలర్, సృజనాత్మకత, ఐక్యత భావాలను సంబరించనుంది.

## ఈఎస్డిఎస్ సూపర్‌పాడ్ జీపీయూ సేవలు ఏఐ వికాస వేగం




ఈఎస్డిఎస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ లిమిటెడ్ తమ 20వ వార్షికోత్సవ వేడుకలో సావరిన్-గ్రేడ్ ఒక సేవగా జిపియును నెక్స్ట్-జెనరేషన్ జిపియు సూపర్‌పాడ్‌లుతో ప్రారంభించి, ఏఐ/ఎంఎల్, జెన్‌ఏఐ, ఎల్‌ఎల్‌ఎమ్ వర్క్‌లోడ్ల పెరుగుతున్న అవసరాలకు శక్తివంతమైన మద్దతు అందించింది. నాస్‌హిక్‌లో జరిగిన ఈ ఆవిష్కరణలో డీజీఎక్స్, హెచ్‌జీఎక్స్ బి200/బి300, జీబీ200, ఎన్వీఎల్72 వంటి ఎన్విడియా ఆర్కిటెక్చర్లు, ఎఎమ్డిఎంఐ300ఎక్స్ ప్లాట్‌ఫార్మ్‌లు వంటి అత్యాధునిక జీపీయూ వ్యవస్థలు పరిచయం చేయబడ్డాయి. ఇవి అత్యంత పెద్ద మోడళ్ల శిక్షణ, వేగవంతమైన ఇన్ఫరెన్స్, భారీ సిమ్యులేషన్ వర్క్‌లోడ్లు, క్లస్టర్ డేటా ఆపరేషన్లను అసాధారణ పనితీరుతో నిర్వహించే సామర్థ్యాన్ని అందిస్తాయి. ఎన్వీలింక్ హై-బ్యాండ్‌విడ్ కనెక్టివిటీ, యూనిఫైడ్ మెమరీ, ఇంటెలిజెంట్ స్కెడ్యూలింగ్, ఏఐ-ఆప్టిమైజ్డ్ ఆర్కెస్ట్రేషన్ వంటి లక్షణాలతో రూపొందించిన ఈ సూపర్‌పాడ్‌లు నిర్దిష్ట, స్థిర మరియు స్కేలబుల్ పనితీరును సంస్థలకు అందిస్తాయి. సంస్థలు స్వతంత్ర కంప్లయంట్ ఏఐ ఎన్విరాన్‌మెంట్‌లు, డిస్ట్రిబ్యూటెడ్ ట్రైనింగ్ లోడ్లు లేదా యుటిలిటీ తరహా జీపీయూ పవర్‌ను తక్షణమే వినియోగించుకునే అవకాశాన్ని పొందుతాయి. ఈఎస్డిఎస్ రూపొందించినసూపర్‌పాడ్ కాన్ఫిగరేటర్ సులభమైన పద్ధతిలో సంస్థలు తమ %ూ×% ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను ఖచ్చితంగా డిజైన్ చేసుకునే వీలు కల్పిస్తుంది. ఒక పరిశోధనా ల్యాబ్‌లో ఎన్వీఎల్72 ఆధారిత సూపర్‌పాడ్ ఇన్ఫ్రాతో శిక్షణ సమయం 40 రోజుల నుండి 10 రోజులకు తగ్గి, ఖర్చులు 60% తగ్గడం సంస్థ పరిష్కారాల సామర్థ్యాన్ని రుజువు చేసింది. భారతదేశంలోనే రూపుదిద్దుకున్నప్పటికీ గ్లోబల్ ప్రమాణాల పనితీరును అందించే ఈఎస్డిఎస్ 1300కు పైగా ఎంటర్‌ప్రైజులు, బిఎఫ్ఎస్ఐ, ప్రభుత్వ సంస్థలకు నమ్మకమైన, పారదర్శక, కంప్లయంట్-రెడీ, అధిక విశ్వసనీయత కలిగిన ఏఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను అందిస్తూ సంస్థల డిజిటల్ మార్పు ప్రయాణాన్ని వేగవంతం చేస్తుంది.

## ఎస్ఆర్ఎంఐఎస్టీ 500 పేటెంట్లతో ఆవిష్కరణ శిఖర గమనము

SRM INSTITUTE OF SCIENCE & TECHNOLOGY (Deemed to be University u/s 3 of UGC Act, 1956)

కట్టాంకులతూరులోని ఎస్ఆర్ఎంఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఎంఐఎస్‌టి) తన నలభై ఏళ్ల శాస్త్ర-సాంకేతిక వికాస యాత్రలో 500కు పైగా మంజూరైన పేటెంట్ల మైలురాయిని దాటుతూ, సిద్ధాంతాలను సమాజానికి ఉపయుక్తమైన పరిష్కారాలుగా మార్చే తన స్ఫూర్తిని బలంగా రుజువు చేసింది. ఇంజినీరింగ్, వైద్య%-%ఆరోగ్య శాస్త్రాలు, మేనేజ్మెంట్, వ్యవసాయం, న్యాయశాస్త్రం, సైన్స్ %ఁ% హ్యూమానిటీస్ వంటి విభిన్న రంగాల్లో ఆవిష్కరణా సంస్కృతిని పెంపొందిస్తున్న ఈ విశ్వవిద్యాలయానికి 2021లో స్థాపించిన సెంటర్ ఫర్ ఇంటెలెక్చువల్ అసెట్ ప్రొటెక్షన్ (సిఐఎపి) ప్రధాన ద్రవ్యం కాగా, ఇది పేటెంట్ ప్రక్రియను సులభతరం చేసి అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకుల ఆవిష్కరణలను ఆత్మవిశ్వాసంతో ముందుకు తీసుకెళ్లే వేదికను అందించింది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం ఫోటోకాటలిటిక్ పద్ధతి, హైబ్రిడ్ వాహనాల ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ స్విచింగ్ వ్యవస్థ, పారిశ్రామిక కంటైనర్-క్లీనింగ్ ఆటోమేషన్, దృష్టి లోపాలున్న వారికి సహాయక సాంకేతికాలు, పీసీఓఎస్ కోసం పొలిహెర్బల్ ఫార్ములేషన్ వంటి పథ్‌బ్రేకింగ్ ఆవిష్కరణలు ఎస్ఆర్ఎంఐఎస్టీ ప్రపంచ సవాళ్లను పరిష్కరించే మానవకేంద్రీకృత పరిశోధన లక్ష్యాన్ని ప్రతిఫలిస్తాయి. అగ్రశ్రేణి పరిశోధనా ప్రయోగశాలలు, సెంటర్లు, పరిశ్రమ%-%ప్రపంచ సంస్థలతో బలమైన భాగస్వామ్యాలు కలిగిన ఈ విశ్వవిద్యాలయం, క్యాంపస్‌లో పుట్టిన ఆలోచనలను సమాజంపై ప్రభావం చూపగల సాంకేతికతలుగా మార్చే శక్తివంతమైన పునాది నిర్మించింది. 500ం పేటెంట్లతో దేశ%-%ప్రపంచ స్థాయి పరిశోధనా విశ్వవిద్యాలయంగా ఎదుగుతున్న ఎస్ఆర్ఎంఐఎస్‌టి, భవిష్యత్తు శాస్త్రం, సాంకేతికత, సమాజ వికాస దిశను కొత్తగా నిర్వచిస్తోంది.

## సైగర్ బంధు ఆపరేషన్‌తో భారత్ శ్రీలంకకు అండగా



సైక్లోన్ దిత్వా కారణంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్న శ్రీలంకకు మానవతా సహాయం అందించేందుకు భారత్ నవంబర్ 28న ఆపరేషన్ సాగర్ బంధును ప్రారంభించి వేగవంతమైన సహాయక చర్యలు చేపట్టింది. ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ విక్రాంత్ ద్వారా తొలి విడతలో 4.5 టన్నుల డ్రై రేషన్, 2 టన్నుల తాజా రేషన్‌తో పాటు అవసర సరఫరాలు అందించగా, తరువాతి దశల్లోసి-130జె, ఇల్-76 విమానాల ద్వారా మొత్తం 30 టన్నులకు పైగా టెంట్‌లు, టార్పాలిన్లు, దుప్పట్లు, హైజీన్ కిట్లు, రెడీ-టు-ఈట్ ఆహారం, భీష్మం క్యూబ్స్, మెడికల్ టీమ్, 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో సెర్చ్-అండ్-రెస్క్యూ బృందాలు తరలించబడ్డాయి. ఇదే సమయంలో ఐఎన్ఎస్ విక్రాంత్‌కి చెందిన చెతక్ హెలికాప్టర్లు శ్రీలంక సిబ్బందితో కలిసి గాలిమార్గ రక్షణ చర్యలు చేపట్టాయి. కొలంబో విమానాశ్రయంలో చిక్కుకున్న భారతీయులకు భారత హైకమిషన్ ఆహారం, నీరు, అవసర సహాయం అందిస్తూ 30 నవంబర్ నుంచి తరలింపు కార్యక్రమాలను సమన్వయం చేసింది. అనంతరం ఇల్-76 ద్వారా 247 మంది తిరువనంతపురం, సి-130జె ద్వారా 76 మంది ఢిల్లీకి, చివరి విడతగా 104 మంది తిరిగి తిరువనంతపురానికి తరలించబడి, భారత్ తన పొరుగు శ్రీలంకకు సమయోచిత సహాయం, సమన్వయంతో కూడిన రక్షణ-తరలింపు ప్రయత్నాలను విజయవంతంగా పూర్తి చేసింది.



"వినడం అనేది నిశ్శబ్దమైన ప్రభావం."
- మీరా సాలేస్



"వైఫల్యం కేవలం పాండిత్యం కోసం ఒక రిహార్సల్."
- రాఫెల్ క్రేన్



"మీరు స్పష్టతను కనుగొనలేరుబీ మీరు దానిని చెక్కారు."
- హెన్రిట్టా వేల్

# ఓటమిని ఒప్పుకొనే మనసు విపక్షానికి లేదు

● చట్టసభల్లో డ్రామాలొద్దు ● పార్లమెంట్ సమావేశాలకు ముందు మాట్లాడిన ప్రధాని మోదీ
● రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి నిర్మాణాత్మక చర్చ జరపాలని వెల్లడి



న్యూఢిల్లీ : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. భేదాభిప్రాయాలన్నీ పక్కన పెట్టి పార్లమెంటు శీతాకాల సమావేశాలను విజయవంతం చేయాలని విపక్ష పార్టీలకు ఆయన పిలుపునిచ్చారు. దేశానికి ఉపయోగపడే బలమైన విధానాలు, చట్టాలు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు సహకరించాలని కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు దేశ ప్రజలను ఉద్దేశించి ఈమేరకు ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల తరహాలో ఈ సెషన్ వృధా కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతిపక్షాలకు ప్రధాని సూచించారు. నాటకాలు ఆడే అవకాశం సదా ఉంటుందని, ఎవరికైనా డ్రామాలు వేయాలని ఉంటే వేయొచ్చని మోదీ వ్యాఖ్యానించారు. కానీ పార్లమెంటులో ఆడాల్సింది డ్రామా కాదని, ఇది డెలివరీ జరగాల్సిన చోటు అని పేర్కొన్నారు. బిహార్ ఎన్నికల్లో ఓడిపోయామనే బాధలో కొన్ని పార్టీలు ఇప్పటికే చాలా విమర్శలు చేశాయని, పార్లమెంటు సెషన్‌లో వాళ్ల నినాదాలకు కాకుండా విధాన రూపకల్పనకే ప్రాధాన్యత ఉంటుందని మోదీ తేల్చి చెప్పారు.

**ఓటమిపై ఫ్రస్ట్రేషన్‌ను, గెలుపుపై అహంభావాన్ని ప్రదర్శించొద్దు :** 'దేశ ప్రజలకు ఉపయోగపడే ప్రయోజనకర చర్చకు తావు ఇచ్చేలా వ్యవహరించాలని నేను విపక్ష పార్టీలను కోరుతున్నాను. రాజకీయాల్లో నెగెటివిటీ పనిచేసే అవకాశాలు ఉంటాయి. కానీ అంతిమంగా దేశ నిర్మాణం కోసం పాజిటివ్ థింకింగ్ అవసరం. నెగెటివిటీని పక్కన పెట్టి, దేశ నిర్మాణంపై శ్రద్ధ పెట్టాలి. సరైన, సముచితమైన, సందర్భోచిత అంశాలనే పార్లమెంటు సెషన్‌లో విపక్షాలు ప్రస్తావించాలి. బిహార్ ఎన్నికల్లో ఓటమితో అలుముకున్న ఫ్రస్ట్రేషన్‌ను బయటపెట్టే యుద్ధ భూమిగానో, గెలుపుతో ఏర్పడిన అహంభావాన్ని ప్రదర్శించే వేదికగానో పార్లమెంటును మార్చొద్దు. బిహార్ ఎన్నికలు జరిగి చాలా రోజులైనా, కొన్ని పార్టీలు ఇంకా ఆ ఎఫెక్ట్ నుంచి బయటికి వచ్చినట్టు కనిపించడం లేదు' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

**'రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి, నిర్మాణాత్మక చర్చ జరపాలి' :** 'భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో అధికార, విపక్షాలు కీలక పాత్ర పోషించాలి. రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలు అందరూ రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి, నిర్మాణాత్మక చర్చ జరపాలి. వికసిత భారత్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం కొత్త ఎత్తులను చూస్తోంది. వికసిత భారత్ సాకారానికి విపక్షాలు చేయూత ఇవ్వాలి. జాతీయ స్థాయి అంశాలు, చట్టసభల ప్రధాన వ్యవహారాలు, ఆర్థిక విధానాల రూపకల్పనపై జరిగే చర్చల్లో భాగం కావాలి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**పార్లమెంటులో అంశాలను లేవనెత్తడం డ్రామా కాదు : ప్రియాంకాగాంధీ**

డ్రామాలొద్దు, డెలివరీ కావాలంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. పార్లమెంటులో వివిధ రకాల అంశాలను విపక్షాలు లేవనెత్తడం, వాటిపై చర్చలు జరపడం డ్రామా కాదని, అది ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరులో ఒక భాగమన్నారు. ప్రజలకు అవసరమైన, ప్రజలకు సంబంధించిన అంశాలపై పార్లమెంటులో చర్చించకపోవడమే ఒక డ్రామా అని ప్రియాంక కామెంట్ చేశారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్), తీవ్ర వాయు కాలుష్యం వంటి వాటిపై పార్లమెంటులో తప్పకుండా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.

ఇవన్నీ అత్యవసరంగా పార్లమెంటులో చర్చించాల్సిన అంశాలని పేర్కొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం (డిసెంబరు 1) నుంచి డిసెంబరు 19 వరకు జరుగుతాయి. సోమవారం రోజు ఎస్ఐఆర్ అంశాన్ని రాజ్యసభ, లోక్‌సభల్లో లేవనెత్తాలని విపక్ష ఇండియా కూటమి నిర్ణయించింది. దీనిపై చర్చకు పట్టుపట్టాలని తీర్మానించుకున్నాయి.

# కేరళ సీఎం పినరయి విజయన్‌కు షాక్

**ఫెమా ఉల్లంఘనల కేసులో కేరళ ముఖ్యమంత్రికి ఈడీ నోటీసులు జారీ**



తిరువనంతపురం : కేరళ సీఎం పినరయి విజయన్కు ఎదురుదెబ్బ తగిలింది. కేఐఐఎఫ్బీ మసాలా బాండ్ కేసులో పినరయి విజయన్, మాజీ ఆర్థిక మంత్రి థామస్ ఇస్సాక్, సీఎం ప్రధాన కార్యదర్శి కేఎం అబ్రహంలకు ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. రూ.466 కోట్ల ఫెమా ఉల్లంఘనల నేపథ్యంలో ఈడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారులు తెలిపారు. వ్యక్తిగత హాజరు అవసరం లేని ఈ నోటీసును విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనల ప్రకారం ఈడీ 10-12 రోజుల క్రితం జారీ చేసింది. అయితే ఈ నోటీసుకు ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రత్యక్షంగా లేదా ప్రతినిధి ద్వారా సమాధానం ఇస్తే సరిపోతుంది. మసాలా బాండ్ లావాదేవీలో విదేశీ మారక ద్రవ్య నియమాల ఉల్లంఘన జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ ఒప్పందంపై మూడేళ్ల దర్యాప్తు తర్వాత పినరయి విజయన్ సహా మరో ఇద్దరికి నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసులకు వారి స్పందన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటారు.

**రూ.2000 కోట్ల కేసులో విజయన్కు నోటీసులు :** కేరళ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్ బోర్డ్ (కేఐఐఎఫ్ బీ) అనేది కేరళ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం నిధులు సేకరించే ప్రభుత్వ సంస్థ. రాష్ట్రంలోని పెద్ద, కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి రూ. 50,000 కోట్లను సమీకరించే ప్రణాళికలో భాగంగా 2019లో తొలి మసాలా బాండ్ జారీ ద్వారా రూ. 2,150 కోట్లు సేకరించారు. ఈ షోకాజ్ నోటీసులు కేఐఐఎఫ్బీ నిధుల సేకరణ విధానంపై తీవ్ర అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. కాగా, ఈ కేసు దర్యాప్తులో ఇప్పటికే ఈడీ మాజీ ఆర్థిక మంత్రి థామస్ ఇస్సాక్కు రెండు సార్లు గతంలో నోటీసులు జారీ చేసింది.

**కుమార్తెపైనా ఈడీ కేసు :** గతంలో కేరళ సీఎం పినరయి విజయన్ కుమార్తె వీణపై ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) అక్రమ లావాదేవీల్లో ఆమె ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపణలు రావడంతో కంపెనీల చట్టం ఉల్లంఘన కింద అభియోగాలు నమోదయ్యాయి.

# సామూహిక వివాహ వేడుకలో సీఎం కొడుకు పెళ్లి

**చాలా సింపుల్‌గా చేసిన ముఖ్యమంత్రి**



రాయపూర్ : మన దేశంలో బడాబాబుల పెళ్లిళ్లు ఎంత వైభవంగా జరుగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటిది ఓ ముఖ్యమంత్రి కుమారుడు అత్యంత సాదాసీదాగా సామూహిక వివాహ వేడుకలో పెళ్లి చేసుకున్నాడు. అంతేకాదు ఎలాంటి కానుకలు, హంగూ, ఆర్భాటాలు లేకుండా ఈ తంతు ముగించాడు. ఆశ్చర్యంగా ఉందా? ఇదే నిజం. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చిన్నకుమారుడు డాక్టర్ అభిమన్యు తన చిరకాల స్నేహితురాలైన డాక్టర్ ఇషితా పటేల్ను ఆదివారం ఉజ్జయినిలో పెళ్లి చేసుకున్నారు. బాబా రామ్‌దేవ్ మంత్రాలు చదువుతుండగా, పూల దండలు మార్చుకుని, అగ్ని చుట్టూ ఏడు ప్రదక్షణలు చేసి చాలా సింపుల్గా ఈ తతంగాన్ని ముగించారు. వీరితో పాటు మరో 21 జంటలు కూడా ఇదే ముహూర్తంలో వివాహం చేసుకుని ఒక్కటయ్యారు. ఈ వివాహం ద్వారా ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ సమాజానికి ఈ గొప్ప సందేశం ఇచ్చారు. సమాజంలోని భిన్న వర్గాలకు చెందిన 21 జంటలతో సహా తన కుమారుడి వివాహం జరిపించి, సామాజిక భేదాలు ఉండకూడదనే స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఈ సామూహిక వివాహ వేడుకలను సన్వారాఖేడిలోని వాకంకర్ వంతెన సమీపంలోని గీతా కాలనీలో నిర్వహించారు. భోపాల్, ఉజ్జయిని నుంచి కళాకారులను రప్పించి, సామూహిక పెళ్లిళ్ల కోసం 5 ప్రత్యేక గోపురాలు, రెండు భారీ వేదికలను నిర్మించారు. ఆ తరువాత, ముఖ్యమంత్రి కుమారుడు అభిమన్యుతో సహా మొత్తం 21 మంది వరులు తమ వధువులను తీసుకెళ్లడానికి గుర్రాలపై ఊరేగింపుగా వెళ్లారు. ఈ ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బరాత్లో సీఎం కుటుంబ సభ్యులు, స్నేహితులతోపాటు, మిగతా 21 జంటల చుట్టాలు, స్నేహితులు కూడా ఉత్సాహం పాల్గొన్నారు. వారంతా ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, సమైక్యంగా, సంతోషంగా వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఈ సామూహిక వివాహాలను బాబా రామ్‌దేవ్, బాగా బాగేశ్వర్లు దగ్గరుండి జరిపించారు. వారు మంత్రాలు చదువుతూ వధూవరుల మెడల్లో వరమాలలు వేయించారు. హోమగుండం చుట్టూ వారిచేత ఏడు అడుగులు వేయించారు. సాధారణంగా ధనవంతుల ఇళ్లల్లో చేసే పెళ్లిళ్లకు రకరకాల వంటకాలు చేస్తూ ఉంటారు. కానీ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ స్వయంగా నిర్వహించిన ఈ సామూహిక వివాహ వేడుకలో కొన్ని కీలక మార్పులు చేశారు. పెళ్లి విందులో కేవలం 3 రకాల తీపి పదార్థాలు (స్వీట్స్), రెండు రకాల కూరలు, సబ్జీ-పూరీ, దాల్-రోటీ, అన్నం ఏర్పాటు చేశారు. దీని ద్వారా సామాన్యులు చేసే పెళ్లి వేడుకల్లో ఆహారం, ధనం వృథాను నివారించాలనే మంచి సందేశాన్ని ఇచ్చారు. ఈ వివాహ వేడుకలకు 8 రాష్ట్రాల గవర్నర్లు, 11 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రముఖ రాజకీయ నేతలు, వీవీఐపీ, వీఐపీలు, 25 మంది సాధువులు హాజరయ్యారు. వారు నూతన జంటలను ఆశీర్వదించారు. ఈ వేడుకలో వధూవరులకు చెందిన 42 కుటుంబాలతో పాటు, దాదాపు 30వేల మంది అతిథులు పాల్గొన్నారు. ఈ సామూహిక వివాహ వేడుకలో మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, వధూవరులు అతిథుల నుంచి ఎలాంటి కానుకలు తీసుకోలేదు. అయితే ఈ వివాహ వేడుక జరిపించిన ముఖ్యమంత్రి కుటుంబం మాత్రం నూతన జంటలకు అవసరమైన అన్ని వస్తువులను కానుకగా ఇచ్చింది. మరోవైపు అఖిల భారత అఖార పరిషత్, మానసాదేవి ట్రస్ట్, హరిద్వార్ అధ్యక్షుడు, జునా అఖార ప్రధాన పోషకులు కలిసి ఒక్కొక్క కొత్త జంటలకు ఒక్క లక్ష రూపాయలు చొప్పున ఇస్తామని ప్రకటించారు.

# తొలిరోజే వాయిదాల పర్వం

**సర్‌పై చర్చకు ప్రతిపక్షాల డిమాండ్**



న్యూఢిల్లీ : పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. 15 రోజుల పాటు సాగనున్న ఈ సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి. దేశ చరిత్రలోనే ఈ అతితక్కువ సమయం కొనసాగిన శీతాకాల సమావేశాలుగా ఇవి నిలవనున్నాయి. ప్రధాని మోదీ ప్రభుత్వం 13 బిల్లులను ఆమోదం కోసం జాబితా చేసింది. వీటిలో ఒకటి ఆర్డినెన్స్ స్థానంలో ఉండగా రెండింటిని లోక్‌సభ కమిటీ ఆమోదించింది. ఈసారి సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటులో చర్చించాలని మెజార్టీ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. దిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, దిల్లీలో వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఎస్ఐఆర్పై చర్చ చేపట్టాల్సిందేనని తృణమూల్ కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల తొలిరోజే లోక్ సభలో వాయిదాల పర్వం మొదలైంది. ఉదయం సభ ప్రారంభంకాగానే ఇటీవల మృతిచెందిన ఐదుగురు మాజీ ఎంపీలకు నివాళులు అర్పించారు. తర్వాత దేశానికి పురస్కారాలు తెచ్చిన మహిళ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. విపక్షాల ఆందోళన మధ్యే మణిపుర్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. విపక్షాల నిరసనలు కొనసాగడంతో సభను స్పీకర్ మంగళవారానికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఎస్ఐఆర్పై చర్చ పెట్టాలని విపక్షాలు నిరసనలు తెలిపాయి. ఎస్ఐఆర్పై చర్చ పెట్టేందుకు తాము సిద్ధమేనని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. కానీ, తక్షణమే చర్చ పెట్టడం సరికాదన్నారు. చర్చ పెట్టేందుకు తగిన సమయం ఉంటుందని అంతవరకు ఆగాలని విపక్షాలను కోరారు. ఐనప్పటికీ విపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించగా రాజ్యసభ సైతం మంగళవారానికి వాయిదా పడింది.

# డిజిటల్ అరెస్ట్ మోసాలపై సీబీఐ దర్యాప్తు

**సీబీఐకి అప్పగించేలా అనుమతి ఇవ్వాలంటూ అన్ని రాష్ట్రాలకు సుప్రీం సూచన**




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా జరుగుతున్న డిజిటల్ అరెస్ట్ మోసాలపై ముందుగా దర్యాప్తు చేపట్టాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)ను ఆదేశించింది సుప్రీంకోర్టు. ఇందుకు సంబంధించిన కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించేలా అనుమతి ఇవ్వాలంటూ బంగాల్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ సహా అన్ని రాష్ట్రాలకు సూచించింది. దీంతో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు నోటీసులు జారీ చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్యా బాగ్చీతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. హరియాణాలో వృద్ధ దంపతులు డిజిటల్ అరెస్ట్ బారిన పడిన ఘటనను సుమోటోగా స్వీకరించిన సుప్రీం, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు దీని బారిన అధికంగా పడుతున్నారని అభిప్రాయపడింది.

**'ఏఐ, మెషీన్ లర్నింగ్ లాంటి సాంకేతికతను ఎందుకు వినియోగించట్లేదు'**

సైబర్ మోసాలకు ఉపయోగించిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడంలో ఏఐ, మెషీన్ లర్నింగ్ లాంటి సాంకేతికతను ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ జోక్యం చేసుకుని వివరాలు అందించాలని, డిజిటల్ అరెస్ట్ కేసుల్లో సీబీఐ దర్యాప్తునకు సహకారం అందించాలని ఆదేశించింది. పౌరులను మోసం చేయడంలో సహకారం అందించిన బ్యాంక్ అధికారులను గుర్తించాలని సీబీఐకి చెప్పింది. ఆఫ్షోర్ ట్యాక్సులు ఉన్న దేశాల్లో ఉంటూ మోసాలకు పాల్పడున్న నేరస్థులను పట్టుకునేందుకు ఇంటర్పోల్ సాయం తీసుకోవాలని సీబీఐకి సూచించింది.

**సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశాలు**

సైబర్ మోసాలకు వాడే అవకాశం ఉన్నందున ఒక వ్యక్తికి అనేక సిమ్లు కేటాయించకుండా టెలికాం ఆపరేటర్లు ఆదేశాలు ఇవ్వాలని టెలికాం మంత్రిత్వ శాఖను అదేశించింది. ఆన్లైన్ మోసాలను అడ్డుకునేందుకు సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెప్పింది. దీనిపై కేంద్ర హోం, టెలికాం, ఆర్థిక సహా పలు శాఖల స్పందన తెలియజేయాలంటూ సొలిసిటర్ జనరల్ను ఆదేశించింది. ప్రజలను మోసం చేసే ఖాతాలను ఫ్రీజ్ చేసేలా సీబీఐ సహా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని పోలీసు దర్యాప్తు సంస్థలకు స్వేచ్ఛ ఇవ్వాలని అభిప్రాయపడింది.

**డిజిటల్ అరెస్ట్ అంటే? :** ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలు మరింత అధునాతనంగా మారిపోతున్నాయి. దీనికి 'డిజిటల్ అరెస్ట్' పేరుతో చేసే మోసమే ఒక ప్రధాన ఉదాహరణ. ఇందులో మోసగాళ్లు చట్టాన్ని అమలు చేసే అధికారులుగా నటిస్తూ, ఇక్కడ వ్యక్తులకు వాట్సాప్/స్కైప్ వంటి ప్లాట్‌ఫాంల ద్వారా ఫోన్ కాల్ చేస్తారు. సీబీఐ, ఆదాయపన్ను అధికారులు లేదా కస్టమ్స్ ఏజెంట్ల వలె చెలామణి అయ్యే మోసగాళ్లు ఇక్కడ వ్యక్తులకు ఫోన్ చేసి బెదిరింపులకు దిగుతారు. మీరు లేదా మీ కుటుంబ సభ్యుల్లో ఒకరు మనీలాండరింగ్, పన్ను ఎగవేత లేదా మాదకద్రవ్యాలు/మానవ అక్రమ రవాణా వంటి తీవ్రమైన నేరంలో పాలుపంచుకున్నారంటూ లేదా ఇందులో మీ పేరు/అడ్రస్ ఉందంటూ చెబుతారు. మీ ఆధార్ కార్డు/పాన్ ద్వారా అక్రమ లావాదేవీలు జరిగాయని నేర అభియోగిస్తారు. ఈ కేసులో డిజిటల్ అరెస్ట్ అయ్యారంటూ బెదిరిస్తూ, వ్యక్తిగత బ్యాంకు సమాచారం లేదా పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తారు.

## ప్రతిభావంతులైన భారతీయులతో అమెరికాకు ప్రయోజనం

**హెచ్-1బీ వీసాదారులపై కీలక వ్యాఖ్యలు చేసిన ఎలాన్ మస్క్**



వాషింగ్టన్ : దశాబ్దాలుగా ప్రతిభావంతులైన భారతీయులను నియమించుకుని అమెరికా అపారమైన ప్రయోజనాలను పొందిందని టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ అన్నారు. మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెల్ల, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ వంటి భారతీయులు అమెరికా ఆర్థిక పురోగతికి గణనీయమైన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే హేచ్-1బీ వీసాల దుర్వినియోగం కారణంగా అమెరికాలోని చాలా మందిలో వలసల వ్యతిరేక భావన ఏర్పడిందని మస్క్ చెప్పారు. బహిరంగ సరిహద్దులు హానికరం. అవి నేరస్థులను కూడా అమెరికాలోకి ప్రవేశించడానికి అనుమతిస్తాయి. వలసల కట్టడికి సరిహద్దుల వద్ద నియంత్రణ కచ్చితంగా పాటించాలి. లేకుంటే హాస్యాస్పదంగా ఉంటుంది' అని ఎలాన్ మస్క్ పేర్కొన్నారు.

**ప్రతిభావంతుల కొరత ఉంది : మస్క్**

ప్రతిభావంతులైన వలసదారులు స్థానికంగా జన్మించిన పౌరుల నుంచి ఉద్యోగాలు తీసుకుంటున్నారనే ఆందోళనలను ఎలాన్ మస్క్ ప్రస్తావించారు. ' నా అనుభవం ప్రకారం ప్రతిభావంతుల కొరత ఎప్పుడూ ఉంది. కొన్ని కష్టమైన లక్ష్యాల కోసం ప్రతిభావంతుల నియామకం తప్పనిసరి. మా కంపెనీలు అయిన టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ (ట్విటర్) ప్రతిభావంతులను తీసుకోవడానికి చూస్తాయి. వారికి సగటు కంటే ఎక్కువ జీతాలు అందుకుంటారు' అని ఎలాన్ మస్క్ తెలిపారు.

**'నా జీవిత భాగస్వామికి భారతీయ మూలాలు' :** కొన్ని ఔట్‌సోర్సింగ్ కంపెనీలు హెచ్-1బీ వీసాల వ్యవస్థను దెబ్బతీశాయని ఎలాన్ మస్క్ అన్నారు. ఈ వ్యవస్థను అరికట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. అయితే హెచ్-1బీ వీసాలను ఆపేయాలని తాను పేర్కొనలేదని వివరించారు. ఇన్పుట్ కంటే అవుట్పుట్ను విలువైనదిగా చేయడం పైనే దృష్టి పెట్టాలని అన్నారు. ఇక తన జీవిత భాగస్వామికి భారత మూలాలు ఉన్నాయని అని ఎలాన్ మస్క్ గుర్తు చేశారు. అంతేకాకుండా తన కుమారుడి పేరులో శేఖర్ ఉందని తెలిపారు. నోబెల్ గ్రహీత సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్లోని శేఖర్ గుర్తుగా పెట్టినట్లు పేర్కొన్నారు.

# అధికార, విపక్షాలకు సమాన అవకాశం కల్పించాలి



న్యూఢిల్లీ : రాజ్యసభ ఛైర్మన్గా అధికార, విపక్షాలకు సమాన అవకాశం కల్పించాలన్నారు రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే. ప్రతిపక్షాల తరపున రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, సభలో కార్యకలాపాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాల సహకారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, రాజ్యసభలో చేసిన ప్రసంగాన్ని గుర్తుచేశారు ఖర్గే. రాజ్యసభ ఛైర్మన్‌గా తొలిసారి కార్యకలాపాలను ఆరంభించిన ఆయనకు సభ సభ్యులు స్వాగతం పలికారు."రాజ్యసభ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మీకు నా తరపున, ప్రతిపక్షాల తరపున హృదపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. రాజ్యసభ కస్టోడియన్‌గా ప్రభుత్వం, ప్రతిపక్షం రెండింటికి సమానంగా వ్యవహరించాలి. మీరు రెండు పక్షాలను సమానంగా చూస్తారని మీము విశ్వాసంతో ఉన్నాం. మీరు నిష్పాక్షికంగా ఉంటారని, ప్రతిపక్షాన్ని, ట్రెజరీ బెంచీలను సమానంగా చూస్తారనే నమ్మకం మాకు ఉంది."రాజ్యసభలో ప్రతిపక్ష నేత ఎమల్లికార్జున ఖర్గే, అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంట్ వేదికగా ప్రజాసమస్యలపై చర్చించడానికి బదులు మరోసారి నాటకీయ ప్రసంగం చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. "సమస్యలపై చర్చించకుండా ప్రజల దృష్టిని మరల్చేందుకు బీజేపీ చేస్తున్న డ్రామాను ఆపేయాలి. సాధారణ పౌరులు నిరోద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలతో ఇబ్బందులు పడుతున్నారు. పార్లమెంట్లో మణిపుర్ సమస్య లెవనెత్తినప్పుడు అందరూ మౌనంగా ఉన్నారు. అవిశ్వాస తీర్మానం పెట్టాక దానిపై చర్చించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ వల్ల పనిఒత్తిడి పెరిగి అనేక మంది బీఎల్ఓలను ప్రాణాలను కోల్పోతున్నారు.

**ప్రతిపక్షాల తరపున రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఖర్గే**

ప్రతిపక్షాల ఓట్ చోరీపైనా పోరాడాతున్నాయి. ఈ అంశంపైన పార్లమెంట్లో చర్చించేవరకు నిరంతరం పోరాడుతాం. " అని ఖర్గే అన్నారు. తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుంది : ప్రియాంక మరోవైపు చట్టసభల్లో డ్రామాలొద్దని, టిప్స్ ఇస్తానంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విసిరిన వ్యంగ్యాస్త్రాలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా స్పందించారు. సమావేశాల్లో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), దిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ఆమె మోదీని ప్రశ్నించారు.

"ఎన్నికల నిర్వహణలో అవకతవకలు, ఎస్ఐఆర్, కాలుష్యం వంటివి తీవ్రమైన అంశాలు. వాటిపైన చర్చిద్దాం. ఈ అంశాలపై చర్చ లేకపోతే పార్లమెంట్ దేనికి? వాటి గురించి మాట్లాడటమేమీ డ్రామా కాదు. ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అంటే" అని ప్రధాని మోదీ విమర్శలకు ప్రియాంక గాంధీ సమాధానం ఇచ్చారు.

**డ్రామాలొద్దు టిప్స్ ఇస్తా రండి: విపక్షాలకు మోదీ చురకలు**

అంతకుముందు శీతకాల సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంటు ఆవరణలో మీడియాతో మాట్లాడిన ప్రధాని ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలు తమ ఓటమి నిరాశను వెల్లగక్కడానికి పార్లమెంటును ఉపయోగించుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. సభా సమయాల్లో డ్రామాలు వద్దని, చట్టసభల్లో చర్చలు తప్పనిసరని హితవు పలికారు. దేశాభివృద్ధి కోసం విపక్షాలు ప్రభుత్వంతో కలిసి రావాలని మోదీ సూచించారు. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట, దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలని వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రధాని మోదీ విపక్షాలకు చురకలంటించారు. దేశ ప్రగతి కోసం పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు జరగాలన్నారు. పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ఆరోపించారు. తాము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తనట్లు ప్రధాని చెప్పారు. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు.

# బైడెన్, హారిస్ అమెరికాను మోసం చేశారు

● ఆ దేశాల నుంచి సుదీర్ఘకాలం వలసలు నిలిపివేస్తున్నా ● బైడెన్ పాలనను తీవ్రంగా విమర్శించిన డొనాల్డ్ ట్రంప్



వాషింగ్టన్ : వైట్హౌస్ సమీపంలో జరిగిన కాల్పుల ఘటనతో వలసలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్ని దేశాల నుంచి సుదీర్ఘకాలం వలసలు ఆపేస్తున్నట్లు వెల్లడించారు. అమెరికాకు ఇప్పటికే చాలా సమస్యలు ఉన్నాయని, ఇక మరిన్ని వలసలు అవసరం లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ విషయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైటడన్ పాలను తీవ్రంగా విమర్శించారు. జో బైడెన్, మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ దేశాన్ని మోసం చేశారని విమర్శించారు.'కాల్పులకు పాల్పడిన అఫ్గాన్ పౌరుడు లాంటి వారు దేశంలో ఉన్నారు. సోమాలియన్లు వంటి అనేక మంది కూడా ఉన్నారు. వాళ్లు ఎవరూ దేశంలో ఉండకూడదు. వారిలో చాలా మంది మంది పనికిరాని వారు. అందుకే వాళు అవసరం లేదు. ఆ దేశాలకు ప్రభుత్వం లేదు(సోమాలియా వంటి దేశాలకు ఉద్దేశించి). సైన్యం లేదు, పోలీసులు కూడా లేరు. ఒకరినొకరు చంపుకునే దేశాలు. అలాంటి వారు అమెరికాకు వచ్చి మా దేశాన్ని ఎలా నడపాలో చెప్పడం మేము కోరుకోము. అలాగే 19 కంటే ఎక్కువ దేశాలు ఈ పరిమితుల్లోకి రావచ్చని ఆయన సూచించారు. అవి మంచి దేశాలు కావు, నేరాలతో నిండిన దేశాలు. మాకు అలాంటి వారి అవసరం లేదు' అని ట్రంప్ అన్నారు.

**తనిఖీలు చేయకుండా దేశంలోకి అనుమతించారు : ట్రంప్**

ఇక బైడెన్ ప్రభుత్వమే దేశాన్ని చెడగొట్టిందని ట్రంప్ ఆరోపించారు. తనిఖీలు లేని, పూర్తిగా తనిఖీ చేయని వలసదారులను దేశంలోకి అనుమతించి దేశాన్ని మోసం చేశారని తన సొంత సోషల్ మీడియా ట్రూత్లో పోస్ట్ చేశారు.

**"ఆమె మరణానికి బాధ్యత బైడెన్ ప్రభుత్వానిదే' :** బైడెన్ ప్రభుత్వం అనేక అత్యంత ప్రమాదకర దేశాల నుంచి వచ్చిన వ్యక్తులను సరైన దర్యాప్తు లేకుండా అమెరికాలోకి అనుమతించిందని హోంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్ (డీహెచ్ఎస్) ఆరోపించింది. నేషనల్ గార్డ్పై దాడి చేసిన వ్యక్తి ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికాలో ఉండకూడదని డీహెచ్ఎస్ కార్యదర్శి క్రిస్టి నోయెమ్ పేర్కొంది. ఆ వ్యక్తి అమెరికాలోకి రావడానికి అప్లికేషన్ పెట్టింది బైడెన్ ప్రభుత్వ కాలంలోనే అని తెలిపారు. సారా మరణానికి బాధ్యత పూర్తిగా బైడెన్ ప్రభుత్వానిదేని చెప్పారు.

బైడెన్ ప్రభుత్వం అతడితో పాటు మరెంతో మందిని దేశంలోకి అనుమతించడం దేశానికే చేసిన హాని లాంటిదనే అని అన్నారు. వలసదారులను తనిఖీ చేయడానికి ట్రంప్ పరిపాలన విస్తృతమైన చర్యలను అమలు చేసింది. వారి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, కమ్యూనికేషన్‌లను పరిశీలించింది. ఇలా ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదు. బైడెన్ ప్రభుత్వం పేర్లు, కొద్ది డేటా పాయింట్లు మాత్రమే చూసింది. అందుకే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి.

# నేషనల్ హెరాల్డ్ కేసులో

**సోనియా, రాహుల్‌పై క్రిమినల్ కుట్ర కేసు..**




న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ కీలక పరిణామంతో ప్రస్తుత రాజకీయాల్లో ఎలాంటి పరిస్థితులు నెలకొంటాయో అని తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి క్రిమినల్ కుట్ర అభియోగాలు నమోదు చేశారు. మరో ఆరుగురిపైనా ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈడీ ఫిర్యాదు ఆధారంగా అక్టోబర్ 3న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తాజా ఎఫ్ఐఆర్ లో శ్యామ్ పిత్రోడా, మరో ముగ్గురు వ్యక్తులు సహా అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్, యంగ్ ఇండియన్, డొటెక్స్ మర్చండైజ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే 3 కంపెనీల పేర్లు ఉన్నాయి. నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను ప్రచురించే మాతృసంస్థ ఏజెఎల్ ను మోసపూరితంగా స్వాధీనం చేసుకోవడానికి క్రిమినల్ కుట్ర జరిగిందనే ఆరోపణలతో ఎఫ్ఐఆర్ నమోదైంది. కోల్‌కతాలో ఉన్నట్లు ఆరోపిస్తున్న డొటెక్స్ మర్చండైజ్ అనే షెల్ కంపెనీ నుంచి యంగ్ ఇండియన్ అనే కంపెనీకి కోటి రూపాయలు చెల్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

సూర్య
విజయవాడ, మంగళవారం 2 డిసెంబర్ 2025



ఓవెన్ స్ట్రాటస్ -
"ఊహ అనేది అవకాశం యొక్క మొదటి చిత్తుప్రతి."



జునిపర్ రెన్ -
"విశ్రాంతి అంటే తిరోగమనం కాదుబీ అది బలపరచడం."



ఎలియాస్ రోవాన్ -
"మనం కలిసి భవిష్యత్తును నిర్మిస్తాముఒకే నిర్ణయం మరియు ఒకేసారి రెండు స్థిరమైన చేతులు."

# పడమటి ఆంజనేయస్వామిని దర్శనం చేసుకున్న సీఎం, మంత్రులు

- ఆలయ చరిత్రను వారికి వివరించిన ఆలయ పూజారులు
- కొన్ని దశాబ్దాలుగా మాటలకే మక్తల్ అభివృద్ధి పరిమితమైందన్న మంత్రి వాకిటి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నారాయణపేట జిల్లా మక్తల్ పడమటి ఆంజనేయ స్వామిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శనం చేశారు. సీఎంతో పాటు మంత్రులు వాకిటి శ్రీహరి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, షాద్‌నగర్ ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఏ ఆలయంలోనైనా భక్తులను గర్భగుడిలోకి అనుమతించరు. కానీ మక్తల్‌లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలోకి భక్తులు వెళ్లడమే కాదు మూలమూర్తి విగ్రహం చుట్టూ ప్రదక్షిణలు కూడా చేస్తా రని ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి వివరించారు. ఈ ఆలయంలో గర్భగుడికి పై కప్పు ఉండదు. స్వామి విగ్రహం కూడా పడమర వైపు తిరిగి ఉంటుంది. ఇతర ఆలయాలకు భిన్నంగా మక్తల్‌లోని పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఈ ప్రత్యేకతలన్నీ కనిపిస్తాయి. కాగా, శ్రద్ధగా పూజించేవారికి శని దోషాలను పోగొట్టే స్వామిగా పూజలు అందుకుంటున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లాకు 65 కిలోమీటర్ల దూరంలో కృష్ణానదీ తీరంలోని మక్తల్ ప్రాంతంలో ఉండే ఈ ఆలయంలోని స్వామిని జాంబవంతుడే స్వయంగా ప్రతిష్ఠించాడని అంటారు. సాధారణంగా హనుమంతుడి ఆలయాల్లో స్వామి విగ్రహాలు తూర్పు, ఉత్తరం, దక్షిణంవైపు తిరిగి భక్తులకు దర్శనమిస్తుంటాయి. కానీ ఇక్కడ స్వామి పశ్చిమ దిక్కును చూస్తూ, ఓ పక్కకు ఒరిగి భక్తులకు దర్శనమివ్వడం విశేషం. అంతేకాదు, ఈ ప్రాంగణంలోని గర్భగుడికి పైకప్పు ఉండదని ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. పైగా గర్భగుడిలో పైకప్పు లేకపోవడానికీ ఓ కథ ఉంది. ఇక్కడ గర్భగుడిలోని పైకప్పును ఉదయం నుంచీ సాయంత్రంలోగా నిర్మించాలనేది నియమమనీ%ౌ% రెండుసార్లు అలా ప్రయత్నించినా పైకప్పు కూలిపోయిందనీ.. దాంతో దాన్ని అలాగే వదిలేశారనీ చెబుతారు స్థానికులు. గర్భగుడిలో సైతం భక్తులు ప్రదక్షిణలు చేసే అవకాశం ఉన్న ఆలయం కూడా ఇదొక్కటే కావం విశేషం. త్రేతాయుగంలో జాంబవంతుడు ఇక్కడ స్వామి విగ్రహాన్ని స్వయంగా ప్రతిష్ఠించాడని పురాణాలు చెబుతున్నాయి. అదే విధంగా సీతాదేవి జాడ వెదుకుతూ వచ్చిన హనుమంతుడు ఈ ప్రాంతంలో సేదతీరాడనీ.. అలా ఇక్కడ స్వామివారి విగ్రహం వెలసిందనీ అంటారు. స్వామి విగ్రహం ఓ పక్కకు ఒరిగి ఉండటానికీ ఓ కథ ప్రచారంలో ఉంది. ఒకప్పుడు స్వామిని పూజించే అర్చకుడు పొట్టిగా ఉండేవాడట. దాంతో రోజూ స్వామికి సరిగ్గా పూజ చేయలేక ఇబ్బంది పడేవాడట. ఆ అసంతృప్తితో అర్చకుడు ఓ రోజు విగ్రహం తన చేతికి అందితే కానీ పూజ చేయకూడదని నిర్ణయించుకుని అదే విషయాన్ని స్వామికి విన్నవించుకున్నాడట. కాసేపటికి స్వామి విగ్రహం పూజారికి అందేలా కాస్త పక్కకు ఒరిగిందట. అప్పటినుంచీ విగ్రహం ఒకవైపు వాలినట్లుగా ఉండిపోయిందని అంటారు. ఈ స్వామిని 41 రోజులపాటు భక్తితో పూజిస్తే కోరికలు తీరుస్తాడనీ, శనిదోషాలనూ నివారిస్తాడనీ అంటారు. ఆంజనేయుడికి సింధూర లేపనం అంటే ఇష్టమనీ.. మనసులో ఏదయినా అనుకుని సింధూరాన్ని స్వామికి అర్పిస్తే సంతానం, యశస్సు, విద్య.. ఇలా ఏది అనుకున్నా ప్రసాదిస్తాడనీ చెబుతారు. మార్గశిర మాసంలో త్రయోదశి నుంచి బహుళ విదియ వరకూ స్వామి వారికి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. మార్గశిర పౌర్ణమి రోజున రథోత్సవం, ఉట్టికొట్టే కార్యక్రమాలను తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన భక్తులూ వస్తారు. అదేవిధంగా ఉగాది, శ్రీరామనవమి, హనుమజ్జయంతి, అక్షయ తృతీయ రోజుల్లోనూ వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వివరించారు.

కొన్ని దశాబ్దాలుగా మాటలకే మక్తల్ అభివృద్ధి పరిమితం

ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఏ, మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా మాటలకే మక్తల్ అభివృద్ధి పరిమితం అయ్యిందన్నారు. ప్రాజెక్టులు కట్టాలని ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలని ఎన్ని రాస్తారోకోలు చేసిన ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. పక్కనే కృష్ణమ్మ పారుతున్న వ్యవసాయానికి నీళ్లు లేక విలవిలలాడే పరిస్థితి ఇక్కడ ఉండేదన్నారు. మక్తల్ నుండి వేరే రాష్ట్రాలకు వలసపోయే పరిస్థితి ఇక్కడ ఉండేదని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కానీ మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతానికి నీరందించాలంటే నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంతో సాధ్యం అవుతుందని ఆలోచించి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అప్పుడు నేను ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్ళి మక్తల్ నుండి నది ప్రవహిస్తుంది కాబట్టి ఈ ప్రాజెక్ట్ పేరు మక్తల్ - నారాయణపేట - కొడంగల్ పేరు పెట్టాలనగానే ఒక్క నిమిషం ఆలోచించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మక్తల్ - నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంగా పేరు మార్చారన్నారు. మక్తల్,నారాయణపేట,కొడంగల్ ప్రాంతాలకు 5వేల కోట్లతో లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చిన దైవం,అపరభగీరథుడు, మరో సర్ అర్థన్ కాటన్, మరో రాజశేఖర్ రెడ్డి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రమేనని వాకిటి శ్రీహరి గుర్తు చేశారు. ఊహించని విధంగా ఇంత త్వరితగతిన ఈ ప్రాంత అభివృద్ధికి,ప్రాజెక్ట్ పూర్తి చేసి లక్ష ఎకరాలకు నీళ్ళు ఇచ్చేందుకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నానన్నారు. అంతేకాకుండా దామోదర రాజనర్సింహ గారు 50కోట్ల రూపాయలతో మక్తల్ నియోజకవర్గానికి హాస్పిటల్ మంజూరు వారికి కూడ ధన్యవాదములు తెలియజేస్తున్నానని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

# ములుగు జిల్లా ఇన్చార్జిగా డాక్టర్ నరేష్ కొరడాల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి ములుగు జిల్లా బిజెపి ఇన్చార్జిగా డాక్టర్ నరేష్ కొరడాల నియమితులయ్యారు. సోమ వారం భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జిగా నియమితులైన డాక్టర్ కొరడాల నరేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కొరడాల నరేష్ ములుగు జిల్లా ఇన్చార్జిగా నియామకం చేసిన సందర్భంగా శేర్లింగంపల్లి కి సంబంధించిన పలువురు రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళా మోర్చా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నరేష్ గారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినేపల్లి సాయికుమార్ డాక్టర్ కొరడాల నరేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లంగటి నరేందర్ రెడ్డి గారు,బిజెపి రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయి కుమార్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కేశవ్ గారు, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శులు దుర్గాప్రసాద్ గారు మరియు మణి భూషణ్ గారు, జిల్లా కోశాధికారి కృష్ణంరాజు, సీనియర్ నాయకులు వీరయ్య చారి, నర్సింగరావు, నవీన్ గౌడ్, గోపాల్ రావు శేషయ్య, హైదర్ నగర్ డివిజన్ అధ్యక్షులు జి.అరుణ్ కుమార్, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు వంశి రెడ్డి, కూకట్పల్లి పార్ట్ వన్ డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్, మహిళా మోర్చా నాయకురాలు సంధ్య, రజిని, పార్ట్ వన్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మురళి కృష్ణ పటేల్, యువ మోర్చా అధ్యక్షులు రవికుమార్ యాదవ్, అవినాష్ పటేల్, యశ్వంత్, గిరీష్, వివేకానంద నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు రిపన్ రాజు, కొట్టే వేణు, రాజు శేర్లింగంపల్లికి సంబంధించిన నాయకులందరూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మంత్రి పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలి

- ఎల్లమ్మ గూడెంకు చెందిన లక్ష్మీ యాదవ్, యాదగిరి యాదవ్‌కి ప్రభుత్వ రక్షణ కల్పించాలి
- యాదగిరి యాదవ్ కుటుంబానికి న్యాయం చేయాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై చర్యలు తీసుకోవాలని బిసి జన సభ,యాదవ సంఘాల ఆధ్వర్యంలో 5న చలో ఎల్లమ్మగూడం
- కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రి వర్గం నుండి తొలగొంచడం కోసం 10న చలో గన్ పార్క్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది
- బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బిసి జన సభ,బిసి సంఘాలు మరియు యాదవ్ సంఘాలు,ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. మీడియాను ఉద్దేశించి రాజారాం యాదవ్ మాట్లాడుతూ 29న ఉదయం 9గంటల సమయంలో నల్లగొండ జిల్లా ఎల్లమ్మగూడం వాస్తవ్యులు అయిన మామిడి యాదగిరి యాదవ్‌ను నకిరేకల్‌లో కిడ్నాప్ చేసి...కారులో రోజంతా తిప్పుతూ ఓఆర్ఆర్ సమీపంలో ఉన్న దట్టమైన అడువులలోకి తీసుకెళ్లి బట్టలు తీపించి నగ్నంగా ఉంచి చిత్రహింసలకు గురి చేస్తు,మద్యపానంలో మూత్రం కలిపి తాపిస్తూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వ్యతిరేకంగా సర్పంచ్‌గా నామినేషన్ వేసే ధైర్యం మీకెక్కడిది అంటూ....అరే గొల్ల కుక్క అనుకుంటూ కులం పేరుతో దూశించడమే కాక నామినేషన్ దాఖలు చేస్తే గతంలో విజయ్ రెడ్డిని హత్య చేసినట్టగానే హత్య చేస్తామని కత్తులతో భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా హత్యాయత్నం చేయడం జరిగింది.ఇంత జరిగిన ఇంతవరకు నిందులపై కేసు నమోదు చేయకపోగ బాధితునికి న్యాయం చేయాల్సిన పోలీసులే కేసు వెనక్కు తీసుకోవలని భాదితున్ని బెదిరిస్తూన్నారని రాజారాం యాదవ్ వాపోయారు.గతంలోను చెరుకు సుధాకర్, పున్నా కైలాష్ నేతపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇటువంటి దాడుల దోరణికే పాల్పడ్డారని.....బిసి సమాజం మొత్తం ఏకమై కోమటిరెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు సుధాకర్ మాట్లాడుతూ గతంలోనూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అణగారిన వర్గాలపై ఇటువంటి దాడుల దోరణే కొనసాగించారన్నారు.నల్లగొండ జిల్లాలో వెనుకబడిన కులాలు రాజకీయంగా ఎదగడం కోమటిరెడ్డి సహించలేక పోతున్నారని..గతంలోను తనపై ఇటువంటి దాడికే పాల్పడారని అన్నారు.కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇటువంటి ధోరణి మార్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో బిసిలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. యాదవ హక్కులు పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ మాట్లాడుతూ యావత్ తెలంగాణ బిసి సమాజం బాధితులకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా రెడ్డీల అహంకార ధోరణికి యాదవులు తిరగబడి,వారిని రాజకీయంగా బొందపెట్టాలన్నారు. ఈ మీడియా సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ జాతియ కార్యదర్శి రమేష్ యాదవ్, బిసి సంఘాల జెఎసి అధ్యక్షుడు వోరగంటి వెంకటేష్ గౌడ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్దర్శి లొడంగి గోవర్దన్ యాదవ్ బిసి కుల సంఘాల అధ్యక్షుడు,కాటం నర్సింహ యాదవ్,బేరి రామచంద్రయ్య యాదవ్,కొమ్మనబోయిన సైదులు,వీరబోయిన లింగయ్య,కదారి రమేష్,నూకల మధు,శ్రీధర్, రమేష్ బలిజ ,వినోద్ యాదవ్ తథితరలు పాల్గొన్నారు.

## యువతలో నాయకత్వ లక్షణాలు,ఫిట్‌నెస్‌పై
# అవగాహన పెంపొందించే దిశలో ఉండాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: లోధా అపార్ట్మెంట్ దగ్గర క్రికెట్ గ్రౌండ్‌లో జనసేన నాయకుల యాక్టివ్ ఫిట్నెస్ టెస్ట్ ఆటవిడుపు కార్యక్రమాన్ని జనసేన నాయకులు పోలేబోయిన శ్రీనివాస్ నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ లకు ముఖ్య అతిథిగా పాల్గొన జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన నాయకులకు ఇలాంటి ఆటవిడుపు కార్యక్రమాలు టీమ్ వర్క్, టీమ్ స్పిరిట్, బాడీ యాక్టివిటీస్ కి, మేనేజ్‌మెంట్, డిసిప్లిన్ మరియు నాయకత్వ లక్షణాలను మరింతగా అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. యువతలో ఫిట్నెస్‌పై అవగాహన పెంచే దిశగా జనసేన నాయకులు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అభివృద్ధి, పర్యావరణం రెండూ చేతులు కలిపి ముందుకు సాగాలి

- నేడు ప్రపంచం మొత్తం పర్యావరణహితానికి పాటుపడుతుంది
- మన దేశం ఆ దిశగా మరింత ముందుకు పోవాల్సిన అవసరం ఉంది
- పర్యావరణానికి జరిగిన నష్టం ప్రకృతి ప్రకోపంలో కనిపిస్తోంది
- జాతీయస్థాయి " కోల్ మైనింగ్, పర్యావరణ సుస్థిరత " వర్క్ షాప్‌లో కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ ఛైర్మన్ ఇందర్ పాల్ సింగ్ మాథారు
- అనేక పర్యావరణ చర్యలతో సింగరేణి ముందడుగు
- సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పర్యావరణం, అభివృద్ధి రెండూ కలిసి నడిచినప్పుడే సుస్థిర కోల్ మైనింగ్, ప్రగతి సాధ్యమవుతాయని, అభివృద్ధి కోసం పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేయడం ఇక కుదరదని కేంద్ర పర్యావరణ అటవీ శాఖ ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ ఛైర్మన్ ఇందర్ పాల్ సింగ్ మాథారు అన్నారు . హైదరాబాద్ లో సోమవారం సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన " కోల్ మైనింగ్, పర్యావరణ సుస్థిరత"అనే అంశంపై జరిగిన జాతీయస్థాయి వర్క్ షాప్ లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాయని ఈ విషయంలో మనం కొంత వెనుకబడి ఉన్నామన్నారు. మానవాళి పర్యావరణకు నష్టం కలిగిస్తున్న నేపథ్యంలో ప్రకృతి ప్రకోపిస్తోందని, అది వరదలు భూకంపాలు , ధ్రువ ప్రాంతంలో మంచు కరగడం, హిమాలయాలు కరిగిపోవడం వంటి చర్యలు మనకు కనిపిస్తోందన్నారు. కనుక పర్యావరణకు ఎక్కువ ప్రాధాన్యతని ఇస్తూ మైనింగ్ నిర్వహించటం ఎలా? అనే అంశం పైన ఈ వర్క్ షాప్ లో మేధావులు మంచి నిర్ణయాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ మెంబర్ సెక్రటరీ సుందర్ రామనాథన్ మాట్లాడుతూ పర్యావరణహితంగా కొంత మైనింగ్లో మార్పులు వచ్చినప్పటికీ ఇవి మరింతగా పెరగాలని సూచించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ మొదటి నుంచి కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ దిశా నిర్దేశంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటూ మైనింగ్ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇవి కాక తాము పర్యావరణ హితంగా ఓవర్ బర్డెన్ నుండి ఇసుక తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, వాతావరణ కాలుష్యం జరగకుండా మిస్ట్ స్ప్రేయింగ్, డ్రై ఫాగ్ డస్ట్ సప్రెషన్ పద్ధతులు అవలంబిస్తున్నామని వివరించారు. సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లను, గ్రీన్ హైడ్రోజన్, జియోథర్మల్ ఎనర్జీ వంటి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులో వెలువడే ఫ్లూ గ్యాస్ నుండి కార్బన్ డయాక్సైడ్ ను వేరుపరిచి మిథనాలును తయారు చేసే ప్లాంట్ ను ప్రయోగాత్మకంగా చేపట్టామని, ఇవి కాక భూగర్భ జలాల పెంపుదలకు నీటి బిందువు జలసింధువు అనే కార్యక్రమం ద్వారా 62 కొత్త చెరువుల నిర్మాణం చేపట్టామని, 45 చెరువుల్లో పూడిక తీశామని వివరించారు. పర్యావరణ, జీవావరణ సమతుల్యత దెబ్బ తినకుండా మైనింగ్ రంగంలో ముందుకు పోవడానికి సింగరేణి సంస్థ సదా సంసిద్ధంగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా పలు బొగ్గు కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు, పర్యావరణ శాస్త్రవేత్తలు లలిత్ కపూర్, డాక్టర్ ఉమేశ్ జగన్నాథరావు కహలేకర్, డాక్టర్ సంతోష్ కుమార్ హంపన్నవార్, ఎస్.చంద్రశేఖర్, కె.బి.బిశ్వాస్, ప్రొఫెసర్ శ్యామ్ శంకర్ సింగ్, డాక్టర్ వినోద్ అగర్వాల్, మహిపాల్ సింగ్, డాక్టర్ రాజేశ్ ప్రసాద్ రస్తోగి, తరుణ్ కత్తుల, ఎన్.జ్యోతి కుమార్, కె.లక్ష్మా పాల్గొన్నారు.

## ఆక్రమణదారులకు హెచ్చరిక...
# అక్రమ నిర్మాణాల కూల్చివేత

ప్రభుత్వ భూములను అక్రమించిన అక్రమంగా నిర్మాణాలు నేలమట్టం...



అమీన్ పూర్ మేజర్ న్యూస్.... అమీన్ పూర్ మండల పరిధిలో ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తే సహించేది లేదు అని, తహసిల్దార్ వై.వెంకటేష్ హెచ్చరించారు.సోమవారం సుల్తాన్పూర్ పరిధిలోని భూధాన్ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను పూర్తిగా నేలమట్టం చేశారు. కిష్టారెడ్డిపేట్ పరిధిలోని సర్వే నంబర్ 164 ,673 ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలను తాసిల్దార్ స్వయంగా పర్యవేక్షించి కూల్చివేశారు.ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన విక్రయం జరిపిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం రెవెన్యూ శాఖ నిరంతరం పర్యవేక్షణలో ఉందని అన్నారు.

ఈ కూల్చివేత కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టుల పనులను వెంటనే ప్రారంభించాలి

- పనులు చేపట్టకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం
- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడగొడితేనే రెండు పంటలకు రైతుబంధు వస్తుంది
- మాజీ మంత్రి హరీష్ రావు



సంగారెడ్డి/నారాయణఖేడ్ మేజర్ న్యూస్....బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టు ను పనులను వెంటనే ప్రారంభించాలని పనులు చేపట్టకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు ఆదివారం నారాయణఖేడ్ వచ్చిన సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బసవేశ్వర ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టుల కోసం బిఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు కాళేశ్వరం నీళ్లను బసవేశ్వర ప్రాజెక్టు ద్వారా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఇవ్వాలని కేసీఆర్ బసవేశ్వర ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారని సంగమేశ్వర ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారో ఉత్తంకుమార్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు నారాయణఖేడ్ నియోజకవర్గం వెళ్తే రెండు లారీల సోయాబిన్ కొంటె అందులో 60 క్వింటోళ్లను వాపస్ పంపించారని నారాయణఖేడ్ లో అయిన రాష్ట్రంలో అయినా మక్కలు సోయాబీన్ పంటను కొని నెలరోజులు అయిపోయిందని మక్కా సోయాబీన్ కు ఇప్పటిదాకా ప్రభుత్వం ఒక్క రూపాయి విడుదల చేయలేదన్నారు పంట కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారనీ 48 రోజులు అయిపోయిన ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రైతులకు చెల్లించలేదనీ అన్నారు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ని ఒడగొడుతేనే రెండు పంటలకు రైతుబంధు వస్తుందని 11 సార్లు రైతుబంధు ఇచ్చింది కెసిఆర్ కాదా అన్నారు కరోనా వంటి కష్టకాలంలో కూడా రైతులకు రైతుబంధు ఇచ్చింది కెసిఆర్ ప్రభుత్వమని తెలిపారు 70 లక్షల ఎకరాలకు రైతుబంధు ఒకటేసారి ఇస్తామని ప్రభుత్వం అంటున్నదని కేవలం వారికి మాత్రమే రైతు బంధిస్తారా ఇది ఎక్కడ న్యాయం అన్నారు ఏ సంగీలో కోటి 46 లక్షల మందికి ఇస్తావా లేదా సగం మందికి ఎగ్ కొడతావా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఒక విధానం లేద కెసిఆర్ దేశంలో మొట్టమొదటిసారి రైతుబంధు పథకానీ అన్నారు రైతులందరికీ రైతుబంధు సంవత్సరానికి రెండుసార్లు ఇచ్చాడని కాంగ్రెస్ పార్టీని సర్పంచ్ ఎన్నికల్లో ఓడ కొట్టాలి లేకపోతే రైతు బంధు పోతుందని పేర్కొన్నారు దేశంలో పత్తి దిగుబడి చాలా తగ్గిపోయింది పత్తి రైతులను ఆదుకోవాలని అన్నారు బిఆర్ఎస్ అందరికి భరోసా ఇచ్చిందని కాంగ్రెస్ అవినీతికి భరోసా ఇచ్చిందని అన్నారు రేవంత్ రెడ్డి చీరలు కేవలం డ్వాక్రా మహిళలకు మాత్రమే చేస్తున్నాడు అని కేవలం ఓట్లు ఉన్నాయని ఊర్లలో చీరలు పంచుతున్నారు నా,ఖేడ్ మున్సిపాలిటీలో ఓట్లు లేవాని చీరలు పంచడం లేదని కేసీఆర్ పండుగకు చీరలు ఇస్తే రేవంత్ రెడ్డి ఓట్లకు చీరలు ఇస్తున్నారూ నారాయణఖేడ్ లో బిఆర్ఎస్ హయాంలో రోజు మంచినీళ్లు వచ్చేది ఇప్పుడు ఎందుకు రావడం లేదని 100 కోట్ల రూపాయలను తండాలకు కెసిఆర్ ప్రభుత్వం విడుదల చేసింది ఆ డబ్బులు రేవంత్ రెడ్డి ఇవ్వడం లేదూ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోహిత్ ఖాన్ రాష్ట్ర గిద్దంగుల మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్ సంజీవరావు పాటిల్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ మాజీ విఎంసి వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్ నాయకులు అభిషేక్ షెత్కర్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పదవికి వేలంపాట..
# రూ.73 లక్షలకు ఏకగ్రీవం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా 11 మంది నామినేషన్లు వేశారు. ఆ తర్వాత గ్రామంలోని కనకదుర్గ ఆలయ నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం ఏకగ్రీవం చేయాలని నిర్ణయించి సర్పంచ్ పదవిని వేలంపాట పాడారు. రూ.73 లక్షలకు వేలంపాటలో మహమ్మద్ సమీనా ఖాసీం అనే అభ్యర్థి పదవి దక్కించుకున్నారు.దీనికి అంగీకరిస్తూ నామినేషన్ విత్ డ్రా చేసుకుంటామని ఒప్పంద పత్రంపై సంతకం చేసిన మిగతా అభ్యర్థులు.దీంతో బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం. అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# అన్ని భాషల సాహితీ గ్రంథాలకు దక్కని అరుదైన ఘనత కేవలం భగవద్గీతకే దక్కింది

నమో వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరిక సురేష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రపంచంలోని అన్ని భాషల సాహితీ గ్రంథాలకు దక్కని అరుదైన ఘనత కేవలం భగవద్గీతకు మాత్రమే దక్కిందని నమో వందే గోమాతరం నేషనల్? ప్రెసిడెంట్? పెరిక సురేష్? అన్నారు. సోమవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్? స్వామి ఆధ్వర్యంలో స్టాచ్యూ ఆఫ్? ఇక్వాలిటీలో జరిగిన భగవద్గీత పారాయనానికి సురేష్? హాజరైయ్యారు. ఈ సందర్భంగా సురేష్? మాట్లాడుతూ ఒక గ్రంథానికి జయంతి నిర్వహించటం కేవలం భగవద్గీతకే చెల్లిందన్నారు. యావత్ మానవజాతి బాధల్ని పోగొట్టే శక్తి కేవలం భగవద్గీతకు మాత్రమే ఉందన్నారు. అందుకే భగవద్గీతకు మాత్రమే జయంతి చేయటం ఆచారంగా ఏర్పడిందన్నారు.

భగవంతుడితో సమానంగా భగవద్గీత పూజను అందుకున్నదని పేర్కొన్నారు. హిందువులందరూ గీతాసారాన్ని అనుసరించాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్? స్వామి ఆశీస్సులు అందుకున్నారు.

# బాచుపల్లి వాసవి అర్బన్ ప్లాట్‌ల నిర్మాణం సకాలంలో పూర్తి చేస్తాం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బాచుపల్లి నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వాసవి అర్బన్ అపార్ట్మెంట్ సకాలంలో పూర్తి చేస్తామని ఆ సంస్థ డైరెక్టర్ అభిషేక్ చందా స్పష్టం చేశారు. కొందరు కొనుగోలుదారులు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన నేపథ్యంలో ఆయన సోమవారం నాడు హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో వాస్తవ విషయాలను వెల్లడించారు. కోవిడ్ 19 ప్రభావాలు, కొన్ని బ్లాక్‌లపై కొనసాగిన దీర్ఘకాల న్యాయపరమైన కేసుల వల్ల ఆలస్యం జరిగిందని, ఈ క్రమంలో తాము ప్రత్యేకంగా తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ రెరాను సంప్రదించి బ్లాకుల వారీగా కొంత సమయం తీసుకున్నామన్నారు. బ్లాక్ 4,7,10 ఏప్రిల్ 2026 వరకు ఉండగా, జూలై 2026 వరకు, బ్లాక్ 5,6,11 జూన్ 2026 వరకు పూర్తి చేయాల్సి ఉండగా, జూలై 2026 వరకు, బ్లాక్ 1,2 జూలై 2026 వరకు ఉండగా, ఆగస్టు 2026 వరకు, బ్లాక్ 3,12 అక్టోబర్ 2026 వరకు పూర్తి చేయాల్సి ఉండగా, నవంబర్ 2026 వరకు బ్లాక్ 9 డిసెంబర్ 2026 వరకు పూర్తి చేయాల్సి ఉండగా, ఫిబ్రవరి 2027 వరుకు, బ్లాక్ 8 డిసెంబర్ 2027 వరకు ఉండగా ఫిబ్రవరి 2028 వరకు పూర్తి చేస్తామని అనుమతులు తీసుకున్నామని వెల్లడించారు. కొన్ని కారణాల వల్ల కొంత ఆలస్యం అవుతున్న నేపథ్యంలో డబ్బులు కట్టిన వారికి ఇళ్లు చేతికి ఇచ్చే వరకు ప్రతి నెలా 7 వేల అపరాథ రుసుముగా కూడా చెల్లిస్తామని హామీ ఇస్తున్నామని డైరెక్టర్ అభిషేక్ చందా స్పష్టం చేశారు.

## శభాష్.. శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్
# తెలంగాణలో మొదటి స్థానం

తెలంగాణ బ్యూరోప్రతినిధి : దేశవ్యాప్తంగా మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఎంపిక చేసిన ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్పేట్ పోలీస్ స్టేషన్ ఏడో స్థానాన్ని, తెలంగాణలో మొదటి స్థానాన్ని సాధించింది. పోలీస్ స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణ, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులకు సమయానుకూల పరిష్కారం చూపించడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంది. అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, గార్డెనింగ్, ఉత్తమ పని, సిబ్బంది నైపుణ్యం వంటి అంశాలు కూడా పరిశీలనలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసే ఈ ప్రక్రియలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన శామీర్పేట్ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో అగ్రస్థానాన్ని, దేశంలో ప్రతిష్టాత్మకమైన ఏడో ర్యాంకును సాధించడం విశేషం. ఈ సందర్భంగా మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ మేడ్చల్ పురుషోత్తం, ఏసీపీ మేడ్చల్ బాలగంగిరెడ్డి, శామీర్పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్‌తో పాటు సిబ్బందిని అభినందించారు.




# తెలంగాణ రైజింగ్ 2047

**ఫోర్త్ సిటీ దిశగా దూసుకెళ్తున్న తెలంగాణ**
**ప్రపంచ పర్యాటకులు పెట్టుబడులు పెట్టే అవకాశం**
**భవిష్యత్తులో దేశంలోనే కీలక ప్రాంతం కాబోతున్న ఫోర్త్ సిటీ**

**తెలంగాణ రైజింగ్-2047.. భవిష్యత్ కోసం పారదర్శక పాలసీలు తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర రాజధానిగా ఫోర్త్ సిటీ కేంద్రంగా రైజింగ్ 2047 కాబోతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీకి శ్రీ కారం చుడుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని రానున్న 25 ఏళ్లలో దేశంలోనే అగ్రస్థానానికి తీసుకువెళ్లేలా సమగ్ర విధానంతో ముందుకు సాగాలని సీఎం స్పష్ట ఆదేశాలు జారీ చేశారు. ఈ విజన్ డాక్యుమెంట్ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్య, మౌలిక వసతుల అభివృద్ధికి మార్గదర్శకంగా ఉండనుందని ప్రభుత్వం భావిస్తోంది.ఔటర్ రింగురోడ్డు ఔట్సైడ్ కొత్తగా రీజినల్ రింగురోడ్డు రాబోతోంది. 360 కి.మీతో మరో మణిహారంగా మార్చుకోబోతున్నాం. గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు బుల్లెట్ ట్రైన్ వేయడానికి అనుమతి తెచ్చాం. హైదరాబాద్, బెంగళూరు మధ్య కనెక్టివిటీ పెంచాలి. వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్ పోర్ట్‌లు తీసుకురానున్నట్లు ప్రకటించారు.**



సీఎం రేవంత్ మాట్లాడుతూ స్ట్రాటజీలో భాగంగా తెలంగాణను మూడు విభాగాలుగా తీసుకున్నాం. కాలుష్య రహిత నగరంగా మార్చాలంటే దీన్ని క్యూర్ చేయాల్సిందే. ఔటర్ లోపల నాలుగు విభాగాలు ఉండేవి, దాంతో గందరగోళం ఏర్పడింది. అందుకే ఈ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్గా గుర్తించాం. కోర్ అర్బన్ రీజియన్ను ఒక విభాగంగా తీసుకున్నాం అని సీఎం రేవంత్ అన్నారు.సమీక్ష సమావేశంలో తెలంగాణ రైజింగ్ పాలసీ డాక్యుమెంట్తో పాటు.. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై కూడా సీఎం చర్చించారు. ఈ సమ్మిట్ తెలంగాణకు ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించే వేదికగా నిలవాలని, అందువల్ల ప్రతి శాఖ పూర్తి స్థాయిలో సమర్పణతో పనిచేయాలని సీఎం ఆదేశించారు.ఈ విజన్ డాక్యుమెంట్ను మరింత బలంగా రూపొందించేందుకు రాష్ట్ర మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తమ తమ శాఖల పరిధిలోని ప్రతి అంశాన్ని పూర్తిస్థాయిలో చర్చించి, లోతుగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. కేవలం సిద్ధాంత స్థాయిలో కాకుండా, అమలుకు అనువైన కార్యాచరణ ప్రణాళికతో నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ప్రతి శాఖ తమకు బాధ్యతగా ఉన్న రంగానికి సంబంధించిన ప్రస్తుత స్థితిగతులు, భవిష్యత్ అవసరాలు, సమస్యలు, అవకాశాలు, పెట్టుబడుల అవసరం, ఉద్యోగ సృష్టి అవకాశాలు వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఈ విధంగా సిద్ధం చేసిన నివేదికలను ఈ నెల 2వ తేదీ రాత్రి నాటికి తప్పనిసరిగా సమర్పించాలని ప్రభుత్వం గడువు నిర్దేశించింది.అనంతరం 3వ, 4వ తేదీల్లో అన్ని శాఖల నుంచి వచ్చిన నివేదికలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సీఎస్), స్పెషల్ సీఎస్లు, ముఖ్యమంత్రి కార్యాలయ (సీఎంవో) ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలిస్తారు. అవసరమైన మార్పులు, చేర్పులు, సూచనలు అందులో చేర్చి విజన్ డాక్యుమెంట్ తుది ప్రతిని సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఎలాంటి లోపాలు లేకుండా, భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధికి పటిష్టమైన పునాదిగా నిలిచేలా ఈ డాక్యుమెంట్ రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు.ఈ నెల 6వ తేదీ సాయంత్రం వరకు తెలంగాణ రైజింగ్ విజన్%-%2047 డాక్యుమెంట్ ..సంపూర్ణంగా సిద్ధం కావాలని సీఎం స్పష్టమైన గడువు విధించారు. ఇది కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాకుండా, తెలంగాణ భవిష్యత్తును నిర్దేశించే కీలక పత్రం కావడంతో నిర్లక్ష్యానికి చోటు ఉండకూడదని సీఎం హెచ్చరించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల విషయంలో కూడా సీఎం కీలక సూచనలు చేశారు. ఈ సదస్సు నిర్వహణలో అన్ని శాఖల మధ్య పూర్తి స్థాయి సమన్వయం ఉండాలని, ఎక్కడా సమాచార లోపాలు, ఆలస్యాలు జరగకూడదని ఆదేశించారు. పరిశ్రమలు, ఐటీ, వ్యవసాయం, మౌలిక వసతులు, విద్య, వైద్యం, పర్యాటకం వంటి కీలక రంగాలకు సంబంధించిన శాఖలు పరస్పరం సమన్వయంగా పనిచేసి గ్లోబల్ సమ్మిట్ను విజయవంతం చేయాలని సూచించారు.కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ హైదరాబాద్ ఓఆర్ఆర్ అంతర్భాగంలో ఉన్న ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించాం. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, జీహెచ్ఎంసీ వంటి 4 రకాల పాలన సాగుతుండేది. ఈ మహానగరం ఎదుర్కొంటున్న రకరకాల ఇబ్బందులు, కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఈ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా గుర్తించాం. ప్రధానంగా పారిశ్రామిక కాలుష్యం, మూసీ, పురాతన వాహనాలు, వాయు కాలుష్యం వంటి వాటిని తగ్గించడం ద్వారా నెట్ జీరో నగరంగా మార్చాలని ప్యూర్ గా నిర్దేశించాం.దేశంలో మెట్రోపాలిటన్ నగరాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. అలాంటి సంక్షోభాలను హైదరాబాద్ నగరానికి ఎదురుకాకుండా ఉండేందుకు 2170 చదరపు కి.మీ కోర్ అర్బన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టర్గా గుర్తిస్తున్నాం. కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలను బయటకి తరలిస్తున్నాం. వరద సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా తీర్చిదిద్దుతాం. అలాగే కోర్ అర్బన్ రీజియన్ ఒక యూనిట్గా మెట్రో విస్తరణ, మూసీ అభివృద్ధి రోడ్ల విస్తరణ వంటి అన్ని రకాల ప్రణాళికతో ముందుకు వెళ్లడానికి ఈ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించి సర్వీస్ సెక్టర్గా మార్చుతున్నాం. ఐబొమ్మలో సినిమాలు ఫ్రీగా చూశా.. సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు పెరీ అర్బన్ ఎకానమీ ఓఆర్ఆర్ అవతలి వైపు నుంచి తెలంగాణకు మణిహారంలా చేపడుతున్న రీజినల్ రింగ్ రోడ్డు వరకు పెరీ అర్బన్ ఎకానమీ కింద (ప్యూర్) గుర్తించి ఆ ప్రాంతంలో మాన్యుఫాక్చరింగ్ జోన్గా నిర్దేశించడం జరిగింది. అందులో ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్లు, బెంగుళూరు – హైదరాబాద్, అమరావతి మీదుగా హైదరాబాద్ %-% చెన్నై బుల్లెట్ ట్రెయిన్స్ ప్రతిపాదించాం. వీటి వల్ల రవాణా సులభతమవుతుంది. తెలంగాణకు సముద్రం లేని కారణంగా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో మచిలీపట్నం పోర్టు వరకు డెడికేటెడ్ గ్రీన్ ఫీల్డ్ హైవేను నిర్మించబోతున్నాం. ఇందుకోసం ఇప్పటికే కేంద్రం, ఏపీ రాష్ట్రాలతో సంప్రదింపులు కూడా పూర్తయ్యాయి. పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతుల కోసం పటిష్టమైన రవాణా వ్యవస్థ ఉండాలి. మాన్యుఫాక్చరింగ్ జోన్లో హైవేలు, పోర్టు కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు కనెక్టివిటీ ఉండాలి. వరంగల్లో నిర్మిస్తున్న విమానాశ్రయంతో పాటు ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్ పోర్టులు అదనంగా తెస్తాం. కనెక్టివిటీ పెంచడం ద్వారా తెలంగాణ ఆర్థిక వ్యవస్థను బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దగలం. రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ గతంలో నగర ఆధారిత ఆర్థిక వ్యవస్థపై ఎక్కువగా దృష్టి సారించారు. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలని అనుకున్నాం. వ్యవసాయం, దాని ఆధారిత పరిశ్రమలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయదలచుకోలేదు. సారవంతమైన నేలల్లో అనేక రకాల పంటలను పండించడానికి వీలుంది. ప్యూర్, క్యూర్, రేర్.. ఈ మూడు రకాల వ్యవస్థలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి, తద్వారా తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చడానికి తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ను తీసుకొస్తున్నాం. ఒక్కో రీజియన్లో ప్రాంతాల వారిగా ఏం చేయబోతున్నామన్నది డాక్యుమెంట్లో చాలా స్పష్టంగా వివరాలుంటాయి. రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి సాధించడం, అలాగే బలహీనంగా ఉన్న పేదలను ఆర్థికంగా బలోపేతం



చేయాలని సంకల్పించాం. దేశానికి అవసరానికి మించి ఆహార ధాన్యాల ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ ప్రజలకు కావలసిన న్యూట్రిషియస్ ఆహారం అందడం లేదు. నాణ్యమైన విద్య, వైద్యం అందడం లేదు. మారుమూల తండా నుంచి హైదరాబాద్ వరకు సమగ్రాభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పం. మా దార్శనికతే మా భవిష్యత్తు ప్రణాళికలు. తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే క్రమంలో ముందుకు వెళ్లడానికి ప్రముఖులందరినీ ఆహ్వానిస్తున్నాం. బిజినెస్, స్పోర్ట్స్, ఇండస్ట్రీ, అగ్రికల్చర్, టూరిజం... ఇలా అన్ని రంగాల్లో ప్రగతికి అవసరమైన అన్ని అంశాలు పాలసీలో ఉంటాయి. మా రోల్ మాడల్ చైనా, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, సింగపూర్లను ఆదర్శంగా తీసుకుని వారితో పోటీ పడదలుచుకున్నాం. మా పోటీ అభివృద్ధి చెందిన దేశాలే. వారినే ఆదర్శంగా తీసుకున్నాం. ఈ సంకల్పానికి మా ప్రభుత్వానికి అందరి సహకారం కావాలి..” అని కోరారు.

**సీఎం రేవంత్ రెడ్డి ఆశయం :** దేశంలో మెట్రోపాలిటన్ నగరాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. అలాంటి సంక్షోభాలను హైదరాబాద్ నగరానికి ఎదురుకాకుండా ఉండేందుకు 2170 చదరపు కి.మీ కోర్ అర్బన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టర్గా గుర్తిస్తున్నాం. కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలను బయటకి తరలిస్తున్నాం. వరద సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా తీర్చిదిద్దుతాం. అలాగే కోర్ అర్బన్ రీజియన్ ఒక యూనిట్గా మెట్రో విస్తరణ, మూసీ అభివృద్ధి రోడ్ల విస్తరణ వంటి అన్ని రకాల ప్రణాళికతో ముందుకు వెళ్లడానికి ఈ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించి సర్వీస్ సెక్టర్గా మార్చుతున్నాం. ఓఆర్ఆర్ అవతలి వైపు నుంచి తెలంగాణకు మణిహారంలా చేపడుతున్న రీజినల్ రింగ్ రోడ్డు వరకు పెరీ అర్బన్ ఎకానమీ కింద (ప్యూర్) గుర్తించి ఆ ప్రాంతంలో మాన్యుఫాక్చరింగ్ జోన్గా నిర్దేశించడం జరిగింది. అందులో ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్లు, బెంగుళూరు –హైదరాబాద్, అమరావతి మీదుగా హైదరాబాద్ – చెన్నై బుల్లెట్ ట్రెయిన్స్ ప్రతిపాదించాం. వీటి వల్ల రవాణా సులభతమవుతుంది. తెలంగాణకు సముద్రం లేని కారణంగా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో మచిలీపట్నం పోర్టు వరకు డెడికేటెడ్ గ్రీన్ ఫీల్డ్ హైవేను నిర్మించబోతున్నాం. ఇందుకోసం ఇప్పటికే కేంద్రం, ఏపీ రాష్ట్రాలతో సంప్రదింపులు కూడా పూర్తయ్యాయి. పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతుల కోసం పటిష్టమైన రవాణా వ్యవస్థ ఉండాలి. మాన్యుఫాక్చరింగ్ జోన్లో హైవేలు, పోర్టు కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు కనెక్టివిటీ ఉండాలి. వరంగల్లో నిర్మిస్తున్న విమానాశ్రయంతో పాటు ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్ పోర్టులు అదనంగా తెస్తాం. కనెక్టివిటీ పెంచడం ద్వారా తెలంగాణ ఆర్థిక వ్యవస్థను బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దగలం. గతంలో నగర ఆధారిత ఆర్థిక వ్యవస్థపై ఎక్కువగా దృష్టి సారించారు. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలని అనుకున్నాం. వ్యవసాయం, దాని ఆధారిత పరిశ్రమలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయదలచుకోలేదు. సారవంతమైన నేలల్లో అనేక రకాల పంటలను పండించడానికి వీలుంది. ప్యూర్, క్యూర్, రేర్.. ఈ మూడు రకాల వ్యవస్థలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి, తద్వారా తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చడానికి తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ను తీసుకొస్తున్నాం. ఒక్కో రీజియన్లో ప్రాంతాల వారిగా ఏం చేయబోతున్నామన్నది డాక్యుమెంట్లో చాలా స్పష్టంగా వివరాలుంటాయి.రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి సాధించడం, అలాగే బలహీనంగా ఉన్న పేదలను ఆర్థికంగా బలోపేతం చేయాలని సంకల్పించాం. దేశానికి అవసరానికి మించి ఆహార ధాన్యాల ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ ప్రజలకు కావలసిన న్యూట్రిషియస్ ఆహారం అందడం లేదు. నాణ్యమైన విద్య, వైద్యం అందడం లేదు. మారుమూల తండా నుంచి హైదరాబాద్ వరకు సమగ్రాభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం.రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పం. మా దార్శనికతే మా భవిష్యత్తు ప్రణాళికలు. తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే క్రమంలో ముందుకు వెళ్లడానికి ప్రముఖులందరినీ ఆహ్వానిస్తున్నాం.బిజినెస్, స్పోర్ట్స్, ఇండస్ట్రీ, అగ్రికల్చర్, టూరిజం... ఇలా అన్ని రంగాల్లో ప్రగతికి అవసరమైన అన్ని అంశాలు పాలసీలో ఉంటాయి. మా రోల్ మాడల్ చైనా, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, సింగపూర్లను ఆదర్శంగా తీసుకుని వారితో పోటీ పడదలుచుకున్నాం. మా పోటీ అభివృద్ధి చెందిన దేశాలే. వారినే ఆదర్శంగా తీసుకున్నాం. ఈ సంకల్పానికి మా ప్రభుత్వానికి అందరి సహకారం ఆశిస్తున్నారు.

*విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 99391618181*

## తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యం

ప్రధాన ఫోకస్ దేని మీద..? భారత్లో ఎన్నో నగరాలున్నాయ్. తెలంగాణ కంటే, హైదరాబాద్ కంటే ధనిక రాష్ట్రాలు, రాజధానులున్నాయ్. పైగా చైనా, జపాన్ వంటి దేశాలతో.. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతోనే తమకు పోటీ అంటోంది తెలంగాణ. ఇన్ని నగరాలు, రాష్ట్రాలను కాదని హైదరాబాద్ అండ్ తెలంగాణలోనే ఈ స్థాయి అభివృద్ధి ఎలా సాధ్యం? దీనికో సమాధానం ఉంది. కొన్నేళ్లలో అమెరికా, ఆసియా, యూరప్లో పనిచేసే యూత్, టాలెంట్ ఉన్న యూత్ ఉండేది మనదేశంలోనే. అవకాశాలన్నీ కట్టగట్టుకుని వెతుక్కుంటూ వచ్చేది భారత్నే. ఒకసారి భారత్వైపు చూశాక.. వాళ్లని తమ రాష్ట్రానికి రప్పించుకోవడమే అసలు టాలెంట్. ఏ రాష్ట్రంలో అడుగుపెడితే బెనిఫిట్ ఉంటుందో చూస్తాయి ఇంటర్నేషనల్ కంపెనీలు. తెలంగాణలో ఉన్న ఆ అవకాశాలను చూపించడానికే ఈ గ్లోబల్ సమిట్, ఈ విజన్ డాక్యుమెంట్. ఈ ముందుచూపుతోనే 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీని టార్గెట్గా పెట్టుకుంది తెలంగాణ.భవిష్యత్తులో తెలంగాణ ఎలా ఉండబోతుందనే దానిపై రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రంగరాజన్ ఓ ఆర్నెళ్ల క్రితం ఓ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. 2047 నాటికి.. అంటే స్వతంత్ర భారతావనికి సరిగ్గా వందేళ్లు పూర్తయ్యే సమయానికి.. దేశంలో అన్నివిధాలుగా, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన రాష్ట్రాలు ఓ నాలుగు ఉంటాయి. ఆ నాలుగు రాష్ట్రాల్లో ఒకటి.. తెలంగాణ. ఇదే ఇన్స్పిరేషన్తో ముందుగా వన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీని టార్గెట్గా పెట్టుకుంది తెలంగాణ గవర్నమెంట్. తేలికైన మాటల్లో చెప్పాలంటే తెలంగాణ విలువెంత అని అడిగితే 90 లక్షల కోట్ల రూపాయలు అని చెప్పగలగాలి. అది కూడా జస్ట్ పదేళ్లలో చేరుకోవాలి. విజన్-2035 టార్గెట్ అది. ‘అంతకు మించి’ అన్నట్టుగా 2047 నాటికి ‘త్రీ ట్రిలియన్ డాలర్’ ఎకానమీగా తెలంగాణను మార్చాలనుకుంటోంది. అంటే.. అప్పటికి తెలంగాణ విలువ ‘270 లక్షల కోట్ల రూపాయలు’ ఉండాలనుకుంటోంది. అందుకోసం ఓ విజన్ డాక్యుమెంట్ రెడీ చేస్తోంది. దాని పేరు ‘తెలంగాణ రైజింగ్-2047’. మరో 22 ఏళ్లలో చైనా, జపాన్ స్థాయిలో తెలంగాణ ఉండాలనేదే అల్టిమేట్ టార్గెట్. మరి ఆ రేంజ్ డెవలప్మెంట్ ఉండాలంటే ఎలాంటి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి? దాన్నే ఆవిష్కరించబోతోంది గ్లోబల్ సమ్మిట్లో. డిసెంబర్ 8, 9 తేదీల్లో.. ఫోర్త్ సిటీలో జరిగే సమ్మిట్లో ఈ రూట్ మ్యాప్ రిలీజ్ చేయబోతోంది. తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యం ఏంటో తెలుసు. అందులో ప్రధానంగా ఫోకస్ చేస్తున్నది దేని...

### సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే “తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్”




సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే “తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్”పై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ముఖ్యమంత్రి అధ్యక్షతన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఉన్నతాధికారులందరూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో రూపొందించిన ఈ విజన్ డాక్యుమెంట్పై లోతైన చర్చ జరిగింది.తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ విజన్ డాక్యుమెంట్ పాలసీని డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీ వేదికగా జరగనున్న గ్లోబల్ సమ్మిట్లో ప్రకటించడానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ సమ్మిట్లోనే ‘తెలంగాణ విజన్ 2047’ పాలసీని ప్రభుత్వం అధికారికంగా ఆవిష్కరించనుంది. ఈ సమ్మిట్లో భాగంగా, మొదటి రోజు (డిసెంబర్ 8) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని ప్రెజెంట్ చేయడంతో పాటు, అన్ని వర్గాలకు, రంగాలకు చెందిన నిపుణులను ఆహ్వానించి, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి వారి విలువైన సలహాలు, సూచనలు తీసుకోనున్నారు.ఇక రెండవ రోజు (డిసెంబర్ 9) ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న శుభసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ విజన్ డాక్యుమెంట్ను రాష్ట్ర ప్రజలకు ఆవిష్కరించే అవకాశం ఉంది. ఈ డాక్యుమెంట్ ప్రధాన లక్ష్యం తెలంగాణను 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల బడ్జెట్ స్థాయికి చేర్చడం. ఈ భారీ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఏ ఏ రంగాలను (పారిశ్రామిక, రియల్ ఎస్టేట్, ఫార్మా వంటివి) ప్రోత్సహించాలి, కొత్త విధానాలను ఎలా అమలు చేయాలి అనే అంశాలపై ముఖ్యమంత్రి ఈ సమీక్షలో లోతుగా చర్చించారు.సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, విజన్ డాక్యుమెంట్ అంశాలను క్రోడీకరించారు. ఈ రోజు మంత్రులతో జరిగిన సుదీర్ఘ సమీక్ష ముగిసిన అనంతరం, విజన్ 2047 డాక్యుమెంట్కు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో పంచుకునే అవకాశం ఉందని సమాచారం.ప్రభుత్వం యువతకు పెద్దపీట వేస్తోంది. రాబోయే 20 ఏళ్లలో రాష్ట్రంలో 1.41 కోట్ల ఉద్యోగాలు కల్పించాలనే టార్గెట్తో ముందుకెళ్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లో భాగంగా టాలెంట్ హైపర్లూప్ 2047 పేరుతో ‘స్కిల్లింగ్ ఎకో సిస్టమ్ను’ ఆవిష్కరించింది. డిగ్రీ పట్టాలు ఉన్నప్పటికీ నైపుణ్యాలు లేకపోవడం చాలామంది యువతకు ఉద్యోగాలు దొరకడం లేవు. ఇలాంటి నిరుద్యోగులకు ఈ పాలసీ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇందులో పరిశ్రమలకు అవసరమయ్యే సిలబస్ను, స్కిల్స్ను అందించనున్నారు. అలాగే ఈ వర్సిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 100 స్కిల్ అప్ హబ్స్, 6 నుంచి 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ను ఏర్పాటుచేయనున్నారు. ఇవి కేవలం పాఠాలు బోధించే కేంద్రాలుగా మాత్రమే కాదు వీటిలో మేకర్ స్పేసెస్, రిపేర్ కేఫ్లు, సర్వీస్ ల్యాబ్లు కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. నీటి సరఫరా, సాలిడ్ వేస్ట్మేనేజ్మెంట్, విద్యుత్ నిర్వహణ లాంటి అన్ని విషయాల్లో యువతకు ప్రాక్టికల్ నాలెడ్జ్ను స్కిల్స్ను అందించనున్నారు. సాధారణంగా తరగతి గదిలో చెప్పే పాఠాలకి, ఫీల్డ్వర్క్లో చేసే పనికి తేడాలు ఉంటాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం విజన్-2047లో భాగంగా వినూత్న పద్ధతిని ప్రతిపాదించింది. రాష్ట్రంలో జరిగే మెట్రో రైలు నిర్మాణం, బీఆర్టీఎస్ కారిడర్లు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, వాటర్ గ్రిడ్ పనులను ఆన్సైట్ ట్రైనింగ్ గ్రౌండ్స్గా మార్చనున్నారు. పనులు జరుగుతుండగానే యువత అక్కడ పాల్గొంటారు. అక్కడున్న మిషిన్లను ఆపరేట్ చేయడం, టెక్నాలజీని నేర్చుకునే సదుపాయం ఉంటుంది. ప్రాజెక్టు పూర్తయ్యే సమయానికి వేలాదిమంది నిపుణులు వచ్చేస్తారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఫార్మా సిటీ, నిమ్జ్ వంటి ప్రాంతాల్లో ఆయా రంగాలకు సంబంధించిన వర్క్షాప్లు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో క్లస్టర్లవారీగా పరిశ్రమల అవసరాలను గుర్తిస్తారు. ప్రస్తుతమున్న స్కిల్లింగ్ కెపాసిటీని 2 నుంచి 3 రెట్లు పెంచాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. మొత్తానికి ‘హ్యూమన్ క్యాపిటల్ అండ్ ఇన్క్లూజన్ మిషన్’ కింద 2047 నాటికి 1.41 కోట్ల ఉద్యోగాలు సృష్టించడమే టార్గెట్గా పెట్టుకుంది.

## గంభీర్‌తో రోహిత్

# ‘హాట్ డిస్కషన్’

## కోచ్‌ను పట్టించుకోని విరాట్



సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పెద్ద ఎత్తున విభేదాలు ఉన్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. రోహిత్-కోహ్లీ ఇద్దరూ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత నుంచి డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం పూర్తిగా మారిపోయినట్లు తెలుస్తోంది. గంభీర్‌తో రో-కో జోడీకి మంచి రిలేషన్ లేదని, మాటలు కూడా సరిగ్గా లేవని సమాచారం.

**గంభీర్‌ను పట్టించుకోని కోహ్లీ**

సౌతాఫ్రికాతో తాజాగా జరిగిన తొలి వన్డేలో వాళ్ల మధ్య విభేదాలు ఉన్నట్లు కనిపించింది. ఈ మ్యాచ్‌లో సెంచరీ అనంతరం విరాట్ కోహ్లీ, గంభీర్‌ను పట్టించుకోకుండా డ్రెస్సింగ్ రూమ్ వైపు నేరుగా వెళ్లిపోయిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక మ్యాచ్ ముగిసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో రోహిత్- గంభీర్ మధ్య జరిగిన సంభాషణ కూడా వైరల్ అయ్యింది. ఇందులో గంభీర్ తో రోహిత్ కోపంగా మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది. ఇద్దరి ముఖాల్లో అసంతృప్తి కనిపిస్తుంది. ఈ వీడియోలు చూసిన రోహిత్- కోహ్లీ ఫ్యాన్స్ గంభీర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో ఫైర్ అవుతున్నారు. ఈ వివాదం ఇప్పుడు బీసీసీఐ వర్గాలను కూడా టెన్షన్‌కు గురిచేస్తుంది.

**సూపర్ ఫామ్‌లో స్టార్లు**

గౌతమ్ గంభీర్‌తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయనేది సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. ఈ ఇద్దరి భవిష్యత్తును కూడా దృష్టిలో ఉంచుకొని ఒక సమావేశం జరగొచ్చు. రాయ్‌పూర్ లేదా విశాఖపట్నంలో ఈ మీటింగ్ నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. వన్డే క్రికెట్‌లో రీ ఎంట్రీలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ సూపర్ ఫామ్‌తో దూసుకుపోతున్నారు. నాలుగు మ్యాచ్‌ల్లోనే హిట్‌మ్యాన్ ఒక సెంచరీతో పాటు రెండు హాఫ్ సెంచరీలు కొట్టాడు. అలాగే కింగ్ కోహ్లీ ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో సూపర్ ఫామ్‌లో కనిపించాడు.

**పుకార్లకు చెక్**

ఈ ఇన్నింగ్స్‌లతో రిటైర్మెంట్ పుకార్లకు రో-కో జోడీ తమ బ్యాట్‌తోనే చెక్ పెట్టేసింది. “మేము ఇంకా ఆడతాం” అని ఇద్దరూ తమ బ్యాట్‌తో బలంగా చెప్పేశారు! ఇక మరోవైపు సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లో 3-0 వైట్‌వాష్ తర్వాత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను తొలగించేద్దామన్న ప్రతిపాదనలు బీసీసీఐ గట్టిగా తోసిపుచ్చింది. “జట్టు పరివర్తన దశలో ఉంది. ఇప్పుడు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోం. సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్‌తో చర్చలు జరుపుతాం. గంభీర్‌ను తొలగించే ఆలోచనే లేదు” అంటూ ఇప్పటికే బీసీసీఐ టాప్ అధికారి స్పష్టం చేశారు.మరి ఈ స్టార్ ప్లేయర్లు రోహిత్, విరాట్ అండ్ కోచ్ గంభీర్ విషయంలో బీసీసీఐ ఎలా ముందుకెళ్తుంది? వీళ్లను ఎలా కో ఆర్డినేట్ చేస్తుందనేది ప్రస్తుతం క్రీడావర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బీసీసీఐ మీటింగ్ తర్వాతైనా వీళ్ల మధ్య సంబంధాలు ఎలా ఉంటాయో చూడాలి మరి!

# 100 సెంచరీలు సాధ్యమేనా?




క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ తన బ్యాటింగ్ పవర్ ఏంటో మరోసారి చూపించాడు. సౌతాఫ్రికాపై అద్భుతమైన సెంచరీ సాధించి, తన అంతర్జాతీయ సెంచరీల సంఖ్యను 83కి పెంచుకున్నాడు. దీంతో క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్ 100 సెంచరీల రికార్డును కోహ్లీ బద్దలు కొట్టడం ఖాయమని ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు. కానీ, వాస్తవ పరిస్థితులు, భవిష్యత్తు షెడ్యూల్, కోహ్లీ ప్రస్తుత కెరీర్ గ్రాఫ్ పరిశీలిస్తే ఆ 100వ సెంచరీ మార్క్ ని చేరుకోవడం దాదాపు సాధ్యమేనా? మరి గణాంకాలు ఎలా ఉన్నాయి? ఓసారి లుక్కేద్దాం!

**ఫార్మాట్లు తగ్గాయి- భారం పెరిగింది**

విరాట్ కోహ్లీ ఖాతాలో ఇప్పుడు 30 టెస్ట్ సెంచరీలు, 52 వన్డే సెంచరీలు, 1 టీ20 సెంచరీ ఉన్నాయి. మొత్తం కలిపి 83. అంటే మ్యాజికల్ ఫిగర్ 100ను చేరుకోవడానికి ఇంకా 17 సెంచరీలు కావాలి. ఇక్కడే అసలు సమస్య ఉంది. కోహ్లీ ఇప్పటికే టీ20లకు, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించేశారు. అంటే పరుగులు చేయాలన్నా, సెంచరీలు బాదాలన్నా అతనికి మిగిలిన ఏకైక వేదిక వన్డే ఫార్మాట్ మాత్రమే. మూడు ఫార్మాట్లు ఆడేటప్పుడు ఉండే అవకాశాలు ఇప్పుడు లేవు. కేవలం వన్డేలపైనే ఆధారపడి ఆ 17 సెంచరీలు పూర్తి చేయాలి. ఇది కోహ్లీ ముందున్న అతిపెద్ద సవాలు.

**ఎన్ని మ్యాచ్‌లు ఉన్నాయి?**టీమ్‌ఇండియా ఫ్యూచర్ టూర్ ప్రోగ్రామ్ ప్రకారం, 2027 వరల్డ్ కప్ గ్రూప్ స్టేజ్ వరకు భారత్ ఆడబోయే వన్డే మ్యాచ్‌ల సంఖ్య సుమారుగా 35 మాత్రమే. కోహ్లీ ఈ 35 మ్యాచ్‌లలోనే 17 సెంచరీలు సాధించాలి. అంటే గణాంకాల ప్రకారం విరాట్ కోహ్లీ ఇకపై ఆడబోయే ప్రతీ రెండు మ్యాచ్‌లకు కచ్చితంగా ఒక సెంచరీ కొట్టాల్సి ఉంటుంది. అప్పుడే 2027 నాటికి 100 సెంచరీల రికార్డును అందుకోగలడు. ప్రపంచ క్రికెట్ చరిత్రలో ఎంతటి గొప్ప బ్యాటర్‌కైనా, ఫామ్‌లో ఉన్నపుడు కూడా ప్రతీ మ్యాచ్‌లో సెంచరీ చేయడం అనేది అసాధ్యమైన పని.

**కెరీర్ రికార్డు ఏం చెబుతోంది? :** కోహ్లీ కెరీర్ మొత్తం చూసుకున్నా, సుమారుగా ప్రతి 6 ఇన్నింగ్స్‌లకు ఒక సెంచరీ కొట్టిన రికార్డు అతనికి ఉంది. ఈ లెక్కన రాబోయే 35 మ్యాచ్‌లలో కోహ్లీ తన కెరీర్ బెస్ట్ ఫామ్ లో ఆడినా మరో 6 నుంచి 7 సెంచరీలు చేయవచ్చు. అంతేకానీ 17 అంటే దాదాపు అసాధ్యమనే చెప్పాలి. అప్పుడు అతని మొత్తం సెంచరీల సంఖ్య 89 లేదా 90 దగ్గరే ఆగిపోతుంది. అంటే సచిన్ రికార్డుకు ఇంకా 10 సెంచరీల దూరంలోనే అన్నమాట

**అద్భుతం జరిగితే తప్ప:** ఈ అసాధ్యం సుసాధ్యం కావాలంటే ఒక్కటే మార్గం ఉంది. కోహ్లీ తన కెరీర్‌లోనే ఎప్పుడూ చూడని ‘పర్పుల్ ప్యాచ్’ లోకి వెళ్లాలి. 2016లో టీ20లలో, 2023 వరల్డ్ కప్‌లో చూపించిన భీకరమైన ఫామ్‌ను మళ్లీ చూపిస్తూ వరుస పెట్టి సెంచరీలు బాదితే తప్పా ఆ మ్యాజికల్ నెంబర్ సాధ్యం కాదు.

**రికార్డు కాదు- వరల్డ్ కప్ ముఖ్యం :** నిజానికి కోహ్లీ ఎప్పుడూ రికార్డుల కోసం ఆడే ప్లేయర్ కాదు. 2027 వరల్డ్ కప్ గెలవడమే ఇప్పుడు అతని ముందున్న ఏకైక లక్ష్యం. ఆ క్రమంలో సెంచరీలు వస్తే సంతోషమే కానీ, కేవలం 100వ సెంచరీ కోసమే అతను ఒత్తిడి తీసుకుంటాడని అనుకోలేం. సచిన్ రికార్డు బద్దలు కాకపోయినా, వన్డే క్రికెట్‌లో కోహ్లీ సాధించిన విజయాలు, ఛేజింగ్‌లో అతను చూపించిన తెగువ అతన్ని ఎప్పటికీ ‘ది గ్రేటెస్ట్’గానే నిలబెడతాయి. ఏదేమైనా కింగ్ కోహ్లీ 100 సెంచరీల రికార్డు అనేది ఇకపై ఒక అద్భుతం జరిగితే తప్ప సాధ్యం కాకపోవచ్చు.

# ‘రో-కో’ జోడీ సూపర్ హిట్

### గంభీర్, అగార్కర్‌తో బీసీసీఐ ఉన్నత స్థాయి సమావేశం-



రాంచీ వన్డేలో సౌతాఫ్రికాపై సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అద్భుతంగా రాణించారు. జట్టు భారీ స్కోర్ సాధించడంలో ఈ ఇద్దరు స్టార్లు బలమైన పునాది వేశారు. సొంతగడ్డపై టెస్టు సిరీస్ కోల్పోయిన పరిస్థితుల్లో, రో-కో టచ్‌లోకి రావడం భారత్‌కు కలిసొచ్చే అంశం. అయితే సీనియర్లు ఫామ్‌లోకి వచ్చిన నేపథ్యంలో భారత్ హెడ్ కోచ్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో బీసీసీఐ సడెన్‌గా మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికాతో రెండో వన్డేకు ముందుగానే ఈ మీటింగ్ ఉండనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

**ఎవరెవరు వస్తారు?**డిసెంబర్ 3న సౌతాఫ్రికాతో రెండో వన్డే జరగనుంది. ఈ మ్యాచ్ కంటే ముందే ఈ మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశానికి ఇటీవల నూతనంగా ఎన్నికైన బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ హాజరవుతారో లేదో ఇంకా క్లారిటీ రాలేదు. కానీ, బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా, జాయింట్ సెక్రటరీ ప్రభ్‌తేజ్ సింగ్, కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది

**ఏం చర్చిస్తారు?** ఈ సమావేశంలో ముఖ్యంగా రోహిత్- కోహ్లీ భవిష్యత్ గురించే చర్చించే అవకాశం ఉంది. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా సిరీస్, తాజాగా సౌతాఫ్రికాపై తొలి వన్డేలో రో-కో జోడీ రాణించింది. ఈ నేపథ్యంలో 2027 వన్డే వరల్డ్‌కప్ టోర్నీకి రోడ్ మ్యాప్, రోహిత్, కోహ్లీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే వచ్చే ఏడాది టీ20 వరల్డ్‌కప్ టోర్నీ ఉ ఒడనుంది. దాంతోపాటు టీమ్‌ఇండియా ఇటీవల సౌతాఫ్రికాతో 2-0తో టెస్టు సిరీస్ ఓడడంపై రివ్యూ నిర్వహించే ఛాన్స్ ఉంది. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికలపై కీలక సమావేశం జరగనుంది.అయితే విరాట్- రోహిత్ టచ్‌లోకి రావడం, భారీ స్కోర్లు సాధిస్తున్న క్రమంలో గంభీర్, అగార్కర్‌తో బీసీసీఐ మీటింగ్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఈ ఇద్దరు టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడానికి గంభీరే కారణం అనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అభిమానుల్లోనూ ఈ సమావేశంపై ఆసక్తి ఏర్పడింది.

# విరాట్ సెంచరీకి రోహిత్ ‘మాస్ సెలబ్రేషన్స్’



సౌతాఫ్రికాతో తొలి వన్డేలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సెంచరీ కదం తొక్కాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతూ రాంచీ స్టేడియంలో బౌండరీల వర్షం కురిపించాడు. మళ్లీ పాత విరాట్‌ను గుర్తుచేస్తూ, 120 బంతుల్లోనే 135 పరుగులు చేసి క్లాస్ శాశ్వతం అని చాటిచెప్పాడు. విరాట్ సెంచరీ మార్క్ అందుకోగానే బెబ్బులిలా గర్జిస్తూ మైదానంలో సంబరాలు చేసుకున్నాడు. ఈ క్రమంలో విరాట్ సెంచరీని రోహిత్ శర్మ సెలబ్రేట్ చేసుకున్న తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**రోహిత్ మాస్ సెలబ్రేషన్స్ :** 99 పరుగుల వద్ద విరాట్ ఫోర్ బాది సెంచరీ పూర్తి చేశాడు. దీంతో విరాట్ స్టేడియంలో సంబరాలు చేసుకుంటే, సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ డ్రెస్సింగ్ రూమ్‌లో సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ సమయంలో రోహిత్ తన శైలికి భిన్నంగా కాస్త అగ్రెసివ్ మోడ్‌లో కనిపించాడు. విరాట్ సెంచరీ చేయగానే లేచి నిలబడి చప్పట్లు కొడుతూ ‘మాస్’ లెవెల్‌లో రోహిత్ సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. తమ ఫామ్, ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తం చేస్తున్న వాళ్లకు కౌంటర్ ఇచ్చినట్లుగా రోహిత్ రియాక్షన్ ఉందంటూ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

అయితే రో-కో ద్వయం ఇప్పుడు కేవలం వన్డేల్లోనే ఆడుతోంది. 2027 వరల్డ్‌కప్‌లో ఆడాలనే ఉద్దేశంతోనే ఈ ఇద్దరు స్టార్లు పూర్తి ఫిట్‌నెస్ మెయింటెన్ చేస్తున్నారు. అయితే కొంతకాలంగా ఈ ఇద్దరు ఎంత గొప్పగా ఆడినా, వరల్డ్‌కప్ నాటికి పరిస్థితులు మారతాయని, ఆ జట్టులో ఈ ఇద్దరూ ఉంటారని కచ్చితంగా చెప్పలేం అంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తొలి వన్డేలో రోహిత్, విరాట్ రాణించడంతో అభిమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. ‘రో-కో ప్యూర్ ఫ్రెండ్‌షిప్’ అని, ఈ ప్రదర్శనతో తమ సత్తా చాటుకున్నారని కామెంట్స్ చేస్తున్నారు.కాగా, ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ సైతం రాణించాడు. 51 బంతుల్లోనే 57 పరుగులు చేసి జట్టు భారీ స్కోర్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇందులో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు ఉండడం విశేషం. రెండో వికెట్‌కు రోహిత్- విరాట్ జోడీ 137 పరుగులు జోడించి, భారీ స్కోర్‌కు పునాది వేసింది. అయితే యాన్సెన్ వేసిన టాస్ బంతిని అంచనా వేయలేక రోహిత్ ఎల్‌బీడబ్ల్యూగా వెనక్కితిరగాల్సి వచ్చింది.

**రో- కో రికార్డ్ ా** ఈ మ్యాచ్‌తో రో-కో జోడీ అరుదైన ఘతన సాధించింది. భారత్ తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన జంటగా రోహిత్- కోహ్లీ నిలిచాడు. ఈ ఇద్దరూ ఇప్పటిదాకా 392 మ్యాచ్‌ల్లో కలిసి ఆడారు. ఈ క్రమంలోనే దిగ్గజాలు సచిన్ తెందూల్కర్ - రాహుల్ ద్రవిడ్ (391 మ్యాచ్‌లు)ను అధిగమించారు. ఇక ఈ ఇద్దరికీ రానున్న రెండేళ్లలో ఉన్న లక్ష్యం ఒకటే! ఫిట్‌నెస్ కాపాడుకొని నిలకడగా రాణిస్తూ జట్టులో చోటును పదిలంగా ఉంచుకోవడమే. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో రోహిత్ ఫిట్‌నెస్‌కు మరింత ప్రాధాన్యం ఇస్తున్నాడు. బరువు తగ్గి విరాట్‌తో పోటీ పడుతున్నాడు. వీళ్లు ఇలాగే రాణిస్తే, జట్టులో నుంచి తీసేయడానికి ఎవరూ ధైర్యం చేయరు.

# 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్' టైటిల్ ఖరారు

వైవిధ్యభరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.32 గా రూపొందుతోన్న చిత్రానికి 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్' అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. బేబీ వంటి సంచలన విజయం తరువాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కలిసి నటిస్తున్న చిత్రమిది. '90%ం%' వెబ్ సిరీస్ తో అందరి మనసులు దోచుకున్న ఆదిత్య హాసన్, ఈ చిత్రంతో దర్శకుడిగా వెండితెరకు పరిచయమవుతున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. సితార




ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఛాయాగ్రాహకుడిగా అజీమ్ మహమ్మద్, కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆర్కే సినీప్లెక్స్ లో 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్' టైటిల్ గ్లింప్స్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. 'ఎపిక్' గ్లింప్స్ చిత్ర టైటిల్ కి తగ్గట్టుగానే అద్భుతంగా ఉంది. లండన్‌లో జరుగుతున్న విద్యార్థుల స్నాతకోత్సవం నేపథ్యంలో గ్లింప్స్ ప్రారంభమైంది. ఇందులో వైష్ణవి చైతన్య, తనకు కాబోయే భర్త ఎలా ఉండాలో మాట్లాడుతుంది. ఈ క్రమంలో ప్రజాకవి, గాయకుడు గద్దర్ ను గుర్తు చేసే అవతారంలో కనిపించి ఆశ్చర్యపరుస్తారు ఆనంద్ దేవరకొండ. "శేఖర్ కమ్ముల సినిమాలో హీరో లాంటి అబ్బాయికి, సందీప్ రెడ్డి వంగా సినిమాలో హీరో లాంటి అమ్మాయికి మధ్య జరిగే ప్రేమ కథ" అనే సంభాషణ ఈ చిత్రం ఎంత వైవిధ్యంగా, ఎంత వినోదభరితంగా ఉండబోతుందో తెలిపింది. '90' వెబ్ సిరీస్ లో రోహన్ పోషించిన ఆదిత్య పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న విషయం తెలి సిందే. ఆ పాత్ర ప్రయాణాన్ని కొనసాగిస్తూ దర్శకుడు ఆదిత్య హాసన్ ఈ చిత్రాన్ని రూపొందిస్తుండటం విశేషం.

# గుణశేఖర్ 'యుఫోరియా' రిలీజ్

బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ గుణ శేఖర్ రూపొందిస్తోన్న లేటెస్ట్ మూవీ 'యుఫోరియా'. శ్రీమతి రాగిణి గుణ సమర్పణలో గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నీలిమ గుణ, యుక్తా గుణ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. నూతన నటీనటులతో గుణశేఖర్ నేటి యూత్‌కి, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కనెక్ట్ అయ్యేలా వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో భూమిక చావ్లా, గౌతమ్ వాసుదేవ్ మీనన్, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లిఖిత యలమంచలి, అడ్డాల పృధ్వీరాజ్, కల్ప లత, సాయి శ్రీనికా రెడ్డి, అశ్రిత వేముగంటి, మాథ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీనా రెడ్డి, లికిత్ నాయుడు వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన గ్లింప్స్, ఫ్లై హై పాటకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది.



తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూనే టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే.. నేటి యూత్ డ్రగ్స్ మహమ్మారి వల్ల ఎలా పెడదారులు పడుతుందనే విషయాన్ని చూపిస్తూనే తల్లిదండ్రుల పెంపకం ఎలా ఉండాలనే విషయాన్ని భూమిక పాత్రతో పరిచయం చేశారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. యుఫోరియా చిత్రాన్ని ముందుగా ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదల చేయాలని మేకర్స్ భావించారు. అయితే అనుకోకుండా చాలా సినిమాలు అదే రోజున రిలీజ్ అవుతున్నాయి. బాక్సాఫీస్ దగ్గర ఈ క్లాష్‌ను తగ్గించటానికి యుఫోరియా సినిమాను ఫిబ్రవరి 6, 2026న విడుదల చేయటానికి మేకర్స్ నిర్ణయించుకుని అధికారికంగా ప్రకటించారు. వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న యుఫోరియాలో గుణ శేఖర్ అసలేం చూపించబోతున్నారో చూడటానికి అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ స్పందిస్తూ "క్రిస్మస్ 2025న అనుకోకుండా చాలా సినిమాలు రిలీజ్‌లకు సిద్ధమయ్యాయి. ఈ బాక్సాఫీస్ రద్దీని తగ్గించటానికి, యుఫోరియా వంటి సినిమాకు మంచి రిలీజ్ డేట్ అవసరమని భావించాం. అందువల్ల మా సినిమా రిలీజ్ డేట్‌ను కొన్నాళ్లు వెనక్కి తీసుకెళ్లి ఫిబ్రవరి 6, 2026న యుఫోరియాను విడుదల చేయబోతున్నాం. ఆలోచింప చేసేలా, ప్రభావవంతమైన అనుభవాన్ని అందించాలానేది మా ఆలోచన. థియేటర్స్‌లో మంచి ఎక్స్‌పీరియెన్స్‌ను అందించేలా సినిమాను ఎగ్జయిటింగ్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో మీ ముందుకు తీసుకొస్తున్నాం" అన్నారు.

# 'వన్ బై ఫోర్' ట్రైలర్ లాంచ్



తేజస్ గుంజల్ ఫిలిమ్స్, రోహిత్ గుంజల్ ఫిలిమ్స్ బ్యానర్లపై వెంకటేష్ పెద్దపాలెం, అపర్ణ మల్లిక్, హీనా సోని హీరో, హీరోయిన్స్‌గా నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా చిత్రం వన్ బై ఫోర్(One/4). బ్లాక్ బస్టర్ బాహుబలి చిత్రానికి అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన బాహుబలి పళని కె ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రంజన రాజేష్ గుంజల్, రోహిత్ రాందాస్ గుంజల్ సంయుక్తంగా ఈ మూవీ ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాను డిసెంబర్ 12న విడుదల చేయబోతున్నారు. ఈక్రమంలో తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో.. హీరో వెంకటేష్ పెద్దపాలెం మాట్లాడుతూ .. 'నాకు సినిమాలో అవకాశం ఇచ్చిన రోహిత్, రంజనకి థాంక్స్. కన్నడలో సినిమా చేసిన తరువాత రోహిత్‌తో నాకు పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి నాకు రోహిత్ మంచి స్నేహితుడిగా మారారు. తెలుగులో పెద్ద హీరోలతో సినిమా చేయాలని రోహిత్ ప్రయత్నిస్తున్నారు. నాది మదనపల్లి జిల్లా అని గర్వంగా చెప్పుకుంటున్నాను. టంగ్ స్లిప్ అనే పాయింట్‌తో ఈ క్రైమ్ డ్రామాను తీశాం. మా చిత్రంలో అద్భుతమైన ఆర్టిస్టులు పని చేశారు. హీరోయిన్లంతా కూడా అద్భుతంగా నటించారు. మా మూవీలో సుభాష్ పాటలు, ఆర్ ఆర్ నెక్ట్స్ లెవెల్‌లో ఉంటాయి. సాగర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందరినీ ఆకట్టుకుంటుంది. బాహుబలికి పని చేసిన పళని గారి టేకింగ్‌కు అందరూ ఫిదా అవుతారు. రాజమౌళి గారి స్టైల్లో ఈ మూవీని తీశారు. ఒక్క ఫ్రేమ్ కూడా బోర్ కొట్టించుకుండా సినిమాను తీశారు.



# 'అఖండ 2' అంచనాలకు మించి ఉంటుంది గూస్‌బంప్స్ మోమెంట్స్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ2: తాండవం'. రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం' 2, 3 రెండు ఫార్మాట్లలో డిసెంబర్5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు రామ్ ఆచంట, గోపీ ఆచంట విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**అఖండ 2 ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

లెజెండ్ సినిమా మేమే చేసాము. 2014 ఎలక్షన్స్ కి ముందు ఆ సినిమా వచ్చి పెద్ద విజయాన్ని సాధించింది. అదే కాంబినేషన్లో మళ్లీ ఈ ఎలక్షన్స్ కి ముందు ఒక సినిమా చేయాలనుకున్నాం. మేము అనుకున్న కథ సరిగ్గా ఎలక్షన్స్ ముందే రావాలి. అప్పుడే ఆ క్యారెక్టర్, కథ కనెక్ట్ అవుతుంది. సరిగ్గా ఎలక్షన్ డేట్ అనేది ఒక క్లారిటీ లేకపోవడంతో ఆ కథని పక్కనపెట్టి అఖండ2 కథని ముందుకు తీసుకెళ్లాం.

**బాలయ్యబాబుతో మళ్ళీ వర్క్ చేయడం ఎలా అనిపించింది.. అలాగే ఇది మీకు ఫస్ట్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కదా?**

చాలా ఎక్సైటింగ్‌గా ఉందండి. బాలయ్య బాబు, బోయపాటి ది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. వరసగా హ్యాట్రిక్ విజయాల తర్వాత మళ్లీ వస్తున్న సినిమా ఇది. ఈ కథ చాలా బిగ్ స్పాన్ ఉన్నది. బాలయ్యలో అప్పటికి ఇప్పటికీ అదే ఎనర్జీ. ఇంకా పెరిగింది. ఆయనతో కూర్చున్నప్పుడు ఆయన ఎనర్జీ మనకి వస్తుంది

**ఈ సినిమాని చాలా డిఫరెంట్ లొకేషన్స్‌లో సూట్ చేశారు కదా ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారు?**

ఈ సినిమాని కుంభమేళాలో సూట్ చేసాం. అక్కడ షూట్ చేయాలంటే చాలా పర్మిషన్స్ కావాలి. మాకు అన్ని పర్మిషన్లు దొరికాయి. డ్రోన్ పర్మిషన్ కూడా దొరికింది. ఇప్పుడు మీరు సినిమాలో చూడబోయే ప్రతి సన్నివేశం ఈ సినిమా కోసం తీసిందే. స్టాక్ షాట్స్‌ని ఉపయోగించలేదు. బోయపాటి గారు అహర్నిశలు కష్టపడి కుంభమేళా సన్నివేశాలని చాలా అద్భుతంగా తీర్చిదిద్దారు.

**ప్రీమియర్స్ వేసే ఆలోచనలో ఉన్నారా?**

అవునండి. పర్మిషన్స్ కోసం లెటర్స్ పెట్టాం. అనుమతులు రాగానే ప్రీమియర్ డేట్స్ అనౌన్స్ చేస్తాం. నాలుగో తేదీ సాయంత్రం ఎనిమిది తొమ్మిది గంటల నుంచి ఉండొచ్చు. ఈ సినిమాకి టికెట్ రేట్స్ రీజనబుల్ గానే పెడుతున్నాం.

**ఈ సినిమాని మొదటనుంచి పాన్ ఇండియా రిలీజ్ అనుకున్నారా?**

అవునండి. ఈ సినిమా మొదలు పెట్టినప్పుడు నుంచి దేశం మొత్తం రిలీజ్ చేయాలని భావించాం. అయితే పాన్ ఇండియా కోసమంటూ ప్రత్యేకంగా కథలో చేసిన మార్పులంటూ ఏమీ లేవు. ఇది పాన్ ఇండియా కంటెంట్. ఈ సినిమా కథ గ్లోబల్‌గా అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. సినిమాల్లో చాలా గూజ్ బంప్స్ మూమెంట్స్ ఉంటాయి. బాలయ్య బోయపాటి గారి నుంచి ఏమి ఆశిస్తారో అంతకుమించి ఉంటుంది. సినిమా చూశాం. అదిరిపోయింది.

# దుల్కర్ సల్మాన్ M GAME స్టన్నింగ్ ఫస్ట్ లుక్



కాంతతో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న దుల్కర్ సల్మాన్ పాన్ ఇం డియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'M GAME మూవీతో అలరించబోతున్నారు. వేఫేరర్ ఫిలిమ్స్ సమర్పణలో నహాస్ హిధాయత్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ నైట్ క్లబ్, క్యాసినో బ్యాక్ డ్రాప్‌లో స్టైలిష్ షూట్ వేసుకున్న దుల్కర్ రక్తం తడిసిన చేతితో గన్ పట్టుకుని ఇంటెన్స్ లుక్‌లో కనిపించడం అదిరిపోయింది. ఈ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో మిస్కిన్, ఆంటోనీ వర్గీస్, సంయుక్త విశ్వనాథన్ కీలక పాత్రలు పోషి స్తున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు. అన్బరీవ్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, మలయాళం, తమిళ, కన్నడ హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'దండోరా' నుంచి లవ్ సాంగ్ 'పిల్లా..'

ఓ అబ్బాయి అమ్మాయిని ప్రేమించటం కష్టం కాకపోవచ్చు.. కానీ ఆ అమ్మాయి నుంచి ప్రేమ సిగ్నల్ అందుకోవాలంటే మాత్రం నానా తిప్పలు పడాల్సిందే. ఐ లవ్ యు చెప్పిన తర్వాత ప్రేయసి ఏమంటుందోనని పడే టెన్షన్ మామూలుగా ఉండదు. ఇలాంటి సమయంలో ప్రేమికుడికి ప్రేయసి ఓకే చెప్పేస్తే.. ఎలా ఉంటుంది.. అతని మనసు ఎలా ఊయల ఊగుతుంది. ఇద్దరు కలిసి ఎవరికీ తెలియకుండా కళ్లతో మాట్లాడుకునే మాటలు, సైగలు చూడచక్కగా



ఉంటాయి. ఇంతకీ ప్రేమికులు పయనం ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే మాత్రం 'దండోరా' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. వైవిధ్యమైన చిత్రం కలర్ ఫొటో, బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు పాత్రధారులు. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 25న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# చరణ్‌తో పోటీగా బరిలోకి...





రెహమాన్‌తో ఒక సినిమాకైనా పని చేయాలన్నది బుచ్చి బాబు కల. ఆ డ్రీమ్ పెద్దితో నెరవేరుతుంది. ఇంత తొందరగా తన కల నెరవేరం తందని తాను కూడా అనుకుని ఉండడు. ఈ విషయంలో బుచ్చిబాబు ఎంతో స్మార్ట్. ఇంకా చెప్పా లంటే గురువును మించిన ఘనుడనే చెప్పొచ్చు. గరువు సుకుమార్ కొత్త మ్యూజిక్ డైరెక్టర్లను పెట్టు కుంటే ఎలాంటి మ్యూజిక్ ఇస్తారోనన్న భయంతో తొలి సినిమా నుంచి పుష్ప వరకూ దేవి శ్రీ ప్రసాద్ నే కొనసాగించాడు. కానీ శిష్యుడు బుచ్చిబాబు మాత్రం అలా కాదు. రెండవ సినిమాకే తన అభిమాన మ్యూజిక్ డైరెక్టర్‌తో పని చేస్తున్నాడు. భారీ సెట్‌లో సాంగ్ షూట్: ఆ అభిమాని నమ్మకాన్ని నిలబెట్టే దిశగా రెహమాన్ బాణీలు సమకూర్చుతున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పెద్ది తొలి లిరికల్ సాంగ్ చికిరి చికిరి ఎంత పెద్ద హిట్ అయిందే తెలిసిందే. ఇండియా సహా విదేశాల్లోనే చికిరి సాంగ్ ఊపేస్తుంది. బుచ్చిబాబు సిచ్వేషన్ చెప్పడం... రెహమాన్ ట్యూన్ కట్టడం అన్ని అప్పటి కప్పుడు జరిగి పోయాయి.

త్వరలో సెకెండ్ సింగిల్ కూడా రిలీజ్ అవుతుంది. అయితే అంత కంటే ముందే రామ్ చరణ్-జాన్వీకపూర్‌లపై ఓ బ్యూటీ ఫుల్ సాంగ్ చిత్రీకరణ జరుగుతుందని తెలుస్తోంది. అందుకోసం హైదరాబాద్‌లో ఓ భారీ సెట్ కూడా నిర్మిస్తున్నారు. చరణ్‌తో పోటీగా జాన్వీ: ఈ పాటలో చరణ్‌తో పోటా పోటీగా జాన్వీ డాన్సు చేయనుందని సమాచారం. చరణ్ మార్క్ సిగ్నేచర్ స్టెప్స్ ఈ పాటలో కూడా ఉంటాయని తెలుస్తోంది. మరి రెహమాన్ ఆ ఇద్దరి కోసం ఎలాంటి సాంగ్ కం పోజ్ చేసారో చూడాలి. అలాగే ఈ పాటకు కొరియో గ్రాఫర్ ఎవరు? అన్నది కూడా తెలియాలి. ఏ పాటకైనా కొరియోగ్రాఫర్ కీలకం. అతడిపైనే హీరో డాన్స్ ఆధా రపడి ఉంటుంది. ఇంత వరకూ చరణ్ నటించిన ఏ సినిమా విషయంలో డాన్స్ పరంగా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రాలేదు. మెగాస్టార్ చిరంజీవి అంత పర్ఫెక్షన్ లేకపో యినా? తన మార్క్ మాత్రం ప్రతీ పాటలో ఉండేలా చూసుకుంటాడు. అలాగే జాన్వీ కపూర్‌కి కూడా ఇంత వరకూ సరైన కోస్టార్ తగలేదు. దేవరలో ఎన్టీఆర్ సర సన నటించినా? అందులో తారక్ హైలైట్ అయ్యాడు తప్ప జాన్వీ కాలేక పోయింది. బాలీవుడ్ లోనూ అదే పరిస్థితి. అక్కడా చాలా మంది స్టార్లతో పనిచేసింది. కానీ వాటిలో చాలా చిత్రాల్లో జాన్వీ డాన్సు కంటే నటన పైనే దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో చరణ్ సరసన అమ్మడు హైలైట్ అవుతుందో చూడాలి.

# ఐ మాక్స్‌లో స్టార్ట్ అవతార్ హంగామా

ప్రపంచ సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్న అతిపెద్ద విజువల్ ఈవెంట్ "అవతార్: ఫైర్ అండ్ ఆష్" విడుదలకు కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ గ్లోబల్ ఫ్రాంచైజీ కోసం భారత్‌లో మాస్ హైప్ నెలకొన్న తరుణంలో, ఐ మాక్స్ డిసెంబర్ 5 నుంచి నేషన్‌వైడ్‌గా అడ్వాన్స్ బుకింగ్స్‌ను ఓపెన్ చేయడానికి రెడీ అవుతోంది. ఐ మాక్స్, డాల్బీ విజన్ స్క్రీన్లలో ఈ ఫస్ట్ డే%-%ఫస్ట్ షోగా చూడాలని కోరుకునే ప్రేక్షకులకు ఇది గోల్డెన్ ఛాన్స్‌గా మారింది. అవతార్‌ను అత్యుత్తమ రూపంలో ప్రెజెంట్ చేయడానికి ఐ మాక్స్ ప్రత్యేక ప్లాన్‌తో ముందుకు వస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఐ మాక్స్ థియేటర్లలో అవతార్-థీమ్‌తో డిజైన్ చేసిన బాక్స్ ఆఫీస్ కౌంటర్లు ఏర్పాటు చేయబడుతున్నాయి. బుకింగ్ ప్రారంభమైన క్షణం నుంచే ఫ్యాన్స్ ఎనర్జీ, ఫోటో సెటప్‌లు, థీమ్‌లతో ప్రాంగణంతో అద్భుతంగా మార బోతోంది. డిమాం డ్‌ను దృష్టిలో పెట్టు కొని, ఐ మాక్స్ "బెస్ట్ సీట్స్, బెస్ట్ ఎక్స్‌పీరియెన్స్'' కేవలం ముందుగానే బ్లాక్ చేసు కునే వారికి మాత్రమే లభిస్తుందని చెబుతోంది. అవతార్ విజువల్స్‌ను భారీ స్కేల్‌లో అనుభవించాలనుకునే ప్రేక్షకులకు ఈసారి పెద్ద అదనపు హైలైట్. మొదటిసారిగా ఈ ఫ్రాంచైజీ డాల్బీ విజన్ సినీ అనుభవంలో కూడా అందుబాటులోకి రాబోతుంది. స్పష్టమైన విజువల్స్, అద్భుతమైన కలర్ డెప్త్, ఇమర్సివ్ సౌండ్‌తో అవతార్ ప్రపంచాన్ని మరో స్థాయిలో ఫీల్ చేసే అవకాశం ఇది.



# "సఃకుటుంబానాం" ట్రైలర్ లాంచ్ చేసిన ప్రముఖ దర్శకుడు

హెచ్ ఎన్ జి సినిమాస్ ఎల్ ఎల్ పి బ్యానర్ పై ఉదయ్ శర్మ రచన దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సఃకుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్య బ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలక పాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్ గా



శశాంక్ మలి చేశారు. విడుదల తేదీ దగ్గర వుతున్న సందర్భంగా ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సనా చేతుల మీదగా సఃకుటుంబానాం చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుచ్చిబాబు సనా మాట్లాడుతూ... "బ్రహ్మానందం గారు, రాజేంద్ర ప్రసాద్ నటించిన నాన్నకు ప్రేమతో, ఆర్య 2 చిత్రాలకు నేను అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేశాను. ఇప్పుడు వారి పక్కన నిలబడి డైరెక్టర్ గా మాట్లాడడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. నా స్నేహితుడు విక్రమ్ ఒక లైన్ సినిమాగా చేయాలి అనుకున్నాడు కానీ ఆయన చనిపోవడం జరిగింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044